నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
అన్నమయ్య
పేజీలు 8
శనివారం | 14 ఫిబ్రవరి 2026







## నేటి దినపత్రిక 'సూర్య' ఎఫెక్ట్

### ఖాజీపేట మండలంలో రేషన్‌షాపుల తనిఖీ...

# ఇద్దరు డీలర్లపై కేసు




**ఖాజీపేట మేజర్ న్యూస్:** మండలంలోని రేషన్ డీలర్ల ఆగడాలపై నేటి దినపత్రిక 'సూర్య' దినపత్రికలో వెలువడిన కథనం అధికార యంత్రాంగంలో కదలిక తెచ్చింది. ఈ నెల 8వ తేదీన "రేషన్ డీలర్ల ఇష్టారాజ్యం" అనే శీర్షికతో ప్రచురితమైన వార్తకు స్పందించిన అధికారులు మండలంలో ముమ్మర తనిఖీలు చేపట్టారు. గత రెండు రోజులుగా ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దారు, ఎన్ఫోర్స్మెంట్ ఆర్ఐ, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ బృందం క్షేత్రస్థాయిలో పర్యటించారు. మండలంలోని మొత్తం 36 రేషన్ షాపులను తనిఖీ చేయాలన్న ఆదేశాలతో రంగం లోకి దిగిన అధికారులు, మొదటి విడతగా 8 షాపులను పరిశీలించారు. ఈ తనిఖీల్లో రావులపల్లె గ్రామం లోని షాపు నంబర్ 1113028, భూమాయపల్లె గ్రామంలోని షాపు నంబర్ 1113031 లలో ఈ-పాస్

మిగతా 2లో

## మహాశివరాత్రి నిర్వహణపై

# అధికారులతో సబ్ కలెక్టర్ సమీక్ష

### -ఉత్సవాలు సమన్వయంతో విజయవంతం చేయాలి

### -సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మల్లయ్య కొండ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అన్ని శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతం చేయాలని మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి శుక్రవారం మల్లయ్య కొండ మహాశివరాత్రి ఉత్సవాల నిర్వహణపై అధికారులతో సమీక్ష జరిపారు. అనంతరం మల్లయ్య కొండలో డిఎస్పి మహేంద్రతో కలిసి పర్యటించారు. కొండకు వచ్చే వేలాది మంది భక్తులకు తాగునీరుతో పాటు ఎప్పటికప్పుడు పారిశుద్ధ్యం, నిరంతర విద్యుత్తు, మరుగుదొడ్ల ఏర్పాట్లు,మహిళలకు ప్రత్యేక స్నానపు గదులు, క్యూ లైన్ల భారీ కేడ్లు ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. భక్తుల రద్దీ విషయంలో పోలీసులు,

మిగతా 2లో






# జీపీఎస్‌తో మారనున్న ఎర్రగుంట్ల రూపురేఖలు

### - అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక

### - ప్రణాళిక కు రాష్ట్ర ప్రభుత్వం పచ్చ జెండా

### - జీవో నెంబరు 25 జారీ




**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** జిల్లాలో పారిశ్రామిక ప్రాంతంగా ఖ్యాతి గడించిన ఎర్రగుంట్లకు జిఐఎస్ (భౌగోళిక సమాచార వ్యవస్థ) ఆధారిత బృహత్తర ప్రణాళిక రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. 11.55 (1,555.21 హెక్టార్లు) చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో రూపొందించిన ఈ ప్రణాళికకు సెక్షన్ 13 కింద పచ్చ జెండా ఊపుతూ జీవో ఎంఎస్ నెంబరు 25 ను గురువారం జారీ చేసింది. దీంతో ఎర్రగుంట్ల పురపాలిక తో పాటు శివారు ప్రాంతాలు కూడా అభివృద్ధి కానున్నాయి. ఎర్రగుంట్ల ప్రాంతంలో సిమెంటు, నాపరాయి పరిశ్రమలు, ఆర్టీపీపీ వంటి వాటితో పాటు జాతీయ రహదారులు ఎర్రగుంట్ల చుట్టూ ఉండడం, రైల్వే జంక్షన్ కలిగి ఉండడంతో పట్టణం రోజు రోజుకు విస్తరిస్తోంది. ఈ నేపథ్యంలో అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక అవసరమైంది. ఇప్పుడు జిపిఎస్ సాంకేతికతతో పట్టణంలోని వినియోగాన్ని పరిశ్రమలు, నివాసాలు, కమర్షియల్ జోన్లను స్పష్టంగా గుర్తిస్తారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విస్తరణ ప్రణాళిక రూపొందిస్తారు. పరిశ్రమల పరిసరాల్లో గ్రీన్ బఫర్ జోన్ నెలకొల్పుతారు. పెరుగుతున్న ట్రక్ రవాణా దృష్ట్యా ప్రత్యేక మార్గాల ఏర్పాటుకు ప్రాధాన్యమిస్తారు. రైల్వే స్టేషన్ పరిసరాల్లో రోడ్లు విస్తరణ, అంతర్గత వీధుల అభివృద్ధి చేపట్టడం జరుగుతుంది. తాగునీరు, మురుగు నీటి పారుదల, విద్యుత్ లైన్లను డిజిటల్ మ్యాపింగ్ చేసి పారదర్శకంగా అనుమతులు ప్రక్రియ అమలు చేస్తారు. పారిశ్రామిక కాలుష్య నియంత్రణ

మిగతా 2లో

# పులివెందుల ఆర్డీవో ఆఫీసులో ఏసిబి దాడులు...!

### -పదివేల రూపాయలు లంచం తీసుకుంటూ డిప్యూటీ తహసీల్దార్ నాగేంద్ర కుమార్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున ఏసిబి డీఎస్పి సీతారామరాజు

### -సాయంత్రం వరకు కొనసాగిన ఏసీబీ సోదాలు

### -డిప్యూటీ తహసీల్దార్ నాగేంద్ర కుమార్‌ను అరెస్టు చేసిన ఏసీబీ!

### -ఏసీబీ దాడులతో ఇద్దరు పరారైన సిబ్బంది?





**పులివెందుల, మేజర్ న్యూస్ :** పులివెందులలోని ఆర్డీవో కార్యాలయంతో పాటు, చక్రాయపేట మండలం కుమార కాల్వ వీఆర్వోతోపాటు, పులివెందుల ఆర్డీవో కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దారుగా పనిచేస్తున్న నాగేంద్ర కుమార్ స్వస్థలమైన జమ్మలమడుగుతో పాటు అతని బంధువులు, స్నేహితుల ఇళ్లలో కడప ఏసిబి డిఎస్పి

మిగతా 2లో




## రేపు శ్రీ అన్నపూర్ణ నిత్యాన్నదాన క్షేత్రంలో మహా శివరాత్రి

**కడప టౌన్, మేజర్ న్యూస్ :** నగరంలోని రామచంద్రయ్య కాలనీ లో వెలసిన శ్రీ అన్నపూర్ణ నిత్యాన్నదాన క్షేత్రంలో ఆదివారం మహా శివరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షులు గండ్లూరి నారాయణరావు తెలిపారు. ఈ మహా శివరాత్రి ఉత్సవాలకు ప్రతి ఒక్కరికి ఆహ్వానం పలుకుతున్నామన్నారు. క్షేత్రంలో వెలసిన శ్రీ జ్ఞానేశ్వర స్వామి, అన్నపూర్ణాదేవి విశేష పూజలు జరుగుతాయన్నారు. ఉదయం 5:00 నుంచి 7 గంటల వరకు మాత్రమే భక్తులు స్వయంభు శివలింగానికి రుద్రాభిషేకాలు నిర్వహించుకోవచ్చని తెలిపారు. ఆ తర్వాత భక్తులకు దర్శనం మాత్రమే అనుమతించబడుతుందన్నారు. మన క్షేత్రంలో జ్ఞానేశ్వరుడు వెలసి 27 వసంతాలు అవుతుందన్నారు. ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు భక్తులకు అన్నదానం జరుగుతుందన్నారు. అర్ధరాత్రి 12 గంటలకు అన్నాభిషేకం జరుగుతుందన్నారు. మొదలవుతుందన్నారు. కావున భక్తులందరూ భోజనం చేసి అమ్మవారి, అయ్యవారిని దర్శించుకుని వారి అనుగ్రహం పొంది వెళ్లవలసిందిగా మనవి చేశారు.

## వేప చెట్లకు ఏమైంది? - ఖాజీపేట మండల ప్రజలను కలవరపెడుతున్న పరిణామం



**ఖాజీపేట మేజర్ న్యూస్:** ఖాజీపేట మండల పరిధిలో వేప చెట్లకు తెగుళ్లు సోకడంతో చెట్లు ఎండిపోయి మోడుబారుతున్నాయి. చెరువుల గట్లు, పొలాల గట్లు, గ్రామాల ఆవరణలు, ఆలయ ప్రాంగణాల్లో ఉన్న వేప చెట్లు సైతం ఆకులు ఎండిపోయి రాలిపోతూ నిర్వీర్యంగా మారుతున్నాయి. దీంతో ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. దివ్య ఔషధ గుణాలు కలిగిన వేప చెట్టును ప్రతి ఇంటి ఆవరణలో పవిత్రంగా పెంచుకుంటూ వస్తున్నారు. ఆలయాల్లో దేవతామూర్తుల ఆరాధనలో భాగంగా వేప చెట్టుకు ప్రత్యేక స్థానం ఉంది. అలాంటి వేప చెట్లు ఇలాంటి పరిస్థితికి గురికావడం ప్రజలను కలవరపెడుతోంది. "మునుపెన్నడూ వేప చెట్లకు ఈ స్థాయి నష్టం జరగలేదు" అని వృద్ధులు పేర్కొంటుండగా, వైరస్ ప్రభావమే కారణం కావచ్చని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గత నెల రోజులుగా ఖాజీపేట మండలమంతా ఇదే పరిస్థితి కొనసాగుతుండటంతో ఇది చర్చనీయాంశంగా మారింది. ఇదే పరిస్థితి కొనసాగితే వేప చెట్లు పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అటవీ శాఖ అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు తక్షణమే స్పందించి పరిశీలనలు చేపట్టి, శాస్త్రీయ పరిష్కార చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. వేప చెట్ల రక్షణ కోసం ప్రభుత్వ యంత్రాంగం వెంటనే చర్యలు తీసుకోకపోతే, పర్యావరణ సమతుల్యతకే తీవ్ర ముప్పు ఏర్పడే అవకాశం ఉందని మండల ప్రజలు హెచ్చరిస్తున్నారు.

## ట్రాక్టర్ పైనుంచి పడి యువకుడు మృతి

**బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్:** ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పైనుంచి జారిపడి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన గంగిరెడ్డిపల్లి వద్ద జరిగింది. నరసన్న పల్లి గ్రామానికి చెందిన కొండేటి ప్రతాపరెడ్డి యువకుడు డ్రిప్ పైపులతో ట్రాక్టర్ పై వెళుతుండగా మలుపులో ప్రమాదవశాత్తు జారిపడటంతో ట్రాక్టర్ ట్రైలర్ అతను తలపై వెళ్ళింది తలపై వెళ్లడంతో నుజ్జునుజై అక్కడక్కడే మృతి చెందారు ఈ విషయాన్ని మృతుల బంధువులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకొని పోస్టుమార్టం మృతదేహాన్ని ప్రొద్దుటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు కేసు దర్యాప్ చేస్తున్నట్లు ఎస్సై శివప్రసాద్ తెలిపారు..



## మహాశివరాత్రి నిర్వహణపై అధికారులతో సబ్ కలెక్టర్ సమీక్ష

**(మొదటి పేజీ తరువాయి)**వాలంటీర్లు కీలక పాత్ర పోషించాలని సూచించారు. భక్తులకు అత్యవసర చికిత్సల కోసం ఉచిత వైద్య శిబిరంతో పాటు అత్యవసర అంబులెన్స్ అందుబాటు లో ఉండేలా చూడాలన్నారు, ఫారెస్ట్ అధికారులు కొండపై ధూమపానం, మద్యపానం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. అగ్ని ప్రమాదాల పై అప్రమత్తంగా ఉండి ఫైర్ ఇంజన్ అందుబాటులో ఉంచాలన్నారు. రాత్రిపూట భోజన వసతి ఏర్పాటు చేయాలని సూచించారు. కొండ మీద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు భద్రత ఏర్పాటు చేయాలన్నారు. మహిళలకు, వృద్ధులకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేయాలని సూచించారు. కొండ కింద అన్నదాన శిబిరాన్ని పరిశీలించి కమిటీ సభ్యులను ప్రశంసించారు. కొండకు వెళ్లే రవాణా బస్సుల వివరాలను అడిగి తెలుసుకుని ప్రయాణికుల రద్దీ, ట్రాఫిక్ సమస్య, భద్రత పై ఆర్టీసీ అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఆమె వెంట ఆర్టీసీ డిపో మేనేజర్ రమణారెడ్డి, సీఐ వెంకటేశ్వర్లు, తాసిల్దార్ శ్రీనివాసులు, ఎస్సై అనిల్ కుమార్, ఎంపీడీవో బాపూజీ పట్నాయక్, టిడిపి రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షుడు తులసీధర్ నాయుడు, ఈఓ ముని రాజా, కొండకిట్ట,ఏఈ సురేంద్ర, వినోద్ కుమార్, రమణ, మండల స్థాయి అధికారులు, అన్నదాన కమిటీ సభ్యులు,టిడిపి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జీపీఎస్‌తో మారనున్న ఎర్రగుంట్ల రూపురేఖలు

**(మొదటి పేజీ తరువాయి)**కోసం గాలి, నీటి నాణ్యత పర్యవేక్షణ మ్యాప్ లు రూపొందిస్తారు. వరద ముప్పు ప్రాంతాలను గుర్తించి డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుపరచనున్నారు. జిఐఎస్ ఆధారిత మాస్టర్ ప్లాన్ అమల్లోకి వస్తే నియంత్రిత పట్టణ విస్తరణ భూ వివాదాల తగ్గింపు, సమతుల్య అభివృద్ధి సాధ్యమవుతుందని అధికారులు చెబుతున్నారు.

**ఎస్టేట్ మరో చోటికి :**పురపాలిక కోగటం రోడ్డులో జిల్లా పరిశ్రమల శాఖ కు చెందిన స్థలాల్లో నాపరాల్ల పాలిసింగ్ పరిశ్రమలు నడుస్తున్నాయి. కార్యక్రమంలో ఈ పరిశ్రమల చుట్టూ నివాస గృహాలు విస్తరించాయి. వాతావరణ కాలుష్యంతో ఈ ప్రాంతంలోని ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. నాపరాల్ల పరిశ్రమలను పట్టణం వెలుపలకు తరలించాలన్న ఆలోచన ఉన్నప్పటికీ అది కార్యరూపం దాల్చడం లేదు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సుంకేసుల దారిలోని ప్రభుత్వ భూమిలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. నాపరాల పరిశ్రమలను జిపిఎస్ అమలులోకి భాగంగా అక్కడికి తరలించాలని స్థానికులు కోరుతున్నారు. తద్వారా కోగటం రోడ్డు పూర్తిగా నివాసయోగమైన ప్రాంతంగా విస్తరించే అవకాశం ఉంది.

## పులివెందుల ఆర్డీవో ఆఫీసులో ఏసిబి దాడులు...!

**(మొదటి పేజీ తరువాయి)**సీతారామరాజు ఆధ్వర్యంలో ఏకకాలంలో దాడులు నిర్వహించి లంచం తీసుకుంటూ పట్టబడిన వైనం పులివెందులలో జరిగింది. ఏసీబీ డిఎస్పి సీతారామరాజు విలేకరులతో మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గం లోని చక్రాయపేట మండలం కుమార కాల్వలో సుమారు 35 ఎకరాలు కాద్రీయ భూములను గతంలో కొంతమంది ఆక్రమించుకున్నారని, కానీ ఆ భూములను ఖాద్రియ సంస్థకు అప్పగించాలని కోరుతూ కుమార కాలవకు చెందిన కరిముల్లా అనే వ్యక్తి పులివెందుల ఆర్డీవో కార్యాలయంలోని డిప్యూటీ తాసిల్దార్ నాగేంద్ర కుమార్ ను ఆశ్రయించగా, మీ భూములు మీ సంస్థ పేరు బదలాయించాలంటే, 10000 ఇస్తే మీ సంస్థ పేరున మీ భూములను బగల ఇస్తానని డిప్యూటీ తాసిల్దార్ నాగేంద్ర కుమార్ కరిముల్లా ను డిమాండ్ చేశారని డి.ఎస్.పి సీతారామరాజు తెలిపారు. కరీముల్లా ఈ విషయాన్ని కడప ఏసీబీ కార్యాలయంలో బుధవారం ఫిర్యాదు చేశారని, ఆ ఫిర్యాదు మేరకు నాగేంద్ర కుమార్ పై ఎఫ్ఐఆర్ నమోదు చేశామని, శుక్రవారం పులివెందుల ఆర్డీవో డిప్యూటీ తాసిల్దార్ నాగేంద్ర కుమార్ కరీముల్లా నుంచి 10000 లంచం తీసుకుంటున్నంగా రెడ్డి హ్యాండ్ గా పట్టుకొని ఆ డబ్బును స్వాధీనం చేసుకొని, అతన్ని అరెస్ట్ చేసి శనివారం కర్నూలులోని ఏసీబీ కోర్టులో అతనిని హాజరు పరచనున్నట్లు ఆయన వెల్లడించారు. అంతేకాక చక్రాయపేట మండలం కుమార కాల్వ వీఆర్వో లంచం తీసుకుంటూ పట్టుబడ్డారని అతన్ని కూడా అరెస్ట్ చేసామన్నారు. అలాగే పులివెందుల ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం 11 గంటల నుంచి సుమారు 6 గంటల వరకు ఏసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. ఏసీబీ దాడుల్లో భాగంగా ఇద్దరు తెలుగు సమాచారం ఆర్డీవో సిబ్బంది శాఖ సఖ్యంగా తప్పించుకున్నట్లు సమాచారం.

## రేపు వైభవంగా మహా శివరాత్రి

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** స్థానిక అగస్త్యేశ్వరాలయంలో ఆదివారం జరుగుతున్న మహా శివరాత్రి ఉత్సవాలను ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నామని ఆలయ కార్యనిర్వహణాధికారి కే.వి.రమణ, ఆలయ చైర్మన్ వంగల నారాయణ రెడ్డి, పాలక మండలి సభ్యులు తెలిపారు. అలాగే స్వామి అమ్మవార్ల కల్యాణ మహోత్సవం, అన్నదాన కార్యక్రమం, ఉత్సవా లలో భాగంగా తెల్లవారు జామున 03:00 గంటలకు స్వామివారి సుప్ర భాత సేవతో ప్రారంభమై స్వామి వారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, అమ్మ వారికి విశేష కుంకు మార్చనలు, 6 గంటలకు రుద్ర హోమం, 10:00 గంటలకు స్వామి అమ్మవార్ల కళ్యాణం, తదనంతరం మధ్యాహ్నం 1 గంటలకు అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 6 గంటలకు భరతనాట్యం, 7 గంటలకు స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం, 9 గంటలకు కోలాటం,10 గంటలకు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, లింగోద్భవ సమయంలో లక్ష బిల్వార్చన కార్యక్రమాలు చాలా ఘనంగా నిర్వహిస్తున్నా మని వివరించారు. కావున భక్తాదులందరూ విచ్చేసి స్వామి అమ్మవార్లను దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరిం చాలని సూచించారు.




## ఇద్దరు డీలర్లపై కేసు నమోదు

**(మొదటి పేజీ తరువాయి)** మిషన్‌లోని లెక్కలకు, ప్రస్తుతం ఉన్న స్టాక్ కు మధ్య భారీ వ్యత్యాసాలు ఉన్నట్లు గుర్తించారు. నిబంధనల ఉల్లంఘన స్పష్టంగా కనిపిస్తుండటంతో సదరు రెండు షాపులపై 6(ఏ) కింద కేసులు నమోదు చేశారు. ప్రస్తుతం తనిఖీలు కొనసాగుతున్నాయని, మండలంలోని అన్ని రేషన్ షాపులను పరిశీలిస్తామని అధికారులు వెల్లడించారు.

## వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల నూతన కార్యవర్గ ఎంపిక

**కలసపాడు మేజర్ న్యూస్:**కలసపాడు మండలంలో బడుగు బలహీన వర్గాల పక్షంలో అన్ని రంగాలలో ప్రజలను ముందుకు తీసుకునే దిశగా వ్యవసాయ కార్మిక సంఘం ఎల్లప్పుడూ ముందు ఉంటుందని జిల్లా కార్యదర్శి అన్వేష్ తెలిపారు. కలసపాడు మండల స్థితిగతులను పరిశీలించి ఇక్కడ ప్రజలు పడే కష్టాలు బాధలకు తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న పేద ప్రజల కోసం స్వచ్ఛందంగా పని చేసే దిశగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల నూతన కార్యవర్గ ఎంపికను తయారు చేశారు. ఇందులో ముఖ్యంగా వ్యవసాయ కార్మిక సంఘ మండల అధ్యక్షులుగా కారు ఎజ్రా, నతనీయులు, బాబులను నియమించారు. మండల ఉపాధ్యక్షులుగా సగిలి . గురయ్య, గుడిమె. సుదర్శన్, ప్రధాన కార్యదర్శి గా కారు. లాజరస్, సహాయ కార్యదర్శి పద్మావతి, విజయ్ బాబు, కోశాధికారి స్వరూప తో పాటు 10మందిసభ్యులను ఎన్నుకున్నారు. ఇప్పటి నుంచి వీరు విధి నిర్వహణలో పాల్గొంటారు. ప్రజల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను తీర్చేందుకు నిరంతరం కృషి చేస్తారు.






## ఎస్సీ రైతులకు హర్టీ మిల్లెట్ కార్యక్రమం



**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల మరియు పరిసర గ్రామాల ఎస్సీ రైతులకు హర్టీ మిల్లెట్ కార్యక్రమం కింద పులివెందులలోని హార్టికల్చర్ కళాశాల ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమం పులివెందుల ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో జరిగింది. ఈ సందర్భంగా వనరుల నిపుణులు మిల్లెట్ల ప్రాముఖ్యత, వాటి విలువ ఆధారిత ఉత్పత్తులపై అవగాహన కల్పించారు. వాటి పోషక విలువలు మరియు పెరుగుతున్న మార్కెట్ డిమాండ్ గురించి వివరించారు. రైతులకు మిల్లెట్ మరియు ఉద్యాన పంటల ఆధారిత విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై ప్రత్యక్ష ప్రాయోగిక శిక్షణ అందించారు. అలాగే ఆహార ప్రాసెసింగ్ యంత్రాల ప్రదర్శన నిర్వహించి, చిన్న స్థాయి పరిశ్రమలు స్థాపించడంలో వాటి ఉపయోగాన్ని వివరించారు. హార్టికల్చర్ కళాశాల అసోసియేట్ డీన్ డా. ఆర్. నాగరాజు విలువ ఆధారిత ఉత్పత్తుల ప్రాముఖ్యత మరియు ప్రాయోగిక నైపుణ్యాల అవసరాన్ని వివరించారు. రైతులు ఈ శిక్షణను వినియోగించుకుని మిల్లెట్ ఆధారిత చిన్న స్థాయి వ్యాపారాలు ప్రారంభించి అదనపు ఆదాయం పొందాలని సూచించారు. ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల అసోసియేట్ డీన్ డా. మాధవ సభను ఉద్దేశించి భవిష్యత్తులో కూడా సాంకేతిక సహాయం మరియు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. కళాశాలలో విభిన్న విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీకి అవసరమైన ఆధునిక యంత్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. హార్టికల్చర్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. నాగలక్ష్మి మరియు ఎస్. నజ్మా హఫీజా కార్యక్రమాన్ని సమన్వయం చేసి పర్యవేక్షించారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా లభించిన ప్రాయోగిక అవగాహనకు అధ్యాపకులు మరియు రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

## క్రికెట్ కిట్, విద్యాసామాగ్రి విద్యార్థులకు వితరణ

**కలికిరి మేజర్ న్యూస్:** స్థానిక సమీకృత సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం విద్యార్థులకు ఉపయోగకరంగా ఇందిరమ్మ కాలనీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (టి.చదివేవాండ్లపల్లి) జీవశాస్త్ర ఉపాధ్యాయిని జానం సుజాత తన సొంత నిధులతో క్రికెట్ కిట్ మరియు విద్యా సామాగ్రిని వితరణ గా అందజేశారు. విద్యార్థుల్లో విద్యతో పాటు క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో, ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఆమె క్రికెట్ కిట్‌ను వసతి గృహానికి అందించారు. అదేవిధంగా రాబోయే పరీక్షలను దృష్టిలో ఉంచుకుని పెన్నులు, పెన్సిళ్లు, ఎరేజర్లు వంటి అవసరమైన పరీక్షా సామగ్రిని కూడా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సామగ్రిని వసతి గృహ సంక్షేమ అధికారి పి.హరికి అందజేశారు. ఈ సందర్భంగా జానం సుజాత మాట్లాడుతూ, ప్రభుత్వ వసతి గృహాల్లో నివసించే విద్యార్థులు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారని తెలిపారు. తల్లిదండ్రుల నుండి దూరంగా ఉంటున్న వారికి అవసరమైన ప్రోత్సాహం, సహకారం అందితే వారు కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని పేర్కొన్నారు. క్రీడలు శారీరక దృఢత్వం మాత్రమే కాకుండా క్రమశిక్షణ, జట్టు భావన వంటి విలువలను పెంపొందిస్తాయని చెప్పారు. భవిష్యత్తులో కూడా తన వంతు సహాయం కొనసాగిస్తానని ఆమె హామీ ఇచ్చారు. వసతి గృహ సంక్షేమ అధికారి పి. హరి మాట్లాడుతూ, విద్యార్థుల అభివృద్ధికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహాయం చేసిన జానం సుజాతకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సహాయాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించేందుకు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ వాచ్‌మెన్ ఎన్. తులసి రాం, కుక్ ఎన్. మునిలక్ష్మి, కామాటి గౌరీతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు సుజాతకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు.




## భావ్య సంస్థ కి ధాన్యవాదాలు తెలిపిన 108 ఉద్యోగులు



**రాజంపేట రూరల్ మేజర్ న్యూస్:** శుక్రవారం రాజంపేట ప్రాంతం అసుపత్రిలో ఏపీ 108 అంబులెన్స్ సర్వీస్ లో ఉద్యోగులుగా పనిచేస్తున్న ఈ.యం.టి మరియు పైలెట్ లకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అప్పటికే ఉన్న ఉద్యోగి యొక్క జీతం కు అదనంగా ఉద్యోగికి నెలకు 2000 రూపాయలను పెంచడం తో బాటు, 5సం", 10సం" సర్వీస్ పూర్తి చేసుకొన్న ఉద్యోగులకు ఆటోమేటిక్ స్లాబ్ అప్గ్రేడేషన్ చేయవలెనని నిర్ణయించడం ద్వారా వారికి మరింత ఆర్థిక వెసులుబాటును అందించారుఅని వారు అన్నారు. 108 అంబులెన్స్ ఉద్యోగులకు అందించిన ఆర్థిక పెంపుదలను ఉద్యోగులు అయిన ఈ.యం.టి మరియు పైలెట్లు అందరూ హర్శ్యం వ్యక్తమ్ చేసారు. ఈ నెల నుండి స్లాబ్ అప్గ్రేడ్ చేసిన జీతాలు చేతికి అందడం తో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు అందరూ ఆంధ్రప్రదేశ్ 108 సర్వీస్ లో ఏకైక సంఘం అయిన ఏపీ 108 సర్వీసెస్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ (౨-138 జ౫ఖ అనుబంధం) ఉద్యోగ సంఘం "థాంక్యూ సీఎం సార్" 5 THANK YOU BAV YA HEALTH SERVICES PRIVATE LIMITED అనే పాంప్లేట్ లను విధులు నిర్వహించే వాహనం ముందు ప్రదర్శిస్తూ వారికి ధన్యవాదాలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మట్లాడుతు వారు చేస్తున్న విధినిర్వహణలో మరింత మెరుగైన సేవలు ఆపదలో ఉన్నవారికి అందించి ప్రభుత్వానికి మరియు భవ్య కంపెనీ వారికి మంచి పేరును తీసుకువస్తామని అన్నారు.

## స్వర్ణ రథాల ఏర్పాటుకు ప్రభుత్వ సహకారం : ఎంపిడిఓ



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న స్వర్ణ రథాలతో స్వచ్ఛంద సహకారం అవుతుందని పోరుమామిళ్ల ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిధిలోని గుజిరి వ్యాపారులతో ఆయన సమావేశం నిర్వహించారు. స్వర్ణ రథాల ఏర్పాటుకు చేయూతనిస్తుందని చెప్పారు. ప్రస్తుతము మండలానికి ఒకటి వంతున వీటిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజల నుంచి వ్యర్థ పదార్థాలను తీసుకొని వాటికి సమాన విలువతో ఉన్న నిత్యవసరాలను అందజేయడమే ముఖ్య ఉద్దేశంగా వీటిని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. వీరికి తమ తరపున ప్రత్యేక సహకారం అందజేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో కలసపాడు ఎంపీడీవో మహబూబ్ బి, బి కోడూరు ఏవో వరదరాజులు, రంగసముద్రం పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జంట హత్యల వెనక ఎవరున్నా వెలికి తీయాలి

**-పోలీసు వ్యవస్థ సమగ్ర విచారణ చేపట్టాలి...**

**-దోషులను కఠినంగా శిక్షించాలి..**

**ఎమ్మార్పీఎస్ డిమాండ్**



పెండ్లిమర్రి, మేజర్ న్యూస్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నరసింహ మాదిగ శుక్రవారం నాడు మండల కేంద్రమైన పెండ్లిమర్రిలో మండల విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఈనెల 4వ తారీఖున కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం బ్రహ్మంగారిమఠం మండలం ముడుమాల గ్రామంలో జరిగిన జంట హత్యల వెనుక ఎంతటి వారు ఉన్నా వెలికి తీయాలని, పోలీసు వ్యవస్థ ఈ జంట హత్యల పై పూర్తి స్థాయి సమగ్ర విచారణ చేయాలని ఈ హత్యల వెనుక ఎన్నో కారణాలు కనబడుతున్నాయని దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు... పోలీసు వ్యవస్థ సమాజంలో చాలా ముఖ్యమైన కీలక పాత్ర కనుక పేదల పక్షాన నిలవాలని అలా ఉంటే పోలీసు వ్యవస్థపై నమ్మకం ఉంటుందని అభిప్రాయపడ్డారు.. మాదిగ జాతి బిడ్డలైనటువంటి ఆ ఇద్దరు అతి చిన్న వయసులో హత్య చేయబడటం అత్యంత దుర్మార్గం హేయమైన చర్యగా ఆయన అభివర్ణిస్తూ, బ్రహ్మంగారిమఠం ఎస్సై పూర్తి స్థాయిలో విచారణ చేసి ఉంటే ఇంత సమస్య ఉత్పన్నమయ్యేది కాదని మా అనుమానం వ్యక్తపరుస్తూ, ఈ జంట కేసును మైదుకూరు డిఎస్పి పూర్తిస్థాయిలో సమర్థవంతంగా న్యాయబద్ధంగా విచారణ చేయాలని చెప్పి ఎమ్మార్పీఎస్ కోరుతోందని, ఈ కేసును ఆలస్యం కాకుండా త్వరితగతిన విచారణ చేసి దోషులకు శిక్ష పడే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెండ్లిమర్రి మండల నాయకులు బీరం గోపాల్, గంగులయ్య, చిన్న గంగులయ్య తదితరులు పాల్గొన్నారు.

**పొరుగు సేవల ఉద్యోగ ప్రకటన (సవరణ)**

కడప జిల్లా నందు పొరుగు సేవల పద్ధతిలో పనిచేయుటకు ఈ కింద తెలిపిన సిబ్బంది కావలెను.

1) 132 KVSS C Orampadu
High skilled : 4 Nos Diploma in Electrical Engineering,
Roster: BC-B (w),OC,OC(w) and Sc (w)
Skilled ITI ELECTRICAL 4 Nos Roster OC, BC-C, OC & SC
2) 132 KVSS Badvel un-Skilled 1 No Roster BC-E 10 th pass

నిబంధనలు: 1 వయస్సు 18 నుండి 35 సంవత్సరములు (ప్రకటనతేదీ దినము వరకు )
2. అభ్యర్థులను పూర్తిగా మెరిట్ ఆధారంగా తీసుకొనబడును
3). అభ్యర్థులను మండల, రెవెన్యూ డివిజన్, జిల్లా ప్రాతిపదికన ప్రాధాన్యత క్రమంలో పరిగణించబడును
4). అభ్యర్థులు 132 కెవి విద్యుత్ ఉపకేంద్రము నందు ఏ మేరకు విధులు నిర్వర్తించగలరు అన్న నిర్ణయం తీసుకొనుటకు మరియు వారిని ఎంపిక చేయుటకు లేదా తిరస్కరించుటకు గాని కాంట్రాక్టర్ వారికి పూర్తి అధికారం ఉండును 5). పైన తెలిపిన ఖాళీలు తాత్కాలికం మాత్రమే వాటిని భర్తీ చేయుటకు గాని, మార్పు చేయుటకు గాని పూర్తి రద్దు చేయటం గాని అధికారం ఉండును 6). అభ్యర్థులు వారి బయోడేటా తమ ధ్రువీకరించిన విద్యార్హత పత్రాలతో పాటు ఆధార్ కార్డు తమ సంబంధిత తాసిల్దారు వారిచే 6 నెలల్లోపు జారీ చేయబడిన కుల మరియు నివాస ధ్రువీకరణ పత్రాలు జత చేయవలెను
7) కవరు పైన ఏ ఉద్యోగమునకు ఏ విద్యుత్ ఉపకేంద్రమునకు దరఖాస్తు చేస్తున్నారో కనబరుస్తూ షీల్డ్ కవర్ ద్వారా మేనేజింగ్ డైరెక్టర్, SN Constructions D.No 38/172-3-124 Pratap Co-operative Colony, Buddayapalli, Kadapa 516002.
20-02-2026వ తేదీ మధ్యాహ్నం 2 గంటల లోపల దరఖాస్తులు చేరవలెను సమయం దాటి వచ్చిన వాటినీ ఎటువంటి పరిస్థితిలో స్వీకరించబడవు
ముఖ్య గమనిక: సర్టిఫికెట్లు జతపరచని, పై నిబంధనలు పాటించని వారి దరఖాస్తులు ఎట్టి పరిస్థితుల్లో స్వీకరించబడవు.

మేనేజింగ్ డైరెక్టర్,
SN Constructions, Kadapa

**LOSS OF PASSPORT**

THAMMISETTY SARASWATHI W/O TAMMISETTY SREENIVASULU, resident of 7/738-1,M J. KUNTA, chinna chowk, kadapa, ysr District, lost my passport bearing No B7585599 issued on 24-11-2023 by Regional passport office, Vijayawada on 04-02-2026 while I was going to get a xerox copy at M J. KUNTA, KADAPA, YSR KADAPA DISTRICT. I request any body traced out my passport, please kindly may handover the same to me in my above mentioned address, phone No. 9182874922.

# మిట్స్ యూనివర్శిటీలో ఘనంగా ప్రపంచ రేడియో దినోత్సవం

■ విద్యార్థులకు పోటీలు ■ నగదు బహుమతులు ప్రదానం



**కురబలకోట,మేజర్‌న్యూస్** : మదనపల్లె సమీపంలో గల మిట్స్ (మదనపల్లి ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు శుక్రవారం మిట్స్ 90.8 కమ్యూనిటీ రేడియో ఆధ్వర్యంలో ప్రపంచ రేడియో దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ మాట్లాడుతూ ఒకప్పుడు ప్రజలకు వినోదం,విజ్ఞానం కోసం అందరూ రేడియో వినేవాళ్లేనన్నారు.మన యూనివర్సిటీ యాజమాన్యం కమ్యూనిటీ రేడియోను ప్రారంభించడం ద్వారా విద్యార్థులు ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్,సిగ్నల్ ప్రాసెసింగ్,ఆడియో టెక్నాలజీ వంటి అంశాలలో ప్రత్యక్ష అనుభవం పొందడంతో వారి సాంకేతిక నైపుణ్యాలు మెరుగుపరుచుకోవచ్చునన్నారు.సాంకేతిక పరిజ్ఞానం ఎంత అభివృద్ధి చెందినా రేడియో తన ప్రత్యేక స్థానాన్ని నిలుపుకుంటుందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పించడం, విద్య,ఆరోగ్యం, వ్యవసాయం వంటి రంగాల్లో ఉపయోగకరమైన సమాచారాన్నిచేరవేయడంలోకమ్యూనిటీ రేడియోలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.అనంతరం ప్రపంచ రేడియో దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన పోటీలలో విజేతలకు నగదు పురస్కారం రేడియోలను అందజేశారు. కార్యక్రమంలో మిట్స్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబెర్ టి.జి రవి కుమార్,ప్రోగ్రామ్ మేనేజర్ నరసింహ చార్లు, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ రాజేష్,టెక్నికల్ కోఆర్డినేటర్ అరవింద్ రాజ్,స్టేషన్ కో- ఆర్డినేటర్ సతీశ్ ఫ్యాకల్టీ మెంబర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.



# కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలి

బద్వేల్ డిపో మేనేజర్ నిరంజన్



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రరోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో ప్రజల ఇంటి ముంట్లో కి సేవలు అందిస్తున్న కార్గోను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని, ఉపయోగించే విదంగా అందరికి తెలపాలని బద్వేలు డిపో మేనేజర్ నిరంజన్ తెలిపారు.శుక్రవారం పోరుమా మిళ్ల ఆర్టీసీ బస్టాండ్ ను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ లోని కార్గో సర్వీస్ సెంటర్ ను తనిఖీ చేశారు. అక్కడ ప్రజలకు ఎలాంటి సేవలు అందిస్తున్నారు, ఎంత సమయం లో డెలివరీ జరుగుతుంది తదితర అంశాలపై ఆరా తీశారు. సిసి కెమెరాలు అమర్చారు. పరిశుభ్రఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు.బద్వేలు డిపో పరిధి పోరుమామిళ్లలో ఒసూరి రాజు నడుపుతున్న కార్గో సెంటర్ అందిస్తున్న సేవలకు బద్వేలు డిపో రెండవ స్థానంలో ఉందని, త్వరలో మొదటి స్థానానికి చేరుతామన్నారు. కార్గో సెంటర్ ఉదయం 6గంటల నుండి రాత్రి 9గంటల వరకు పనిచేస్తుందన్నారు. పోరుమామిళ్ల,కాశినాయన,బి.కోడూరు,కలసపాడు మండలాల్లోని ప్రజలుసద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.

మహాశివరాత్రికి ప్రత్యేక బస్సులు...మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈనెల15 వతేది నుండి శైవక్షేత్రాలకు భక్తులకు అందుబాటు లో ఉండేందుకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు బద్వేల్ డిపో మేనేజర్ నిరంజన్ తెలిపారు. బద్వేలు డిపో నుండి నారాయణ స్వామి మఠంకు 3 బస్సులు, బ్రహ్మంగారి మఠంకు 4బస్సులు, మైదుకూరు డిపో నుండి లంకమలకు 13బస్సులు, బద్వేలు డిపో నుండి 23బస్సులు, మైదుకూరు డిపో నుండి 15 బస్సులు,మల్లెంకొండ స్వామి కొండకు బద్వేలు డిపోనుండి 7బస్సులు,జ్యోతిక్షేత్రం కు మైదుకూరు డిపో నుండి 4 బస్సులు నడుపుతున్నట్లు ఆయన తెలిపారు. భక్తుల రద్దీని చూసి మరికొన్ని బస్సులు నడుపుతామన్నారు. మహిళాశక్తికి ప్రత్యేక బస్సుల్లో ఉచితప్రయాణ సౌకర్యం ఉందన్నారు. ప్రవేటు బస్సులు, జీపులు,లారీలలో ప్రయాణం చేస్తే ప్రమాదాల బారిన పడవ చ్చని, ఆర్టీసీబస్సు ప్రయాణం సురక్షితంగా ఉంటుందన్నారు. 14వతేది మధ్యాహ్నం 12 గంటలనుండి లంకమలకు2 బస్సులు,మల్లెంకొండకు2 బస్సులు, బ్రహ్మంగారిమఠంకు2 బస్సులునడుపుతామన్నారు.

# నూతన తహాశీల్దార్‌గా సైద్ అహ్మాద్



**కలికిరి మేజర్ న్యూస్:** కలికిరి నూతన తహాశీల్దారుగా( ఎఫ్ఎసి ) సైద్ అహ్మాద్‌ను నియమిస్తున్నట్లు కలెక్టర్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ చేశారు. ఇదివరకు కలికిరి తహాశీల్దార్‌గా పనిచేసిన హరికుమార్ బదిలీపై మదనపల్లి కలెక్టరేట్ కు వెళ్ళగా కలికిరి డిప్యూటీ తాసిల్దారుగా పనిచేస్తున్న సైద్ అహ్మాద్ కు తాసిల్దారుగా పూర్తి బాధ్యతలు అప్పుజెప్పారు. నూతనంగా తాసిల్దార్ బాధ్యతలు చేపట్టిన సైద్ అహ్మాద్ మాట్లాడుతూ మండలంలో రెవిన్యూ సమస్యలు పరిష్కరించడమే ధ్యేయంగా పనిచేస్తానని, ఇందుకు కార్యాలయ సిబ్బంది, ప్రజలు సహకరించాలని కోరారు.

# ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలి

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నాగరాజు



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని బుడ్డయపల్లి గ్రామంలో డాక్టర్ ఇళయ రాణి ఆధ్వర్యంలో డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ నాగరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. పరిసరాల్లో నిలువ నీరు ఉంటే దోమలు పెరిగి, వాటి ద్వారా డెంగీ, మలేరియా, ఫైలేరియా, చికెన్ గునియా, వేదడువాపు వంటి వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని తెలిపారు. ప్రజలు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, పాత టైర్లు, ఉపయోగించని కూలర్లు, రోళ్ళు, నీటి తొట్టెలు, మూతలేని ట్యాంకులు, ఖాళీ పూలకుండీలు, టెంకాయ చిప్పలు, ప్లాస్టిక్ కప్పులు వంటి వాటిలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వారానికి ఒకసారి నీరు నిల్వ ఉండే వస్తువులను శుభ్రం చేయాలని, నీటి తొట్టెలను కడిగి ఆరబెట్టిన తరువాత మాత్రమే వాడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా అధికారి వెంకటరెడ్డి, స్థానిక వైద్యాధికారి ఇళయ రాణి, ఆరోగ్య విస్తరణ అధికారి బి నాగ భూషణం, సబ్ యూనిట్ అధికారి నరసిం హారెడ్డి, సూపర్వైజర్లు శోభన్ బాబు, కృష్ణ ప్రియ, సిహెచ్ఒ కీర్తి, హెల్త్ అసిస్టెంట్లు చెన్నారాయుడు, సుబ్బారాయుడు, ఎఎన్ఎం బ్యూలా, ఆశ కార్యకర్తలు దేవి, విజయకుమారి,సరోజ,కశిరత్నమ్మ,వరలక్ష్మి, సచివాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి పి సునీత, మహిళాపోలీసువిజయలక్ష్మితదితరులు పాల్గొన్నారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ చిన్న లక్ష్మీ కళావతి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ చిన్న లక్ష్మీ కళావతి అని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి , ఎన్ టి ఆర్ వైద్య విశ్వ విద్యాలయం పాలక మండలి సభ్యులు డాక్టర్ టి డి వరుణ్ కుమార్ రెడ్డ కొనియాడారు. శుక్రవారం స్థానిక శ్రీరాముల పేట వీధిలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో ఫిబ్రవరి 13 వ తేదీన జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డాక్టర్ చిన్న లక్ష్మీ కళావతి ని సన్మానించారు. డాక్టర్.చిన్న లక్ష్మీ కళావతి ఎం.ఏ., పి.హెచ్.డి చేసి గుంటూరు ఏ.సి. కళాశాలలో తెలుగు అధ్యాపకురాలిగా పనిచేశారు. అలాగే కవితలు , కథలు , పాటలు, వ్యాసాలు వంటి అన్ని ప్రక్రియలలో కవయిత్రిగా, రచయిత్రిగా పేరు పొంది దాదాపు 12 పుస్తకాలను రచించారు.అలాగే 10 టీ.వీలో గేయ రచయిత్రిగా పరిచయం అయ్యారు. నాగార్జున విశ్వ విద్యాలయంలో పి.హెచ్.డి లు ఎంతో మందితో పూర్తి చేయించారు. ప్రొద్దుటూరు లోని వేమన సాహితీ కళాపీఠం నందు అనేక సభలను నిర్వహించారు. నవ్యాంధ్ర రాష్ట్ర రచయితల సంఘానికి అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వహించారు. ప్రొద్దుటూరులో శతాధిక కవి సమ్మేళనం నిర్వహించి వండర్ బుక్ ఆఫ్ రికార్డు ను కూడాఅందుకున్నారు. ఈ సందర్భంగాతోట వెంకట శైలజ,మాధవి,సంస్కృత అధ్యాపకులు రమణ, కిషోర్, షేక్షా వల్లి, చిరంజీవి, చరణ్ పాల్గొన్నారు.

# మంత్రి లోకేష్‌కు...పెళ్లి పిలుపు...



**పులివెందుల మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కుప్పం నియోజక వర్గ యంగ్ ప్రొఫెషనల్ స్వర్ణాంధ్ర 2047 ఓబుళరెడ్డి ధనుంజయ రెడ్డి పెళ్ళికి ఆహ్వానించారు. మార్చి నెల 4 వ తీదీన పులివెందుల లో జరిగే తన పెళ్లికి రావాలని.. పెళ్లి ఆహ్వాన పత్రిక అందజేసి విన్నవించారు. పులివెందుల నియోజకవర్గంలోని వేముల మండలం, నారేపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు, మోపురి దేవస్థాన ఆలయ కమిటీ చైర్మన్ ఓబుల్ రెడ్డి వెంకటరమణారెడ్డి కుమారుడు ధనుంజయ రెడ్డి. ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, కంచర్ల శ్రీకాంత్ లతో కలిసి వెళ్లి వివాహ ఆహ్వాన పత్రికను ఆయన అందజేశారు.

# బ్రహ్మంగారి మఠం 12వ పీఠాధిపతి పట్టాభిషేకానికి రెడ్యం వెంకటసుబ్బారెడ్డికి ఆహ్వానం



**ఖాజీపేట మేజర్ న్యూస్ :** బ్రహ్మంగారి మఠం మహా సంస్థాన 12వ మఠాధిపతులుగా శ్రీశ్రీశ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వాముల వారి పట్టాభిషేక మహోత్సవం ఈ నెల 26వ తేదీ గురువారం వైభవంగా జరగనుంది.ఈ వేడుకకు హాజరు కావాల్సిందిగా కోరుతూ మఠాధిపతుల సోదరులు నొస్సం దత్తాత్రేయ స్వామి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డిని మర్యాదపూర్వకముగా ఆహ్వానించారు. శుక్రవారం ఖాజీపేట మండలం దుంపలగట్టులోని రెడ్యం స్వగృహంలో దత్తాత్రేయ స్వామి ఆయనను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా రెడ్యం వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం 8వ తరం పట్టాభిషేక మహోత్సవానికి తనను ఆహ్వానించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి తాను తప్పకుండా హాజరవుతానని దత్తాత్రేయ స్వామికి ఆయన హామీ ఇచ్చారు

# విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ

**దువ్వూరు, మేజర్‌న్యూస్** : దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిది లోని టి. చల్లభసాయపల్లె జిల్లా పరిషత్ హైస్కూల్ నందు శుక్రవారం14 మంది విద్యార్తులకు కంటి అద్దాలు ఉచితముగా ఇవ్వడమైనది. ఈ సందర్భంగా జిల్లా ఉప వైద్య అధికారి డాక్టర్ మల్లేష్ , డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ రోషిణి, మరియు కంటి వైద్య నిపుణులు జి. చంద్రమౌళి లు మాట్లాడుతూ జాతీయ అందత్వ నివారణలో భాగంగా విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికీ ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కంటి ఆరోగ్యశీ పట్ల విధ్యా ర్థులు జాగ్రత్తలు తీసుకోవాలి అని మంచి పౌస్టికహారము తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి రాజగోపాల్ మరియు జిల్లా పరిషత్ హై స్కూల్ హెడ్ మాస్టర్ ఎస్ ఎన్ షేక్షవల్లి మరియు ఇతర ఉపాధ్యాయలు , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రావణి , ఏ ఎన్ ఎం చెన్న కృష్ణమ్మ ,ఆశాకార్య కర్త మరియమ్మ పాల్గొన్నారు.



# మహాశివరాత్రికి శైవ క్షేత్రాలు ముస్తాబు





### లింగోద్భవ సమయంలో ఆలయాల్లో భక్తుల తాకిడి

**చిట్వేలి, మేజర్ న్యూస్ ;** అత్యంత భక్తి శ్రద్ధలతో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయాలు ముస్తాబ్ అవుతున్నాయి. ఈ సందర్భంగా చిట్వేలి పట్టణంలో ఉన్న భువనేశ్వరి శ్యామలాంబ సమేత సోమేశ్వర స్వామి, శివాలయం మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. లింగోద్భవ సమయంలో ఆలయానికి వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు సమకూరుస్తున్నారు. అదేవిధంగా పాత చిట్వేలి కోటలో వెలసిన భద్రకాళి సమేత వీరభద్ర స్వామి, ఆలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకొనిహోమాలుఅభిషేకాలుప్రత్యేక అలంకరణలు నిర్వహిస్తున్నారు. మండల పరిధిలోని నగిరిపాడు పంచాయతీ పెద్దూరు గ్రామం నుండి గుండాల కోన కు వెళ్లే దారి పొడవున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అడవి తల్లి ఒడిలో వెలసిన కర్కాటేశ్వర, ఆలయం వద్ద అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. ముఖ్యంగా మహాశివరాత్రి పురస్కరించుకొని ఉదయం నుండి ఉపవాసాలతో స్వామివారి అభిషేకాలు నిర్వహించి అర్ధరాత్రి లింగోద్భవ దర్శనం కొరకు భక్తులు తాకిడి ని దృష్టిలో పెట్టుకొని ఆయా ఆలయాల వద్ద ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ముఖ్యంగా గుండాల కోన క్షేత్రంలో అధికారికంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి ఏ ఏ సంబంధించిన శాఖల వారు అక్కడ విధులు నిర్వహించాలని జిల్లా సర్వోన్నత అధికారి ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తున్నాయి. భక్తులను దృష్టిలో పెట్టుకుని భద్రతా ఏర్పాట్లపై పోలీసులు ముందస్తుగానే చర్యలు చేపట్టారు. మూల రోడ్డు శ్రీరాముల తాత శివాలయం వద్ద మహాశివరాత్రి పురస్కరించుకొని ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులు ఆలయానికి వచ్చేటప్పుడు తగు జాగ్రత్తలతోఉపవాసాలుఉన్నవారురావాలని ఆయా ఆలయాల నిర్వాహకులు భక్తులకు విజ్ఞప్తి చేశారు.



# సొంత ఊరి కోసం మంత్రి సత్యకుమార్ కృషి ప్రశంసనీయం

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** సొంత ఊరి కోసం మంత్రి సత్యకుమార్ కృషి ప్రశంసనీయమని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి ప్రదీప్ రెడ్డి మరియు పట్టణ అధ్యక్షుడు పాలెం రెడ్డి కిరణ్ కొనియాడారు. శుక్రవారం స్థానిక శివాలయం కూడలిలో వారి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రొద్దుటూరు నియోజకవర్గానికి 70 కోట్ల రూపాయల నిధులతో



యునాని మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయడానికి విశేష కృషి చేసిన ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్య కుమార్‌కి ఎమ్మెల్యే శ్రీ వరద రాజుల రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తు స్వీట్లు పంచి, బాణాసంచాలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి దీ. జయలక్ష్మి, రూరల్ మండలం ప్రెసిడెంట్ మురళి రెడ్డి, కో కన్వీనర్ గౌరీశంకర్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రెసిడెంట్ వెంకట్ నాయుడు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ గురు ప్రసాద్, రవి శంకర్, చరణ్, పోరెడ్డి సుధాకర్ రెడ్డి ,వరం మరియు కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ప్రముఖులు పాల్గొన్నారు.

# శివరాత్రికి ముస్తాబవుతున్న శివాలయాలు



### రంగురంగుల విద్యుత్ దీపాలతో వెలుగుతున్న మోట కట్ల శివాలయం

**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** మహాశివరాత్రిని పురస్కరించుకుని మండలంలోని శివాలయాలు ముస్తాబుతున్నాయి మోట కట్ల శివాలయం జాతీయ రహదారికి ఆనుకుని ఉండడంతో రహదారిలో వెళ్లే ప్రయాణికులు వాహనాలను ఆపి స్వామి వారిని దర్శించుకుని వెళ్తున్నారు ఆలయం ముందు బాగాన 40 అడుగుల అడుగుల ఆంజనేయుని విగ్రహం, 40 శ్రీకృష్ణుడు విగ్రహం తోపాటు ముఖద్వారం వద్ద శివలింగం నంది వాహనం భారీ విగ్రహాలు ఉండడంతో ఆలయం దినదినాభివృద్ధి చెందుతూ వస్తుంది ఆలయ అర్చకులు ఆలయాన్ని నిత్యం అభివృద్ధి చేయడం జరుగుతూ వస్తోంది ఈ ఆలయంలో వెంకటేశ్వర స్వామి, సాయిబాబా, ఆంజనేయస్వామి, సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి, అమ్మవారి ఆలయాలు ఉన్నాయి ఈ ఆలయంలో అన్ని రకాల దేవతలు ఉండటంతో ఆలయానికి భక్తుల తాకిడి రోజురోజుకు అధికమవుతుంది శివరాత్రికి ఆలయాన్ని ఇప్పటికే అలంకరించారు శివరాత్రి రోజున భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాటను ఆలయ నిర్వాహకులు ఇప్పటికే సిద్ధం చేశారు ఆలయాన్ని వెంకట శివ సాయి డెకరేషన్ యజమాని సేలం ప్రసాద్ బాబు రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు



# రేపు మహాశివరాత్రి



- శివనామ స్మరణలతో మార్మోగనున్న శైవ క్షేత్రాలు
- భక్తులతో పోటెత్తనున్న పొలతల,నిత్యపూజ కోన
- విద్యుత్ కాంతులతో శోభిల్లుతున్న శివాలయాలు
- ప్రముఖ శైవ క్షేత్రాలకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులు

**కడప రూరల్ మేజర్ న్యూస్:** మాఘమాసం బహుళ చతుర్దశి ఆదివారం మహాశివరాత్రి పండుగను భక్తులు ఘనంగా జరుపుకోనున్నారు. కడప జిల్లా శైవ క్షేత్రాలకు పెట్టింది పేరు. మహాశివరాత్రి పర్వదినం భక్తులు శివపార్వతుల కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించి తరించేందుకు ఒక్కరోజు ముందు పిల్లా,పాపలతో కలిసి స్వామి కడకు తరల నున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవడంతో ఇంచుమించు కొండ, కోనల్లో కొలువుదీరిన స్వామి పరిసర ప్రాంతాల్లో నీటి కొరతకు తావు లేదు. శనివారం సాయంత్రం నుండే ఆర్టీసీ బస్టాండ్లు భక్తులతో రద్దీగా మారనున్నాయి. ప్రముఖ శైవ క్షేత్రాలైన పొలతల, నిత్య పూజయ్యా కోన, అల్లాడుపల్లి దేవాలయాలు భక్తులతో పోటెత్తనున్నాయి. స్వామి వారి శివాలయాలు, దేవాల యాలు విద్యుత్ ద్విపాలంకరణలతో శోభిల్లుతున్నాయి. భక్తులకు అసౌకర్యాలు కలుగకుండా స్వామివారిని దర్శించుకునే అందుకు ప్రత్యేక క్యూలైన్ల ఏర్పాట్లుసిద్ధంచేశారు.భక్తుల రాకపోకలకుఆర్టీసీప్రత్యేక బస్సు సర్వీసులను నడప నుంది. భక్తులకు నీటి వసతి, భోజన వసతి భక్తులు కల్పించనుండగా,భక్తులకుఎటువంటి ఇబ్బందులు,అసౌకర్యాలు కలుగకుం డా, ఇప్పటికే జిల్లాయంత్రాంగం అం దుకుతగినఏర్పాట్లను చేసి పర్య వేక్షిస్తున్నారు. శైవ క్షేత్రాలు భక్తుల శివ నామస్మరణతో మార్మోగనున్నాయి.

# లయోలా విద్యార్థులు వివిధ కంపెనీలకు ఎంపిక



**పులివెందుల మేజర్‌న్యూస్ :** స్థానిక పులివెందుల పట్టణంలోని లయోలా డిగ్రీ కళాశాలలో నేడు ఏపీఎస్ ఎస్‌డీసి సహకారం తో జాబ్ మేళా నిర్వహించడం జరిగినది. ఇందులో ముఖ్యంగా గ్రీన్ టెక్, శ్రీ రామ్ లైఫ్, ఆదిత్య బిర్లా, యాంగ్‌మైండ్స్ వగైరా కంపెనీలు పాల్గొని ఇంటర్వ్యూ జరిపించారు. కళాశాల నుంచి దాదాపు 150 మంది విద్యార్థులు పాల్గొన్నప్పటికీ సుమారు 130 మంది విద్యార్థులు ఇందులో స్థానం దక్కించుకున్నారని కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ జోజిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ వన ప్లేసెంట్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటన లో పేర్కొన్నారు. విద్యార్థులు ఎంపిక అవ్వడం పట్ల కళాశాల సిబ్బంది, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



# ఒత్తిడిని అధిగమించి అద్భుత ఫలితాలు సాధించాలి

- విద్యార్థులకు అబూబకర్ సిద్దిక్ దిశానిర్దేశం
- హెల్పింగ్ మైండ్స్ సంస్థచే విద్యార్థులకు పరీక్ష కిట్లు పంపిణీ



**పెద్దమండ్యం,మేజర్‌న్యూస్ :** క్రమశిక్షణే విజయానికి తొలిమెట్టుగా ప్రతి విద్యార్థి ముందుకు కదలాలని హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ సూచించారు.చిన్నారి యనమల నందీశ్వర్ పుట్టినరోజు సందర్భంగా కలిచెర్ల జడ్పి హైస్కూల్ మరియు పసలవాండ్లపల్లి జడ్పి హైస్కూల్స్ నందు చదువుతున్న 155 మంది విద్యార్థులకు పదవ తరగతి పరీక్షలు సందర్భంగా పరీక్షల కిట్స్ అందించారు.ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా రాబోయే పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభతో ఉత్తీర్ణత సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో హెచ్.ఎం.మీనా నాగలక్ష్మి,ఉపాధ్యాయులు హేమంత్, రెడ్డి శేఖర్ రెడ్డి,ఉస్మాన్,రామకృష్ణ,జూనియర్ అసిస్టెంట్ రజనీకాంత్, హెల్పింగ్ మైండ్స్ సభ్యులు అబ్దుల్లా,నవీన్,అర్షియా,రాబియా పాల్గొన్నారు.

# మంత్రిని కలిసి ప్రొద్దుటూరు అభివృద్ధికి నిధులు కోరిన ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు అభివృద్ధి కోసం ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి శుక్రవారం నిధులు కోరారు. ఈ సందర్భంగా ఆయన ముందుగా ప్రొద్దుటూరు ఆర్టీసీబస్టాండు నిర్మాణాన్ని పూర్తి చేయాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆయన శుక్రవారం ప్రశ్నోత్తరాల సమయంలో అసెంబ్లీలో ప్రొద్దుటూరు నూతన ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణంలో అర్ధాంతరంగా ఆగిపోయిన పనులకు అవసరమైన నిధులు మంజూరుచేసి పూర్తి చేయాలని కోరారు. సంబంధిత అధికారులతో ప్రస్తావించినా పట్టించుకోవడం లేదన్నారు. అదేవిధంగా రాష్ట్ర వెలగపూడి సచివాలయంలో పురపాలకశాఖమంత్రినారాయణనికలిసి ప్రొద్దుటూరు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కోరారు. పట్టణం నందు జరుగుతున్న రోడ్ల విస్తరణ పనులు గురించి చర్చించి, ప్రొద్దుటూరు నూతన కూరగాయల మార్కెట్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు.



## ఫిజియోథెరపీపై అవగాహన కార్యక్రమం



**చెన్నూరు మేజర్ న్యూస్:** నిజాం ఫిజియోథెరపీ ఇన్‌స్టిట్యూట్, హైదరాబాద్ వారిఆధ్వర్యంలో శుక్రవారం చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ఎంపిడిఓ సమావేశ భవనం)లో ఫిజియోథెరపీపై అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పెయిన్ కిల్లర్స్‌ను అధికంగా వినియోగించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, సెల్‌ఫోన్‌ను ఎక్కువగా వాడటం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. అలాగే నెక్ పెయిన్, బ్యాక్‌పెయిన్, షోల్డర్ పెయిన్‌సహాఅన్నిరకాల నొప్పులకు తగిన వ్యాయామాలు (ఎక్సర్‌సైజ్‌లు) చేయడం గురించి పాల్గొన్న వారికి వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి, ఎ. సంతోష్ కుమార్, బి. రమేష్, సీహెచ్ఓ లక్ష్మీదేవి, హెచ్ఈలక్ష్మీదేవి, హెచ్ఎస్ సుబ్బ రామయ్యతో పాటు సీహెచ్ఓలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మత్తు మందు ఇచ్చి బంగారు గొలుసు చోరీ

**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మండల పరిధిలోని మల్లికార్జున పురం గ్రామానికి చెందిన సరస్వతమ్మ. మెడలోని బంగారు గొలుసులు గుర్తుతెలియని వ్యక్తులు అపహరించి తీసుకెళ్లారు. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి మల్లికార్జున పురంలో ఉమ్మడి సరస్వతమ్మ ఒక్కటే ఆమె నివాసంలో ఉంటుంది. మెడలో మూడు తులాల బంగారు గొలుసు ఉండడంతో ఇంటికి ఎవరో వచ్చి మత్తుమందు ఇచ్చి మెడలోని బంగారు గొలుసులు అపహరించి తీసుకెళ్లినట్లు స్థానికులు తెలిపారు మత్తుమందు చల్లడంతో ఆమె పడిపోయి సాయంత్రం దాకా లేవలేదు ఏమి గుర్తు లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తుంది. ఇలా పట్టణాల్లోనే కాక గ్రామాల్లో కూడా వరుసగా చోరీలకు పాల్పడుతుండడంతో గ్రామాల్లో ప్రజలు కూడా ఆందోళన చెందుతున్నారు ఇప్పటికైనా పోలీసులు స్పందించి గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్రతిష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

## నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

**చెన్నూరు మేజర్‌న్యూస్:** రెండవ శనివారం దృష్ట్యా మండలంలోని 33,11 కేవీ సబ్ స్టేషన్లలో విద్యుత్ ప్రసారానికి మరమ్మతులు చేయవలసిన ఉన్నందున చెన్నూరు మండలంలోని సబ్ స్టేషన్‌ల పరిధిలోని గ్రామాల్లో శనివారం విద్యుత్తు మరమ్మతుల దృష్ట్యా సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్తు శాఖ ఏఈ రామలింగారెడ్డి శుక్రవారం తెలిపారు. ఉదయం 8 గంటలనుంచిమధ్యాహ్నం 2గంటలవరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## రామలింగాపురంలో సబ్‌స్టేషన్ నిర్మించాలని రైతుల వినతి

**పుల్లంపేట మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం బావికాడపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రామాపురం, రామలింగాపురం, పచ్చవారిపల్లి, దర్శనం పల్లి, ఉత్తరంపల్లి గ్రామాల రైతులు, ప్రజలు జనాబాట కార్యక్రమంలో పాల్గొని విద్యుత్ శాఖ ఏఈ పత్తిపాటి కుమార్ చౌదరికు వినతిపత్రం సమర్పించారు. వ్యవసాయాధారిత కుటుంబాలు అధికంగా ఉన్న ఈ గ్రామాల్లో సరిపడా విద్యుత్‌సరఫరాలేకపోవడంతో మోటార్లు తక్కువ వోల్టేజ్ కారణంగా తరచుగా కాలిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం నుంచి వచ్చే ఆదాయం కంటే మోటార్ల మరమ్మత్తుల ఖర్చు ఎక్కువవుతుండటంతోరైతులుతీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. రామలింగాపురంలోవిద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మించి స్థిరమైన విద్యుత్ సరఫరా కల్పించాలని, సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలని రైతులు అధికారులను కోరారు.



# అగ్నికి ఆహుతైన అరటి పంట

- సుమారు 15 లక్షలు ఆస్తి నష్టం అంటున్నా బాధిత రైతు
- స్పందించని ఫైర్ స్టేషన్ అధికారులు



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మండల పరిధిలోని కొత్తపల్లె గ్రామానికి చెందిన ఓబయ్య అనే రైతు నాలుగు ఎకరాల్లో అరటి పంట సాగు చేశాడు. అరటి పిలకలు నాటినప్పటి నుంచి గెలలు వేసేవరకు అరటి చెట్లను సొంత కన్న బిడ్డల్లాగా చూసుకొని సాగు చేస్తే. పక్కనే ఉన్న కొండకు గుర్తులు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో నిప్పు రవ్వలు వచ్చి పంటకు అంటుకున్నాయి దీంతో పంట అగ్నికి అవుతైందని బాధిత రైతు ఆందోళన చెందుతున్నాడు. మార్కెట్లో అరటి ధరలు బాగా ఉన్న సమయంలో చేతికి వచ్చిన పంట ఇలా బూడిద పాలు కావడంతో రైతులు తీవ్ర ఆందోళన గురి అవుతున్నాడు. నాలుగు ఎకరాల్లో అరటి పంటతో పాటు డ్రిప్పు పరికరాలు కూడా కాలిపోవడంతో సుమారు 15 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్లు రైతు తెలిపాడు. అరటి పంటలు అగ్నికి ఆహుతైన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. స్పందించని ఫైర్ స్టేషన్ అధికారులు పులివెందుల మండలం పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో అరటిపంటలు అగ్నికి ఆహుతి అయిందని ఈ విషయం తెలుసుకున్న బాధ్యత రైతు ఫైర్ స్టేషన్ అధికారులకు ఫోన్ ద్వారా సమాచారమిచ్చిన సకాలంలో అధికారులు స్పందించకపోవడంతో పంట పూర్తిగా కాలి పోయిందని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు



## యూరియా అధికంగా వాడడం వలన పంట నాణ్యత, దిగుబడి తగ్గుతుంది

- మండల వ్యవసాయ అధికారి అమర్నాథ రెడ్డి
- ఉద్యాన అధికారి రామకృష్ణ

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** యూరియా అధికంగా వాడడం వలన కలిగే దుష్ప్రభావాలు విస్తృత ప్రచారం కల్పించే భాగంగా పోస్టర్లను విడుదల చేయడం జరిగినది ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి, ఉద్యాన అధికారి రామకృష్ణ లు మాట్లాడుతూ దువ్వూరు మండలంలోని ప్రస్తుతం రబీ సీజన్లో సాగు చేసిన ముఖ్యమైన పంటలు వరి, మొక్కజొన్న, జొన్న, మినుము, సజ్జ, నువ్వులు పంటలకు అధికంగా యూరియా వాడుతున్నారు దానివల్ల కలిగే దుష్ప్రభావాలు ఏమిటంటే పంటకు యూరియా వాడిన వెంటనే పైరు పచ్చగా మరియు వేపుగా పెరుగుతుందని రైతులలో అపోహ ఉన్నది కానీ పైరుపచ్చగా కనబడుతుంది కానీ దానివల్ల తెగుళ్ళ, పురుగులు అధికంగా వ్యాపిస్తాయి. నాణ్యత దిగుబడి తగ్గిపోతుంది. పంట నిలువ సామర్థ్యం తగ్గిపోతుంది. నేలపైన కూడా ప్రభావం చూపుతుంది మట్టిలో ఉండే సూక్ష్మ జీవులు చనిపోతాయి. భూమి చౌడుగా మారుతుంది. పంటకు అందనీయకుండా చేస్తుంది భూగర్భ జల కాలుష్యం అవుతుంది దానివలన అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. కావున రైతులందరూ గమనించి భూసార పరీక్ష చేసుకొని మన భూమిలో ఎన్ని పోషకాలు ఉన్నాయో, ఏ పంట వేస్తున్నామో, దానికి ఎంత మేరకుపోషకాలఅవసరముతెలుసుకొని యూరియా ఇతరఎరువులువాడవలనని తెలిపారు. అలా సాగు చేస్తే పెట్టుబడి ఖర్చు కూడా తగ్గుతుంది కావున రైతులందరూగమనించి సాగు చేసుకోవాలని వారు రైతులకుసూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణఅధికారి రామ్ చరణ్, రైతులు పాల్గొన్నారు



## దోమల నియంత్రణ ప్రజల అందరి భాద్యత

సబ్ - యూనిట్ ఆఫీసర్ టి. నరసింహా రెడ్డి



**బద్వేల్ మేజర్‌న్యూస్:** దోమల నియంత్రణ ప్రజల అందరి భాద్యత అని, ప్రతి ఒక్కరు దోమతెరలు వాడటం శ్రేయస్కరమని మలేరియా సబ్ యూనిట్ అధికారి టి నరసింహ రెడ్డి అన్నారు. బద్వేల్ మండలంలో, కొత్తచెరువు గ్రామంలో శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం జరిగింది. వైద్య సిబ్బంది ఇల్లులు తిరిగి బానలు, ఫ్రిజ్జులు, డ్రమ్ములు, టైర్లను పరిశీలించారు. పరిసరాలుశుభ్రంగా పెట్టుకోవాలని సూచించారు. కాచి వడగట్టిన నీటిని త్రాగాలని సూచించారు. వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రులకు పోయి, వేల రూపాయలు పోగొట్టుకోవద్దని సూచించారు. ఈ సందర్భంగా నరసింహ రెడ్డి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి వెంగయ్యలు మాట్లాడుతూ, దోమల వలన మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు వ్యాధులు వస్తాయన్నారు. ఏ జబ్బులు వచ్చిన భయపడవలసిన అవసరం లేదన్నారు. నిరంతరం వైద్య సిబ్బందిఅందు బాటులో ఉంటున్నారన్నారు. 104, విలేజ్ హెల్త్ క్లినిక్ లు ప్రజలకు అందుబాటులో ఉన్నాయ న్నారు. వీటిలో ప్రతి ఒక్కరూ వైద్యం చేయిం చుకుని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, సిహెచ్ఓ వీణ, ఏఎన్ఎం దీపిక, ఆశాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు,.

## మహాశివరాత్రి వేడుకలకు ముస్తాబవుతున్న బండెన్న స్వామి ఆలయం



**బి.కొత్తకోట, మేజర్‌న్యూస్:** తంబళ్లపల్లె నియోజకవర్గం, బి.కొత్తకోట మండలం, బీరంగి పంచాయతీ, గూగుటు కోన నందు వెలసిన బండెన్న స్వామి ఆలయం మహాశివరాత్రి వేడుకలకు ముస్తాబవుతోంది. ఈ సందర్భంగా శుక్రవారం ఆలయ ధర్మకర్త, ఆలయ పీఠాధిపతి, ఆలయ పూజారి అయినా శ్రీ శ్రీ పగడాల లక్ష్మీపతి స్వామి మాట్లాడుతూ ప్రతి ఏడాది మహాశివరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా అన్నారు. తంబళ్లపల్లి నియోజకవర్గంతో పాటు కడప, కర్ణాటక, తమిళనాడు నుండి సైతం ప్రజలు అధిక సంఖ్యలో తరలి వస్తారన్నారు. ఈ ఏడాది మరింత బ్రహ్మాండంగా శివరాత్రి వేడుకలను నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఫిబ్రవరి 15వ తేదీన 251 దేవతామూర్తుల విగ్రహాల కు ప్రత్యేక పూజలు నిర్వహించను న్నామన్నారు. అదే రోజు రాత్రి సాసవలచిన్నమ్మ కథ, కళాకారుల చేత చెక్కభజన, నాటక ప్రదర్శన, భరతనాట్యం ప్రదర్శన ఉంటుందన్నారు. అదే విధంగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామన్నారు. కావున శివరాత్రి ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి తాము నిర్వహించే కార్యక్రమాలు తిలకించి, స్వామివారి కృపకు పాత్రులు కావాలని పగడాల లక్ష్మీపతి స్వామి మరియు వారి పగడాల కుటుంబ సభ్యులు భక్తులకు విజ్ఞప్తి చేశారు.



## యశోదా హాస్పిటల్స్ హైటెక్ సిటీలో రేడియేషన్ థెరపీలో కొత్త యుగానికి నాంది

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** యశోదా హాస్పిటల్స్ హైటెక్ సిటీలో రేడియేషన్ థెరపీలో కొత్త యుగానికి నాంది పలికామ నియశోదా హాస్పిటల్స్ హైటెక్ సిటీ సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్టు, క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సునీత తెలిపారు. శుక్రవారం ప్రొద్దుటూరు కు విచ్చేసిన ఆమె స్థానిక కొవ్వూరు గ్రాండ్ లో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఎంఆర్ లినాక్ రేడియేషన్ చికిత్సలో కొత్త యుగా నికి నాంది అని వివరించారు. సాధారణంగా రేడియేషన్ థెరపీ తీసుకునే రోగులకు చాలా టెన్షన్ ఉంటుందని, రేడియేషన్ వల్ల సైడ్ ఎఫెక్ట్స్ వస్తా యా, భవిష్యత్తులో ఏమైనా ఇబ్బందులు వస్తాయా అనే ప్రశ్నలు చాలా సాధారణంగా ఉంటాయని, అలాంటి భయాలను తగ్గించి, మరింత కచ్చితమైన మరియు సురక్షితమైన రేడియేషన్ చికిత్స అందిం చడానికి తాము ఎంఆర్ లినాక్ అనే అత్యాధునిక టెక్నాలజీని యశోదా హాస్పిటల్స్ హైటెక్ సిటీలో ప్రవేశపెట్టామని ఆమె వివరించారు. ప్రపం చంలోని అత్యాధునిక రేడియేషన్ యంత్రాలలో ఎంఆర్ లినాక్ ఒకటని, ఇందులో రెండు సాంకేతిక పరిజ్ఞానాలు ఎమ్మార్ స్కాన్ మరియు లీనియర్ యాక్సిలేటర్ లు ఒకే యంత్రంలో పనిచేస్తాయని, దీని ప్రత్యేకత ఏమిటంటే, ప్రతి




రోజూ ట్రీట్మెంట్ ప్రారంభం కాకముందే రోగికి ఆటోమేటిక్‌గా ఎమ్మారై స్కాన్ జరుగుతుందని, దాంతో ఆ రోజు ట్యూమర్ యొక్క ఆకారం, సైజు, స్థానం వంటి వివరాలు స్పష్టంగా తెలుస్తాయని, దీని ఆధారంగా రేడియేషన్ కేవలం ట్యూమర్ ఉన్న ప్రాంతానికే ఇవ్వబడుతుందని, పక్కన ఉన్న ఆరోగ్యకరమైన అవయవాలపై ఎటువంటి ప్రభావం ఉండదని ఆమె వివరించారు.సాధారణ రేడియేషన్ థెరపీలో పేషెంట్లకు తలనొప్పి, స్కిన్ ఇర్రిటేషన్, బలహీనత, వాంతులు, మూత్రంలో లేదా మోషన్‌లో రక్తం వంటి సైడ్ ఎఫెక్ట్స్ రావచ్చు నని, కాని ఎంఆర్ లినాక్ టెక్నాలజీతో ఇవన్నీ చాలావరకునివారించని,ఇదిప్రతిరోజూ శరీరంలోని మార్పులను గుర్తించి చికిత్సను ఆ మేరకు సర్దు బాటుచేసేసామర్థ్యం కలిగిన యంత్రమని క్షుణ్ణంగా వివరించారు.వివిధక్యాన్సర్లకువిస్తృతంగా ఉప యోగ పడుతుందని తెలిపారు. ప్రోస్టేట్ క్యాన్సర్, రెక్టల్ క్యాన్సర్, యుటరస్, సర్విక్స్, బ్లాడర్, లంగ్, ప్యాంక్రియాస్, బ్రెయిన్ ట్యూమర్లు వంటి కష్టమైన క్యాన్సర్లలో ఈ టెక్నాలజీ అద్భుతమైన ఫలితాలు ఇస్తోందని తెలిపారు. ముఖ్యంగా బ్రెయిన్ ట్యూమర్లలో ఎమ్మారై గైడెన్స్ వల్ల ట్యూమర్ స్పష్టంగా కనిపించడంతో, రేడియే షన్‌ను మిల్లీమీటర్ స్థాయిలో ఇవ్వగలుగుతు న్నామని అన్నారు.ఎమ్మారై లినాక్ ట్రీట్మెంట్ సమయం చాలా తక్కువ అని, కొన్ని సందర్భాల్లో కేవలం ఐదు రోజుల్లోనే పూర్తి చికిత్స పూర్తవుతుందని, ఇది రోగులకు మానసికంగా, శారీరకంగా కూడా పెద్ద ఉపశమనం ఇస్తుందని వివరించారు. యశోదా హాస్పిటల్స్‌లో దేశంలోనే తొలిసారిగా చాలా అరు దుగా లభించే ఈ టెక్నాలజీ రెండు సంవత్సరాల క్రితం దేశంలో తొలిసారిగా ప్రవేశపెట్టిందని తెలిపారు. అప్పటి నుండి దేశీయ మరియు విదేశీ రోగులకు ఈ పద్ధతిలో అద్భుతమైన ఫలితాలు సాధించామని తెలిపారు. ఎమ్మార్ లినాక్‌అనేది రేడియేషన్ చికిత్సలో నిజమైన విప్లవాత్మక మార్పు.ఇది రోగులకు అత్యధిక భద్రత, అత్యల్ప సైడ్ ఎఫెక్ట్స్ మరియు గరిష్ట కచ్చితత్వం అందించే సాంకేతిక అద్భుతమని, ఇది రేడియేషన్ థెరపీలో కొత్త యుగానికి నాందని వివరించారు.ఈ సమావేశంలో యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ టీమ్ లీడర్ హరి కిరణ్ పాల్గొన్నారు.

## అంధకారంలో ఆర్టీసీ బస్టాండ్

▪ బూత్ బంగ్లాల దర్శనమిస్తున్న బస్టాండ్ ▪ విజయవాడకు వెళ్లే ప్రయాణికులకు చిమ్మ చీకటి

**చిట్వేలి, మేజర్ న్యూస్;** అంధకారంగా ఆర్టీసీ బస్టాండ్ తీరు కనపడుతున్న ఏమి పట్టనట్లు ఆర్టిసి అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారని ప్రయాణి కుల ఇక్కట్లు వారి కష్టాలు కనపడటం లేదని చిట్వేలి, ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న ప్రయాణికులు వాపోయారు. విజయవాడకు వెళ్లాలంటే రాత్రి 9 గంటల సమయం వరకు వేచి చూడాలని చిమ్మ చీకటిలో కూర్చోవాలన్నా కనీసం బాత్రూం కు వెళ్లాలన్న ఇక్కడ కరెంటు లేదు కూర్చునేందుకు కుర్చీలు లేవు సంబంధిత అధికారులు లేరు ఇది ఒక భూత్వంగా తయారైందని వేచి ఉన్న ప్రయాణికులు ఆరోపించారు. ఒక ప్రయాణికులే కాదు ఆ ఆర్టీసీ బస్టాండ్ దుస్థితి ఎందరో స్వచ్ఛంద సంస్థ సభ్యులు పలుమార్లు ఆ శాఖకు సంబంధించిన అధికారులకు సహకరించి కాస్త మరమ్మత్తులు చేయించిన తిరిగి అదే దుస్థితి అక్కడ ఏర్పడింది. ఉదయం సమయం నుండి అక్కడ ఒక కంట్రోలర్ ను ఏర్పాటు చేశారు. ఆయన సాయంత్రం వరకు ఉంటారు. ఇక్కడ చూడాల్సింది ముఖ్యంగా ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఆర్టీసీ శాఖ ఉన్నత స్థాయి అధికారులు చొరవ చూపాల్సిన



పనులపై నిర్లక్ష్యం చూపుతున్నారని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. రాత్రి సమయాలలో అక్కడ నిలవాలన్న భయప్రాంతులకు గురవుతున్నామని ప్రయాణికులు చెప్పకనే చెబుతున్నారు. కనీసం మరుగుదొడ్లే కి వెళ్దాం అన్నా చిమ్మ చీకటి లోపలికి వెళ్లాలంటే భయంగా ఉంది సాయంత్రం అయితే అది ఆర్టీసీ బస్టాండ్‌లో ఉండదు. మందు బాబులకు అడ్డాగా తయారైందని బస్టాండ్ చుట్టూ ముళ్ళ పొదలు ఒకవైపు అంధకారం ఇవన్నీ కనపడని నిజాలు కానీ ఆ శాఖకు సంబంధించిన అధికారులు వచ్చి పోవడం తప్ప వెలగబెట్టింది ఏమీ లేదని ఆ ప్రాంతంలో నివాసం ఉంటున్న వారు అంటున్నారు. కనీస వసతులు చూపకుండా ప్రయాణికులు ఎంత ఇబ్బందులు పడుతున్నారు ఒక్కరోజు ఆర్టిసి ఉన్నత స్థాయి అధికారులు ఆ బస్టాండ్ వద్ద నిలుచుని ఉంటే అర్థమవుతుంది ప్రయాణికుల బాధలని అంటున్నారు. ఎందుకు ఇంత నిర్లక్ష్యం అని ప్రశ్నించే పరిస్థితి ఏర్పడింది. కూటమి ప్రభుత్వం వచ్చిన కొన్ని నెలలకు ముందు బస్టాండుల మరమ్మత్తుల కోసం నిధులు విడుదల చేసిందని ఆ నిధులు చిట్వేలి ఆర్టీసీ బస్టాండుకు ఎందుకు వినియోగించడం లేదని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. మేమేమన్నా మనులు మాన్యం అడిగామా ఆర్టీసీ బస్టాండ్ లో కనీస వసతులు మరుగుదొడ్లు, వెలుగునిచ్చే కరెంటు, స్వచ్ఛమైన త్రాగు నీరు, వేచి ఉండే దానికి కుర్చీలను ఏర్పాటు చేస్తే ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. బస్సు ఎక్కి వెళ్లే ప్రయాణికుల దుస్థితి అక్కడే స్థానికంగా ఉన్న కుటుంబాలు చూసి ఆవేదన చెందే పరిస్థితి ఏర్పడింది తప్ప ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా ఆ అధికారులు హడావుడి తప్ప చేసింది ఏమీ లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా ఈ ఆర్టీసీ బస్టాండ్ వైపు ఉన్నత స్థాయి అధికారులు సందర్శించి ప్రజలకు ప్రయాణికులకు సౌకర్యంగా ఉండేలా ఏర్పాటు చేయాలని ఉన్నత స్థాయి అధికారులను వేడుకుంటున్నారు.

## జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించిన శ్రీ నలంద విద్యార్థులు

**సిద్ధవటం,మేజర్ న్యూస్;** అపెక్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మ్యాక్స్ అండ్ సైన్స్ వారి ఆధ్వర్యంలో నిర్వ హించిన ఐఐటీ / నీట్ ఒలంపియాడ్ ఫలితాలలో జాతీయస్థాయిలో విజయం సాధించారని పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వెంకటేష్ తెలియజేశారు. జనవరి 24వ తేదీన జరిగిన రాష్ట్రస్థాయి పోటీ పరీక్షలో శ్రీ నలంద ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని జాతీయ స్థాయిలో విజయం సాధించారు. వీరిలో 2వ తరగతి నుండి ఎన్. యజ్ఞేశ్వర రెడ్డి జాతీయస్థాయిలో,అలాగే 4వ తరగతినుండి ఎన్. వి. కీర్తి రాష్ట్రస్థాయిలో రెండవ స్థానాన్ని అంతేకా కుండా 3 వ తరగతి నుండి బి. శాన్విక శ్రీ, 6 వ తరగతి నుండి పి ప్రవీణ, 8వ తరగతి నుండి పి. పద్మజ లు ఎంపికయ్యారు. ఈ



అవార్డులు సాధించిన 5 మంది విద్యార్థుల కు హైదరాబాద్‌లోనిభారతీయవిద్యాభవన్ ఆడిటోరి యం నందు ఈ నెల 23వ తేదీ అవార్డులు ప్రధానం చేస్తారని అపెక్స్ సంస్థ నిర్వాహకులు తెలిపారని పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ తెలి పారు. అలాగేపాఠశాల కరస్పాండెంట్ బాలుగారి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ జాతీయస్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచి అవార్డులు పొంది నందుకు వీరికి అభినందనలు తెలియజేశారు. ఇంతటి ఘన విజయం సాధించుటకు ఉపా ధ్యాయుల కృషి, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల నిరంతర శ్రమ ఫలితమే ఈ విజయానికి కారణం అని వారు తెలిపారు. అలాగే మండల విద్యాశాఖ అధికారిని అరుణ గారు మాట్లాడుతూ మున్ముందు రాబోవు రోజులలో మరిన్ని విజయాలు సాధించాలని అందుకు పాఠశాల యాజమాన్యం మీ కొరకు నిరంతరం కృషి చేస్తుందని వారు తెలిపారు.విజయం సాధించిన విద్యార్థులకు, పాఠశాల యాజమాన్యం కు ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.

## లింగాల తహసీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ నాయకులు



**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండల తహసీల్దార్‌ను టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల సమస్యలు, రెవెన్యూ సంబంధిత అంశాలపై చర్చించారు.టీడీపీ నాయకులు సారెడ్డి గంగాధర్ రెడ్డి, భూమిరెడ్డి పురుషోత్తమ రెడ్డి ముందుండి తహసీల్దార్‌ను కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం లింగాల గ్రామ టీడీపీ నాయకులు మహేశ్వర్ రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, తిరుపాల్ రెడ్డి తదితరులు శాలువ కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడంలో రెవెన్యూ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని, మండల ప్రజల సమస్యలను పరిష్కరించడంలో తహసీల్దార్ సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వ పథకాల అమలు, భూమి సంబం ధిత సమస్యలు, ఆదాయ ధృవపత్రాలు వంటి అంశాలలో పారదర్శకతతో సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ గంగాధర్ రెడ్డి, వీఆర్వో నారాయణతో పాటు టీడీపీ నాయకులు సారెడ్డి గంగాధర్ రెడ్డి, తిరుపాల్ రెడ్డి, పురుషోత్తమ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమం సౌహార్ద వాతావరణంలో జరిగింది.

## బి.కె.పల్లి మస్జిద్ – ఎ – హుజైఫాలో ప్రత్యేక ప్రార్థనలు

పాల్గొన్న వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్** : ముస్లిం ఆధ్యాత్మిక చింతనలకు శుక్రవా రం ఎంతో పవిత్రమైనదని మదనపల్లె వైయస్సార్సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్‌పేర్కొన్నారు.శుక్రవారంమదనపల్లెమున్సిపాలిటీబి.కె.పల్లె మస్జిద్– ఎ–హుజైఫాలో నిస్సార్ అహమ్మద్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు.స్థానిక ముస్లింలఆహ్వానంమేరకు నిస్సార్ అహమ్మద్ ప్రత్యేక ప్రార్థనలకు విచ్చేయగా ప్రజలు,వైయస్సార్సిపినాయకులుసాదరస్వాగతంపలికారు.ముస్లిం మత పెద్ద లు,స్థానిక ముస్లింలతోకలిసిప్రార్థనలలోపాల్గొన్నారు.ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్‌మాట్లాడుతూ వైసీపీప్రభుత్వంముస్లింలకుఎల్లవేళలా అండగా ఉంటుం దన్నారు.మాజీసీఎంజగన్,ఎంపీమిథున్‌రెడ్డి,మాజీమంత్రి పెద్దిరెడ్డిలు ముస్లింల పక్షపాతులనికొనియాడారు.ఈ ప్రార్థనలలో నిస్సార్ అహమ్మదుతో పాటు దిల్దార్,రియాజ్‌హుస్సేన్,నస్రుల్లా, నజీర్,అహమ్మద్, అబ్బాస్, యూ నస్,నూర్ మొహిద్దీన్,ఎన్.నవాజ్,నాసిర్,జబివుల్లా,సోహైల్,సాదిక్,అబ్దుల్లా, మజర్, ఖాదర్‌బాషా,ఆరిఫ్,ఫక్రుద్దీన్,హాజ్‌బీన్,సత్తార్,హాజ్‌బీన్,సత్తార్ పాల్గొన్నారు.

## సీజ్ చేసిన వస్తువులు మఠాధిపతికి అప్పగింత

**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్** : పూర్వపు మఠాధిపతి వీర భోగ వసంత వెంకటేశ్వర స్వామి శివైక్యం పొందడంతో నాడు మహా నివేదన మంది రంలోని సీజ్ చేసిన వస్తువులను ప్రస్తుత మఠాధిపతి వెంకటాద్రి స్వాముల వారికి అప్పగించారు. మఠాధిపతి సిబైక్యం పొందగానే మహా నివేదన మందిరంలోని బీరువాలు మఠాధిపతి సహజంగా ప్రత్యేకంగా వాడే కొన్ని వస్తువులను దేవాదాయ శాఖ అధికారులు నాడు సిట్ చేశారు. మఠాధిపతిగా వేంకటాద్రి స్వామి ధార్మిక పరిషత్ దేవాదాయశాఖ నియమించడంతో శు క్రవారం దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శంకర్ బాలాజీ మఠన్ మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి రెవెన్యూ సిబ్బందితో కలిసి సీజ్ చేసిన వస్తువు లను మఠాధిపతికిఅందజేశారు. దివంగత మఠాధిపతి రెండవ భార్య మారుతి మహాలక్ష్మమ్మ ను మహా నివేదన మందిరం నుంచి ఖాళీ చేయాలని దేవాదా యశాఖ అధికారులు మఠం మేనేజర్ కోరారు కొంతకాలం గడువు కోరినట్లు పేర్కొన్నారు. మఠశీ సిబ్బందితోపాటు పి పిఎన్ ప్రసాదు తదితరులు ఉన్నారు.



# వేంపల్లె పంచాయతీకి మంచి అధికారిని వేయకపోతే ధర్నా చేస్తాం

■ పంచాయతీని కాపాడండి అంటూ మొర ■ టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** పులివెందుల నియోజక వర్గంలోని మేజర్ పంచాయతీనైనా వేంపల్లె గ్రామ పంచాయతీకి మంచి అధికారిని వేయాలని లేకపోతే జిల్లా కలెక్టరేట్ వద్ద కూటమి నేతలు అందరూ కలిసి ధర్నా చేస్తామని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో కూటమి నేతలతో కలిసి టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ గ్రెడ్ - 1 పంచాయతీ అయిన వేంపల్లెకుగ్రెడ్ -3 పంచాయతీ అధికారిని నియమించడంతో గ్రామం సర్వనాశనం అయ్యిందని చెప్పారు. అలాగే పంచాయతీ కూడా అవినీతి మయం కావడం జరిగిందని ఆరోపించారు. గ్రామ పంచాయతీని కాపాడేందుకు జిల్లా కలెక్టర్, డిపిఓ మంచి అధికారిని నియమించాలని కోరారు. ప్రస్తుతం ఉన్న పంచాయతీ కార్యదర్శి గ్రెడ్ - 3 అధికారి కావడంతో వీరపునాయుని పల్లెలో కూడా జరిగిన అరోపణల్లో ఆయనపై విచారణ జరుగుతున్నదని, అలాగే ఇటీవల వేంపల్లెలో జరిగిన అవినీతిపై కూడా జిల్లా అధికారులు విచారణ చేపట్టారు. ఈ నేపథ్యంలో శెలవులపై వెళ్లి పోవడం జరిగిందన్నారు. దీంతో గ్రామంలో తాగునీటి సమస్యతో పాటు పారిశుద్ధ్య సమస్య తీవ్రంగా ఉందన్నారు. వేంపల్లె గ్రామ పంచాయతీలో 15వ ఫైనాన్స్ కింద ఉన్న రూ.1.20 లక్షల నిధులు ఉండడంతో ఆ నిధులను డ్రా చేసేందుకు చదువురాని సర్పంచ్ వెంకట లక్ష్మమ్మ పేరుతో ఆమె ఆధార్ కార్డు తీసుకొని ఆమెకు తెలియకుండా రెండవ సిమ్ ను పంచాయతీలో పనిచేసే ముగ్గురు వ్యక్తులు తీసుకొని ఒటిపి వచ్చే విధంగా చేయడం జరిగిందన్నారు. ఈ విషయం తెలుసుకొని తాను జిల్లా ట్రెజరీ అధికారులకు ఫిర్యాదు చేశామని, జిల్లా పంచాయతీ అధికారికీ కూడా ఫిర్యాదు చేసి బిల్లులు చేసే సమయంలో పరిశీలన చేసి బిల్లులు మంజూరు కోరినట్లు తెలిపారు. ఫిర్యాదు చేయకుండా ఉండి ఉంటే పంచాయతీ నిధులు అన్నిదొంగల పాలు అయ్యేవని, గ్రామ పంచాయతీ కార్యాలయం పనిచేసే ముగ్గురు వ్యక్తులు రెండవ సిమ్ కు ఓటిపి వచ్చే విధంగా చేయడంతో పంచాయతీ కార్యదర్శి వద్ద సిమ్ పెట్టుకొని బిల్లులు చేసుకొనేందుకు సిద్దం అయ్యినట్లు చెప్పారు.జిల్లాఅధికారి వచ్చి ఎలాంటి లావాదేవీలు జరగలేదని చెప్పి పంచాయతీ కార్యదర్శికి క్లీన్ చీట్ ఇచ్చి వెళ్లడం శోచనీయం అన్నారు. విచారణకు వచ్చిన జిల్లా అధికారి రెండవ సిమ్ గురించి సర్పంచ్ ను కూడా అడగపోవడం దారుణమన్నారు. సోమవారంలోపు పంచాయతీకి అధికారిని వేయకపోతే కూటమి నేతలతో పాటు పంచాయతీలో పని చేసే కార్మికులతో కలిసి జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షుడు పసుపులేటివీరభద్ర, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్, టిడిపి పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్,నాయకులు దక్కారమేష్, మహమ్మద్, బాబు, తక్కెల షరీఫ్, మదార్ పాల్గొన్నారు.

# చెట్లపైనే మానవాళి మనుగడ

ప్రిన్సిపాల్ డాక్టర్ వి. సలీం బాషా



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** మానవాళి మనుగడ మొత్తం చెట్లపైనే ఆధారపడి ఉందని ఎస్ కే ఆర్ అండ్ ఎస్ కే ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి .సలీం బాషా పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని ఎస్ కే ఆర్ అండ్ ఎస్ కే ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఇంటాక్ కడప చాప్టర్ ఆధ్వర్యంలో లైఫ్ ఆఫ్ ట్రీ అనే అంశంపై హైస్కూల్ విద్యార్థులకు జిల్లాస్థాయి చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటాక్ కడప చాప్టర్ కన్వీనర్ లయన్ కె.చిన్నపరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపల్ మాట్లాడుతూ మానవ జీవితం మొత్తం చెట్లతో ముడిపడి ఉందన్నారు. చెట్లను సంరక్షించడం ద్వారానే మనం సురక్షితంగా జీవించగలమన్నారు. చెట్ల ప్రాధాన్యతపై విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం వల్ల వారిలోని సృజనాత్మకతను వెలికి తీయడమే కాక ప్రకృతి పరిరక్షణపై వారికి అవగాహన కల్పించిన వారమవుతామన్నారు. ఇంటాక్ కడప చాప్టర్ కన్వీనర్ కె. చిన్నపరెడ్డి మాట్లాడుతూ మన వారసత్వ సంపద పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఇంటాక్ ఆధ్వర్యంలో క్విజ్, వ్యాసరచన, చిత్రలేఖనం తదితర పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.పోటీల క్యాంపు చైర్మన్, సైకాలజిస్ట్ ఓ.వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి పోటీల్లో పాల్గొనడం వల్ల విద్యార్థులకు మానసిక వికాసం కలుగుతుందన్నారు. ప్రకృతిపై ప్రేమను పెంచుకోవడం ద్వారా పర్యావరణ పరిరక్షణ పై ఆసక్తి పెరుగుతుందన్నారు. క్యాంపు కో చైర్మన్ ఆదూరి శివ శంకర్ రెడ్డి మాట్లాడుతూ మన చరిత్ర, పర్యావరణం, వారసత్వ సంపద తదితర అంశాలపై విద్యార్థులకు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.ఈ పోటీల్లో మొత్తం 139 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఇంటాక్ కో కన్వీనర్ పీవీ సుబ్బారెడ్డి,సభ్యులు డాక్టర్ ఆర్ రంగనాథరెడ్డి ,తాజుద్దీన్, దేవి రెడ్డి కొండారెడ్డి, సంజీవరెడ్డి, పి. వెంకట సుబ్బారెడ్డి, కొండూరు జనార్ధన్ రాజు, నాగవేణి, డాక్టర్ ఎంవీఎన్ సుధారాణి, డాక్టర్ విజయలక్ష్మి, రెడ్డి శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ మహిళా దినోత్సవం



**రామాపురం, మేజర్‌న్యూస్;** బండపల్లి గ్రామంలో ఉన్న భాస్కర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ లో ఫిబ్రవరి 13, 2026న జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. భారత కోకిలగా పేరుగాంచిన సరోజిని నాయుడు జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ డా. విజయ్ సింహా , సిఎస్ఈ విభాగాధిపతి షేక్ సుమియా సుల్తానా, ముఖ్య అతిథిగా గైనకాలజిస్ట్ డా. హరిని జుపల్లి , సైకో సోషల్ కౌన్సిలర్ ఏ. ఫీమాఅంజుమ్ హాజరై ప్రసంగించారు. అదనంగా కళాశాల చైర్మన్ ఎం. భాస్కర్ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.చైర్మన్ ఎం. భాస్కర్ మాట్లాడుతూ మహిళా సాధికారత సమాజ పురోగతికి మూలస్థంభమని పేర్కొన్నారు. మహిళలు విద్యా, సాంకేతిక, ఆర్థిక రంగాల్లో ముందుకు రావాలని, వారికి కుటుంబం మరియు సమాజం పూర్తి సహకారం అందించాలని సూచించారు. యువతులు తమ సామర్థ్యాలను గుర్తించి ఆత్మవిశ్వాసంతో లక్ష్యాలను సాధించాలని ప్రోత్సహించారు.వక్తలు మహిళా సాధికారత, లింగ సమానత్వం, మహిళల విద్య ప్రాధాన్యత వంటి అంశాలపై తమ అభిప్రాయాలనుపంచుకున్నారు.మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలంటే విద్య, ఆత్మవిశ్వాసం మరియు సమాన అవకాశాలు అవసరమని తెలిపారు. మహిళల ఆరోగ్యం, మానసిక దృఢత్వం కూడా సమాజ అభివృద్ధికి కీలకమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపుతూ, మహిళా సాధికారతకు సంస్థ కట్టుబాటును మరోసారి ప్రతిబింబించింది.

# లీడర్, క్యాడర్ మధ్య సంబంధం పెంపొందించేందుకు మై టిడిపి యాప్

మండల టిడిపి అధ్యక్షులు భానుగోపాల్ రాజు



**వీరబల్లి,మేజర్ న్యూస్;** లీడర్ ,క్యాడర్ మధ్య సంబంధం పెంపొందించేందుకే మై టీడీపీ ఆప్ రూపొందించడం జరిగిందని మండల టిడిపి అధ్యక్షులు ఎం వాంగోపాల్ రాజు పేర్కొన్నారు. రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు గారి ఆదేశాలు మేరకు వీరబల్లి మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం శ్రేణులతో కలిసి టీడీపీ యాప్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు సమాచారాన్ని వేగంగా చేరవేయడానికి యాప్ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పారు. ఈ యాప్ ప్రతి కార్యకర్త మొబైల్లో ఉండాలని తెలియజేశారు. కార్యకర్తలు పాల్గొనే ప్రతి కార్యక్రమాన్ని యాప్ ద్వారా నమోదు చేసుకో వచ్చని, తద్వారా పార్టీ కార్యక్రమాల్లో ఎంత ఉత్సా హంగా పాల్గొంటున్నారో తెలుసుకోవడంతో పాటు గుర్తి ంపు లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ కన్వీనర్ పి. చలపతి, కో కన్వీనర్ ఎన్ .రమేశ్, సొసైటీ డైరెక్టర్ లక్ష్మి రెడ్డి, రామకృష్ణంరాజు, నాగప్ప నాయుడు,తెలుగు యువత అధ్యక్షులు ఆర్ రమణ నాయుడు, ఐ టీడీపీ మండల కన్వీనర్ వెంకట రమణ, విజయ్ భాస్కర్,భాస్కర్, వినయ్ ,కార్తీక్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీచైతన్యలో ముందస్తు మహాశివరాత్రి వేడుకలు

- కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో ముందస్తు మహాశివరాత్రి వేడుకలను భక్తీ శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక పూజలు, జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైందన్నారు. విధ్యార్థులు భక్తీ గీతాలు ఆలపించి, మహాశివరాత్రి ప్రాముఖ్యతను ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. శివుడు, పార్వతీదేవి వేషధారణలో చిన్నారులు అందరినీ ఆకట్టుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ బండ్రెడ్డిచక్రపాణిరెడ్డిమాట్లాడుతూమహాశివరాత్రిమనకు ఆత్మశుద్ధి, నియమం, భక్తీ, క్రమశిక్షణ యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. చదువుతో పాటు సంస్కారాల్లో కూడా ముందుండి, భక్తీ, వినయం, కృషి ఉంటే ప్రతి ఒక్కరూ జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు చేతన్ రెడ్డి, చైతన్యరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పాల్గొన్న సీనియర్ న్యాయవాది, మాజీ ఎమ్మెల్సీ బత్యాల



**రాజంపేట,మేజర్‌న్యూస్;** శుక్రవారంనాడు ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించినబార్‌కౌన్సిల్‌ఎన్నికల్లోభాగంగా రాజంపేట బార్ అసోసియేషన్‌లో పాల్గొనిసీనియర్ న్యాయవాది మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయుడు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న పలువురు న్యాయవాదులు ఆయనను గౌరవంగా పలకరించగా వారితో కొంత సేపు ముచ్చటించి గడిచిన పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.



# ఒంటిమిట్టలో ఘోర రోడ్డు ప్రమాదం

**కడప మేజర్‌న్యూస్ :** తిరుపతికడప ప్రధాన రహదారిలోని ఒంటిమిట్ట పెట్రోల్ బంక్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. విద్యానగర్‌కు చెందిన సాంబయ్య ప్రయాణిస్తున్న టీవీఎస్ ఎక్సెల్ వాహనాన్ని మహేంద్ర బొలెరో న్యూ కారు ఢీకొట్టింది.ఢీకొన్న కారు సింజెంట ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కు చెందినదిగా సమాచారం.ప్రమాదంలో సాంబయ్యకు తలకు, కాళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని, గాయపడిన సాంబయ్యను రిమ్స్ ఆసుపత్రికి తరలించారు.అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం, మెరుగైనవైద్యంకోసంప్రైవేట్ఆసుపత్రికితరలించినట్లు సమాచా రం. ప్రమాదంపై కేసు నమోదు చేసిన ఒంటిమిట్ట పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



సూర్య

# వక్ఫ్ నిధుల దుర్వినియోగంపై కమిటీ వేస్తే స్వాగతిస్తాం



- వక్ఫ్ ఆస్తులు,నిధులు కాపాడడానికి కట్టుబడి ఉన్నాం
- వక్ఫ్ భూమిలో అక్రమ కట్టడాలను జిల్లా కలెక్టర్ అరికట్టాలి
- వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ షమీమ్ అస్లాం డిమాండ్

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** వక్ఫ్ ఆస్తులు,నిధులు కాపాడే విషయంలో తాము ఏ నిర్ణయానికైనా కట్టుబడి ఉన్నామని,నిధులు దుర్వినియోగంపై కమిటీ వేస్తే స్వాగతిస్తామని వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్,మాజీ ఏపీఎండిసి చైర్ పర్సన్ గుండ్లూరు షమీమ్ అస్లాం పేర్కొన్నారు.శుక్రవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నూర్ అజాం,వైసిపీ సీనియర్ నాయకులు రఫీక్అహ్మద్,కౌన్సిలర్ బీఏఓఖాజా,వైకాపా యువ జన విభాగం స్టేట్ జాయింట్ సెక్రెటరీ ఇర్ఫాన్ షేక్,రహీంతదితరులతోకలిసిఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా షమీం అస్లాం మాట్లాడుతూ గత వారం రోజులుగా మదన పల్లిలోని వక్ఫ్ భూము లు,నిధులపై వాదోపవా దాలు,విమర్శలు, ప్రతి విమర్శలు జరుగుతున్న విషయం ప్రజలకు తెలిసిందేనన్నారు.వక్ఫ్ ఆస్తులపై పేద,ధనిక తారతమ్యంలేకుండాముస్లింలందరికీ సమానహక్కు ఉంటుందన్నారు.అయితే వక్ఫ్ భూములలో ఏర్పాటు చేసిన ఎక్కువ శాతం మంది ధనికులే ఉన్నారన్నారు.దీని కారణంగా ధనికులు మరింత ధనికులుగాను పేదవారు మరింత పేదవారుగాను మిగిలిపోతున్నారన్నారు.ఈ పరిణామాలు జరుగు తున్న తరుణంలో మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా అసెంబ్లీ సమావేశాలలో మదనపల్లిలో వక్ఫ్ నిధులు రూ.3 కోట్లు దుర్వినియోగం అయ్యా యని,దీనిపైవిచారణకమిటీ వేయాలని మాట్లా డడాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు.దీని పై విశ్రాంత న్యాయమూర్తి చేత నిజ నిర్ధారణ కమిటీ వేసిఆనిధులుఎక్కడికివెళ్లాయో,దీనివెనుక ఎవరు న్నారో నిగ్గుతేల్చాలని డిమాండ్ చేశారు. దీనిని ప్రభుత్వంకానీ,ఎమ్మెల్యేగానీఎంత త్వరగా పూర్తిచేస్తే ముస్లింలకు అంత మంచిదన్నారు. ఎమ్మెల్యే ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నిధులు దుర్వి నియోగం ముస్లిం సమాజానికి స్పష్టతనిస్తే ఆయన కు పూల మాలతో సన్మానిస్తామని వెల్లడించారు. గతంలో ఇక్కడ షెడ్లను కూల్చివేశారని,అది వాస్తవ మేనని అందులో అనుమతులు లేని వాటిని తొల గించడం జరిగిందన్నారు.పేదల షెడ్లు తొలగిం చడం ఒకింత బాధాకరమైన విషయమేనన్నారు. అయితే ప్రస్తుతం వక్ఫ్ భూములలో పలుకుబడి ఉన్నవారే ఎటువంటిఅనుమతులులేకుండాషెడ్లను నిర్మిస్తు న్నారని,దీనిపై విచారణ జరిపి జిల్లా కలెక్టర్ వారు ఆ నిర్మాణాలు నిలిపివేయాలని కోరారు. అదే విధంగా వక్ఫ్ ఆస్తులు,నిధులను కాపాడుకోవాల్సిన బాధ్యతప్రతిముస్లింపైనాఉందన్నారు.ఈ విషయం లో వైఎస్ఆర్సిపి స్పష్టమైన వైఖరితో ఉందన్నారు.

# ఉద్యాన పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి

– జిల్లా ఉద్యాన అధికారిణి శ్రీమతి ఎస్.ఎస్.వి సుభాషిణి

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రాయలసీమ,ప్రకాశం జిల్లాల ఉద్యాన పంటల సాగు పెంపుపై 2026-27 సంవత్సరానికి కార్యాచరణ ప్రణాళికపై శుక్రవారం డివిజన్ స్థాయిలో మదనపల్లె,వాయల్పాడు,ము లకల చెరువు, తంబళ్లపల్లి, పుంగనూరు,చౌడేపల్లి ఉద్యాన అధికారుల పరిధిలోని రైతు సేవా కేంద్రాల వ్యవసాయ,ఉద్యాన,పట్టు పరిశ్రమ సహాయకులకు ఎం.పీ.ఈ.ఓలకు వర్క్ షాప్ ద్వారా అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఉద్యాన అధికారి ఎస్.ఎస్.వి సుభాషిణి హాజరై 2026 27 సంవత్సరంలో రాయలసీమ ప్రకాశం జిల్లాల ప్రాజెక్టు కార్యాచరణ ప్రణాళిక పై రైతు సేవ కేంద్రాల సిబ్బందికి అవగాహన కల్పించడం జరిగింది.ప్రతి రైతు సేవా కేంద్రం పరిధిలో ప్రస్తుతం ఉన్న ఉద్యాన పంటల విస్తీర్ణానికి అదనంగా తక్కువ ఆదాయాన్ని ఇచ్చే సాంప్రదాయ వ్యవసాయ పంటల నుంచి అధిక స్థూల విలువ జోడింపు (జీవీఏ) ఆదాయం వచ్చే ఉద్యాన పంటలు మామిడి,డ్రాగన్ ఫ్రూట్,పూలు, దానిమ్మ,అరటి,బొప్పాయి,కొబ్బరి,ఇతర తీగజాతి కూరగాయ పంటలు,వెదురు సాగు వైపు రైతులను ప్రోత్సహించవలసిందిగా రైతు సేవ కేంద్రాల సిబ్బందికి సూచించారు.అన్నమయ్య జిల్లాలో ప్రస్తుతం 68952 హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగు అవుతున్నాయి.రాయలసీమ ప్రాజెక్టులో భాగంగా జిల్లావ్యాప్తంగా 25 క్లస్టర్లను గుర్తించడం జరిగింది.2026-27సంవత్సరానికిగాను 19388 హెక్టార్లలో ఉద్యాన పంటల సాగు పెంపుపై కార్యా చరణ ప్రణాళికను రైతు సేవా కేంద్రాల సిబ్బంది గుర్తించడం జరిగింది.ప్రభుత్వం ఉద్యాన పంటల సాగును ఉద్యాన సమగ్ర అభివృద్ధి మిషన్,రాష్ట్రీయ కృషి వికాస్ యోజన,కొబ్బరి అభివృద్ధి మండలి



పథకాల రైతులను ద్వారా ప్రోత్సహించడం జరుగుతుంది.కావున రైతులు ఉద్యాన అధికారుల పరిధిలోని రైతు సేవా కేంద్రాల ద్వారా వీటిని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. జలధార పథకం కింద జిల్లాలో చాలా చెరువులు నింపడం జరిగిందని,కావున బోర్లు రీఛార్జ్ అయి నీటి లభ్యత పెరగడం వలన సమ్మర్ లో ఉద్యాన పంటల విస్తీర్ణం పెంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారుల ఈ ఈశ్వర ప్రసాద్‌రెడ్డి,సంతోషి,వరప్రసాద్,భీమేష్ సంబంధిత వ్యవసాయ,ఉద్యాన,పట్టు పరిశ్రమ సహాయకులు, ఎంపీఈవోలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రైతులు పిచికారి డ్రోన్ సేవలు వినియోగించుకోండి : ఏవో స్రవంతి

**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని సోంపల్లి గ్రామపంచాయతీలోని రైతులకు డ్రోన్ ద్వారా పిచికారి చేసే విధానంపై మండల వ్యవసాయ అధికారి స్రవంతి అవగాహన కార్యక్రమం కల్పించారు.ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రైతులు డ్రోన్ ద్వారా పంటలకు పిచికారి విధానాన్ని కొనసాగించి, డ్రోన్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. యువరేజేషన్ ప్రోగ్రాం గురించి ఆర్ఎస్ కే, మండలరైతులకుఇప్పటికే అవగాహన కల్పిం చడం



జరిగిందని, డ్రోన్ మార్క్ యాప్ ద్వారా క్యాబ్ బుకింగ్ తరహాలో వ్యవసాయ యంత్ర సేవలు వినియోగం గురించి తెలియజేయడం జరిగింద న్నారు. సబ్సిడీలో సోంపల్లి గ్రామానికి చెందిన రైతు లక్ష్మీ నరసింహ ముత్యాలమ్మ డ్రోన్ ను అందుబాటులోకి తీసుకొచ్చారు. డ్రోన్ ను ద్వారా పిచికారి చేయదలచుకున్న రైతులు వ్యవసాయ కార్యాలయం, ఆర్ఎస్ కే సిబ్బందిని సంప్రదించి డ్రోన్‌సేవలుపొందవచ్చునన్నారు. డ్రోన్ వినియోగం వల్ల కూలీల సమస్య లేకుండా పోతుంది. తక్కువ సమయంలో పంటకు పిచికారి చేసుకునే అవకాశం ఉందన్నారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనికోరారు.ఈకార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

– యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు రెడ్డిగణేష్ పిలుపు – తెట్టు హైస్కూల్ విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** విద్యార్థులు పట్టు దలతో చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కలిచెట్ల రెడ్డిగణేష్ పిలుపునిచ్చారు.శుక్రవారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కురబలకోట మండలం,తెట్టు హైస్కూల్ నందు 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రెడ్డి గణేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చాలా వరకు నిరుపేద



విద్యార్థులు విద్యను అభ్యసిస్తూ ఉంటారన్నారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను చక్కగా అవగాహన చేసుకుని,తల్లిదండ్రుల సూచనలు ,సలహాలు పాటిస్తే ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చునని ఆయన సూచించారు.తమ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వ హిస్తున్నామని,అందులో నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని స్పష్టం చేశారు.విద్యార్థులు తమకు అందివచ్చిన అవకాశాలనుసద్వినియోగంచేసుకొని ఉన్నత శిఖ రాలనుఅధిరోహించాలనిఆకాంక్షించారు.ఈ కార్య క్రమంలోపాఠశాలప్రధానోపాధ్యాయులు ఉపాధ్యా యులు,యువశక్తిఫౌండేషన్‌సభ్యులు మహేష్, జస్వంత్,చక్రి,అంజి,వినయ్, గోవర్ధన్ పాల్గొన్నారు.

# కాలం చెల్లిన మందులను పారబోసిన వ్యవసాయ అధికారులు



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని గురు బాలాజీ రైతు డిపో దుకాణానికి సంబంధించిన 36 ప్యాకెట్ల జీవన ఎరువులను మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి వ్యవసాయ విస్తరణ అధికారి భార్గవ్ రెడ్డి సమ క్షంలో కాలం చెల్లిన మందులను పారబోయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి మాట్లాడుతూ ఈనెల 2 3 తేదీలలో కడప విజిలెన్స్ ఇన్ఫోర్స్మెంట్ సేల్ టాక్స్ అధికారులు పులివెందుల గురు బాలాజీ రైతుడిపోలో ఎరువుల దుకాణమును తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీల్లో భాగంగా విజిలెన్స్ అధికారులు గడువు ముగిసిన కాలం చెల్లిన 36 బయో ఫెర్టిలైజర్స్‌ప్యాకెట్లను సీజ్ చేసి ప్రసాద్ అధికారులకు అప్పగించడం జరిగి ంది.ఈసందర్భంగావ్యవసాయఅధికారులుశుక్రవారంరైతుల సమక్షంలో కాల ం చెల్లినఎరువుప్యాకెట్లనుచించిపశువులపేడనందు కలిపేయడం జరిగిం దని తెలిపారు.ఇప్పటికైనా ఎరువులుదుకాణదారులుఎవరైనాకాలంచెల్లిన మ ందు లనుకానీవిక్రయించినచట్టపరమైనచర్యలుతీసుకోవడం జరుగుతుందన్నారు

# కొత్తకలాలు - కొత్త గళాలకు ఆహ్వానం

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్;** అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా నూతన కవులను, గాయకులను ప్రోత్సహించేందుకు నూతనంగా రచనలు చేస్తున్న వారికి వేదికను కల్పించనున్నట్లు సాహిత్య కళాభారతి కార్యదర్శి జింకా సుబ్రమణ్యం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫిబ్రవరి 21వ తేదీన మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని యువ కవులను, గాయకులను ప్రోత్సహించడంతోపాటు విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కవులు గాయకులు తమ పేర్లను జింకా సుబ్రమణ్యం ఫోన్ నెంబర్ 9704651414 ఫోన్ చేసి నమోదు చేసుకోవాలని తెలిపారు. స్నేహ సేవ సమితి అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డితో కలిసి ఈ కార్యక్రమం చేస్తున్నట్లు వివరించారు.

# ప్రొద్దుటూరుకు యునాని మెడికల్ కళాశాల మంజూరు చేసిన సందర్భంగా ప్రొద్దుటూరు లో సంబరాలు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** బిజెపి 1వ పట్టణ అధ్యక్షులు వంకదార నరేంద్రరావుఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో బీజేపీ, జనసేన నాయకులు సంబరాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గానికి 70 కోట్లతో యునాని మెడికల్ కళాశాల మంజూరు చేసిన కూటమి ప్రభుత్వానికి బిజెపి కృతజ్ఞతలు తెలిపారు. పుట్టిన గడ్డ రుణం తీర్చుకున్న మంత్రి సత్య కుమార్ యాదవ్ ఫోటోకు పాలాభిషేకం చేసి ఆయనకుకృతజ్ఞతలుతెలిపారు.రాష్ట్రముఖ్యమంత్రినారాచంద్రబాబు నాయు డు,ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కకళ్యాణ్, రాష్ట్ర వైద్య విద్య ఆరోగ్యశాఖ మంత్రి వై సత్యకుమార్ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సంద ర్భంగా ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి కళాశాల నిర్మాణం త్వరితగతిన చేపట్టేందుకు భూసేకరణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ఆయనకోరారు. ఈ కార్యక్రమంలో ఓబిసి జిల్లా అధ్యక్షులు వెంకట రాముడు మాజీ జిల్లా కార్యదర్శి హరి నారాయణ బిజెపి నాయకులు ఒంటేరుభా స్కర్‌రెడ్డి,ముత్యాల శ్రీశ్రీ , కంబగిరి మరియు జనసేన నాయకులు ప్రసాద్, సుంకరమురళి,నరేంద్ర,మాదాసు మురళి, జనసేన నాయకులు పాల్గొన్నారు.



# మదనపల్లె సమస్యలపై అసెంబ్లీలో ఎమ్మెల్యే గళం విప్పాలి



– బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్ కుమార్

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లె మరియు నియోజకవర్గంలో పెండింగ్ సమస్యలపై మరియు అభివృద్ధి పనులపై ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ బాషా గట్టిగా నిలదీయాలని బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్ కుమార్ కోరారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ నిన్న అసెంబ్లీ సమావేశాల్లో మదనపల్లి పట్టణంలోని అత్యంత క్లిష్టమైన ట్రాఫిక్ సమస్య గురించి ఎమ్మెల్యే ప్రస్తావించడం పట్ల పునీత్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.ప్రజలు ఎదుర్కొంటున్న ఈ తీవ్రమైన సమస్యను సభ దృష్టికి తీసుకెళ్లడం అభినందనీయ మని ఆయన పేర్కొన్నారు.మదనపల్లి మెడికల్ కాలేజ్ నిర్మాణ పనులకు తక్షణమే నిధులు కేటాయించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని,ఎన్నికల సమయంలోఇచ్చిన హామీ మేరకు చారిత్రాత్మకమైన బి.టి.కాలేజీనియూనివర్సిటీగా అప్‌గ్రేడ్ చేయాలని, చిప్పిలి మరియు గుట్టకాడపల్లి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పనులకు అవసరమైన నిధులు మంజూరు చేయించి,పనులుత్వరగా పూర్తయ్యేలా చూడాలి, జిల్లాలోనిచెరువులకుకృష్ణా జలాలను మళ్లించి ,రైతాంగాన్ని ఆదుకునేలా నిధులు కోరాలి, నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్యను తగ్గించేందుకు భారీ,చిన్నతరహాకుటీరపరిశ్రమలువచ్చేలా ఎమ్మెల్యే గళం విప్పాలన్నారు.అలాగే మిగిలిన సమస్యలపై కూడాఎమ్మెల్యేఅసెంబ్లీలోపోరాడిమదనపల్లి అభివృద్ధికి బాటలు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కలసపాడులో సార్వత్రిక సమ్మె



**కలసపాడు మేజర్‌న్యూస్ :** మండలం కేంద్రంలో సిఐటియు ఏఐటియుసి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం ఉదయం 11 గంటలకు తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్ ఉపాధ్యక్షులు గురువయ్య సిఐటియు నాయకురాలు విజయమ్మ ఏఐటీయూసీ నాయకులు సునీల్ నరసయ్య మాట్లాడుతూ కార్మికులు బానిసలుగా చేసే 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలి. విశాఖ స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కేటాయించాలి. ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రైవేటీకరణ ఆపాలి. కనీస వేతనం 26,000 చెల్లించాలి. కొత్త ఉపాధి హామీ చట్టం జి.రాంజీ రద్దు చేయాలి 200 రోజులు పని కల్పించాలి రూ.600 వేతనం ఇవ్వాలి. కౌలు రైతులను గుర్తించి అన్నదాత సుఖీభవ రూ.20వేలు పంట రుణాలు ఇవ్వాలి. అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి. అంగన్వాడి, ఆశా, మిడ్ డే మీల్, ఆర్పీ, సమగ్ర శిక్ష, నేషనల్ హెల్త్ తదితర స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. బిల్డింగ్, ముఠా, ఆటో, గిగ్ వర్కర్స్ మొదలగు అసంఘటిత రంగ కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ తో కూడిన సమగ్ర చట్టం చేయాలి. విద్యుత్ విత్తనాల సవరణ బిల్లులను రద్దు చేయాలి స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి. సిపిఎస్ రద్దు-పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. కనీస పెన్షన్ రూ.9 వేలు ఇవ్వాలి. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ టైం స్కేల్ తదితర ఉద్యోగుల్ని రెగ్యులరైజ్ చేయాలి.అదేవిధంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్నియధావిధిగాకొనసాగించాలని, భూములు లేని నిరుపేదలకు ప్రభుత్వ భూములు ఇవ్వాలని, ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవాలి అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయం కార్మిక సంఘం మండల అధ్యక్షులు సుదర్శన్ పద్మావతి హుస్సేన్ పీరా నతానియల్ ఎజ్రా లాజర్స్ స్వరూప కీర్తి రుతమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కేఓఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** స్థానిక కేఓఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో వార్షికోత్సవ వేడుకల రెండవ రోజు కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా, ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. విద్యార్థుల సందడి, సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడా పోటీలతో కళాశాల ప్రాంగణం కళకళలాడింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ట్రోవిజన్ టెక్నాలజీస్ అధిపతి నందన్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆధునిక సాంకేతిక రంగంలో నైపుణ్యాల ప్రాధాన్యతపై ఆయన విద్యార్థులకు సూచనలు చేశారు. కార్యక్రమానికిహాజరైనసనివారపు పద్మావతమ్మ , కళాశాల ఛైర్మన్ ఎస్. వెంకట శివ రెడ్డి , కరస్పాండెంట్ ఎస్. లిఖిత రెడ్డి , ప్రిన్సిపాల్ డా. బి. సిద్దేశ్వర రావు విద్యార్థులు చురుకుగా పాల్గొనడాన్ని అభినందించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. వార్షికోత్సవాల భాగంగా నిర్వహించిన క్రికెట్, వాలీబాల్, చెస్, షటిల్, షార్ట్ ఫిల్మ్, కోడ్–ఓ–వార్, సర్క్యూట్ డిజైన్ మరియు ట్రెజర్ హంట్ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శుక్రవారం నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆనందంగా గడిపారు.కార్యక్రమంలోకళాశాల విభాగాధి పతులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# బాల్యవివాహాలు చట్ట రిత్యా నేరం

– బాల్య వివాహాలు ప్రోత్సహించిన వారిపై చర్యలు – చాపాడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ ముంతాజ్ బేగం



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** బాల్య వివాహాలు చట్టరీత్యా నేలమని, బాల్య వివాహాలకు సకరించిన వారి పైన కూడా చర్యలు తప్పవని ఐసిడిఎస్ చాపాడు ప్రాజెక్టు సిడిపిఓ ముంతాజ్ బేగం పేర్కొన్నారు.బాల్య వివాహరహిత భారత్ 100 రోజుల అవగాహన కార్యక్రమం దువ్వూరు మండలం గుడిపాడు దువ్వూరు గ్రామాలలో శుక్రవారం బాల్యవివాహాల పైన కళా జాతర ప్రోగ్రాంను ప్రజలందరికీ అవగాహన కలిగేలా మహిళా శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర డైరెక్టర్ ఆదేశాల మేరకు, చాపాడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ ఎస్.ముంతాజ్ బేగం,సూపర్వైజర్స్ సౌజన్య , వరలక్ష్మి , కళావతి ఐసిపిఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో బాల్య వివాహాలు చేయడం వలన వ్యక్తిగతంగా కుటుంబం పరంగా చట్ట పరంగా ఆరోగ్యపరంగా ఎదురయ్యే సమస్యలు ఇబ్బందులతో పాటు ఇలాంటి పర్యావసాలు మరియు చిన్న వయసులోనే బాల్య వివాహాలు, జరగకుండా భ్రూణహత్యలు జరగకూడదని, ఆడపిల్లను చదివిద్దాం, ఆడపిల్లను కాపాడుదాం, బాల్య వివాహ నిరోధక చట్టం ప్రకారం ఆడపిల్లకు 18 సంవత్సరాలు, మగ పిల్లవాడికి 21 సంవత్సరాలు నిండకుండా వివాహం జరిపించడం నేరము, దీనిని ప్రోత్సహించిన తల్లిదండ్రులు,పెళ్లి పెద్దలు, పురోహితులు శిక్షార్హులు, బాల్య వివాహాలు జరగడం వలన చిన్న వయసులో గర్భం దాల్చడం రక్తహీనత ,పోషకాహార లోపం ,ప్రసవ సమయంలో మరణాలు, తక్కువ బరువుతో పిల్లలు పుట్టడం వంటి సమస్యలు వస్తాయని, ప్రదర్శన రూపంలో తెలియజేశారు. సి.డి.పి ఓ ముంతాజ్ బేగం మాట్లాడుతూ బాల్యవివాహాలు జరగడం చట్ట విరుద్ధమని, ఆడపిల్లను చదివించి వారిని ఉన్నత స్థానంలో ఉండేలా వారి భవిష్యత్తును కాపాడుకుందాం అని ప్రజలకు ఈ కళాజాత బృందం వారిచే గ్రామంలో ప్రజలందరికీ అవగాహన కార్యక్రమాలనునిర్వహించడం జరిగిందని తెలిపారు ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నాయని తెలిసినా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్1098కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్సూపర్వైజర్లు సౌజన్య, వరలక్ష్మి, కళావతి, బాలలపరిరక్షణ అధికారి బి ఆర్ సుభాష్ యాదవ్, జి.మహేష్, విజయ ,ప్రసన్న, గ్రామ పెద్దలు ,సర్పంచ్ దండు చెన్నరాయుడు, రాజుపాలెం మహబూబ్‌షరీఫ్,అంగన్వాడికార్యకర్తలు, ఏఎన్ఎం ఆశా వర్కర్లు గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు.

# బెంగళూరు సెంట్ జాన్స్ మెడికల్ కాలేజ్ వారి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థినిలకు రక్త పరీక్షలు



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలోని సురేంద్ర నగర్ పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలోని సురేంద్ర నగర్ నగర్ వార్డు సచివాలయం పరిధిలోని బద్వేల్ బాలుర ఉన్నత పాఠశాల నందు శుక్రవారం మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో సేంట్ జాన్స్ మెడికల్ కాలేజ్ మరియు హాస్పిటల్ బెంగళూరు ఆధ్వర్యంలో 14 నుంచి 45 సంవత్సరాలు వారికి రక్త పరీక్షలు చేయడమైనది ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వై. శ్రీని వాసులు మాట్లాడుతూ 14వయస్సు నుండి 45సంవత్సరాలబాలికలకు, స్త్రీలకు ఉచితంగాఇమోపిలియా,స్కిసెల్అనిమయి పై రక్తకణాలు అకృతి మొ రక్తపరీక్షలు బెంగుళూరు సెంట్ ఝూన్ సన్ వారి ఆధ్వర్యంలో ఉచితగా చేయబడును అన్ని తెలియ జేయడామైంది, ఈ కార్యక్రమం మెడికల్ ఆఫీసర్డాక్టర్ వై శ్రీనివాసులు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ బి. వెంగయ్యహెల్త్ అసిస్టెంట్ వి. జనార్ధనరావు పాఠశాలఇంచార్జి ఏ.రామయ్య టీచర్స్ మెడికల్ కాలేజ్ నుంచి వచ్చిన వైద్య సిబ్బంది ఏఎన్ఎంసి ఆశా కార్యకర్తలు పాల్గొనడం అయినది.

# మహాశివరాత్రి సందర్భంగా రేపు బండలాగుడు పోటీలు



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మండల పరిధిలోని ఈ కొత్తపల్లె గ్రామ పంచాయతీ లోని మొట్నూతలపల్లె గ్రామ సమీపంలో వెలసిన కోనగవేశ్వర స్వామి ఆలయ సన్నిధి నందు మహాశివరాత్రి పండగ సందర్భంగా 15వ తేదీన బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు కూడా నిర్వహించనున్నారు ఉదయం 9 గంటల నుండి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు అలాగే చిన్నపిల్లలచే సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బండలాగుడు పోటీల్లో మొదటి విజేతకు 30000 రెండవ విజేతకు 25000 మూడో విజేతకు 20000 నాలుగవ విజేతకు 15000 ఐదవ విజేతకు 10000 ఆరో విజేతకు 5000 బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుంది అన్నారు

# వాల్మీకిపురంలో మహాశివరాత్రి ఉత్సవాలకు ఘనమైన ఏర్పాట్లు

– సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు వెల్లడి



**వాల్మీకిపురం,మేజర్‌న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వాల్మీకిపురం పడమర పొలిమేర ధర్మపథంలోని శ్రీ కార్యసిద్ధి అభయాంజనేయ స్వామి దేవాలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సాలిగ్రామ తిరునారాయణ ధార్మిక సేవా ట్రస్ట్ సభ్యులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 15 ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు తృతీయ కాలాభిషేకంతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. అనంతరం నమక – చమక మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం వైభవంగా జరుగుతుందని,సకల దోష నివారణార్థం రుద్ర శాంతి హోమం నిర్వహించబడుతుందన్నారు.అలాగే శివపార్వతుల మహా కళ్యాణం భక్తుల సమక్షంలో ఘనంగా జరగనున్నదని,ఈ సేవలన్నింటికీ కలిపి ట్రస్ట్ వారు రూ.1516 రుసుమునునిర్ణయించినట్లుతెలిపారు.భక్తులుపెద్దసంఖ్యలో పాల్గొని శివానుగ్రహాన్నిపొందాలనినిర్వాహకులుకోరారు.మరిన్నివివరములకు 63015 65571,9985411591,8096103410నెంబర్లను సంప్రదించాలన్నారు.

# క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

■ వైద్య శిబిరానికి అధిక సంఖ్యలో హాజరైన ప్రజలు ■ క్యాన్సర్ వ్యాధి మొదటి దశలోనే గుర్తిస్తే నయమవుతుంది



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల లోని ప్రజలను చైతన్యవంతులను చేసి వారిని క్యాన్సర్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండేలా చేసేందుకే ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తు న్నారని క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, శ్రీ సిటీ రామచంద్రారెడ్డి పేరొ న్నారు. శుక్రవారం అన్నమయ్య జిల్లా రాయ చోటి నియోజకవర్గం లోని సంబేపల్లి మండలం మోటకట్లశివాలయంఆవరణంలో క్యాన్సర్ వ్యాధిపై స్విమ్స్ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించారు. టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో శ్రీ శివసాయి సర్వజన సంరక్షణ సమితి వ్యవస్థాపకులు పలవలి రామచంద్రారెడ్డి, పలవలి అమరనాథరెడ్డి ఆధ్వర్యంలో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ పొగాకు గుట్కా పాన్ మసాలా జర్దా మొదలైనవి నమలడం వల్ల ధూమపానం వలన క్యాన్సర్ వ్యాధి సంక్రమిస్తుంది అన్నారు. క్యాన్సర్ వ్యాధి అనేది మొదటి దశలోనే కనుక్కుంటే ప్రాణాంతకం అయినది కాదని మందుల ద్వారా నయం చేసుకోవచ్చన్నారు. క్యాన్సర్ వ్యాధిని మొదటి దశలో గుర్తించకపోతేనే ప్రాణాలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. ఈ వ్యాధి లక్ష మందిలో 6 మంది పురుషులు నలు గురు స్త్రీలు ఈ వ్యాధి బారిన పడుతున్నట్లు తెలిపారు. ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యలపై క్యాంపుకు హాజరైన ప్రజలకు అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు అధిక సంఖ్యలో విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్, నోడల్ఆఫీసర్లుడాక్టర్ టివిడి.ప్రత్యూష, డాక్టర్ ఎం.లలిత్పర్యవేక్షణలోవైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి హాజరైన ప్రజ లకు, సిబ్బందికిస్వర్గీయ పీవీ సుబ్బారెడ్డి, వాసు దేవమ్మల కుమారులు వెంకటనాధ రెడ్డి, రామ చంద్రారెడ్డి, అమర్నాథ్‌రెడ్డి,జగన్నాథరెడ్డిలుఅన్నదాన కార్యక్రమంఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సంబేపల్లి పిహెచ్సీ మెడికల్ ఆఫీసర్ ఎ.సూర్యనారాయణ రెడ్డి, దేవపట్ల పిహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చిరంజీవి రెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ వడ్డి వెంకట్రమణారెడ్డి, పలవలి జగన్నాథరెడ్డి, సర్పంచ్ రాధిక, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మావతి, రేడియాలజిస్ట్ డాక్టర్ నిఖిల, గైనకాలజిస్టు డాక్టర్ మౌనిక, పింక్ బస్ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, పిఆర్వో చంద్రమోహన్ పాల్గొన్నారు.



# విజయవంతంగా చల్లభసాయపల్లిలో ఎస్బిఐ'నేచర్' ఉచిత వైద్య శిబిరం

– 209 మందికి వైద్య పరీక్షలు, మందులు పంపిణీ



**దువ్వూరు,మేజర్‌న్యూస్** : దువ్వూరు మండలం టి. చల్లభసాయపల్లి గ్రామంలో నేచర్ స్వచ్ఛంద సంస్థ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ ( ఎస్బిఐఎఫ్) ఎస్.బి.ఐ. జనరల్ ఇన్సూరెన్స్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం భారీ ఉచిత స్పెషలైజ్డ్ హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ సంఘన లక్ష్మిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు ప్రజలకు వైద్య సలహాలు, పరీక్షలు నిర్వహించారు. గైనకాలజిస్ట్ డాక్టర్ రమ్య ప్రియ, కంటి వైద్య నిపుణులు డాక్టర్ కల్పన, చర్మ సంబంధిత వైద్యులు డాక్టర్ పూజితలతో పాటు ఎస్బీఐఎఫ్ డాక్టర్ ప్రభంజన్, దువ్వూరు పీహెచ్‌సీ డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ ఎస్. రోషిణి, అదనపు డీఎం హెచ్ఓ డాక్టర్ మల్లేసు వైద్య శిబిరంలో పాల్గొని రోగులకు అవసరమైన పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.నేచర్ డైరెక్టర్ ఎస్. వికాస్ ఈ సందర్భంగా నేచర్ సంస్థ డైరెక్టర్ ఎస్. వికాస్ మాట్లాడుతూ ఎస్‌బిఐ జనరల్ ఇన్సూరెన్స్ సహకారంతో జిల్లాలోని 20 గ్రామాల్లో ఆరోగ్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి నెల రెండుసార్లు గ్రామాలను సందర్శించి ఆరోగ్య అవగాహన, స్వచ్ఛభారత్ స్పెషలైజ్ క్యాంప్‌ల ద్వారా ప్రజల ఆరోగ్యం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐఎఫ్ విజిటర్స్ క్లిఫ్ ఇట్, జస్టిన్, నేచర్ సంస్థ ఎంఎంయూ టీం కోఆర్డినేటర్ కె. బంగారుబాబు, సిబ్బంది ఎస్. అనిష్ మహేశ్వరీ, దీప్తి, గౌస్, భాష, హేమంత్, ప్రసాద్ మరియు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బాలికా విద్యాలయాల్లో అత్యుత్తమ విద్యాబోధన జరగాలి

– సమగ్ర శిక్షా ఏపీసీ డాక్టర్ ఎన్.అనురాధ సూచనలు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాల ప్రిన్సిపాల్స్,మోడల్ స్కూళ్ల వార్డెన్లు వసతి గృహాల్లోని బాలికలకు ఉత్తమ విద్యను అందించడంతోపాటు తల్లిలా ప్రేమాభిమానాలు చూపాలని జిల్లా సమగ్ర శిక్షా ఏపీసీ డాక్టర్ నున్నా అనురాధ సూచించారు.దేశవ్యాప్త శిక్షణలో భాగంగా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్ (ఎన్ఐఈపీఏ) సహకారంతో అన్నమయ్య, కడప,సత్యసాయి, అనంతపురం మరియు కర్నూలు జిల్లాలకు చెందిన 75 మంది కేజీబీవీ ప్రత్యేకాధికారులకు సాధికారత కల్పించే లక్ష్యంతో స్థానిక గ్రీన్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్‌లో గత ఐదురోజులుగా నిర్వహించిన శిక్షణా కార్యక్రమం ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా ఏపీసీ డాక్టర్ అనురాధ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికా విద్య ముఖ్యంగా అణగారిన మరియు వెనుకబడిన వర్గాల అభివృద్ధికి తోడ్పడటంలో కేజీబీవీ ఒక పరివర్తనాత్మక పథకమని తెలిపారు.ఈ పథకంలో ప్రత్యేకాధికారులు నాయకులుగా, సంరక్షకులుగా, మార్గదర్శకులుగా మరియు సమర్థ నిర్వాహకులుగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. వారి పాత్ర విద్యాలయాల సమర్థ నిర్వహణకు, విద్యార్థినుల సమగ్ర అభివృద్ధికి ఎంతో కీలకమని పేర్కొన్నారు.ప్రత్యేకాధికారుల సాధికారతతో పాఠశాలలకు మరింత వన్నె వస్తుందనే ఉద్దేశంతోనే కేజీబీవీ ప్రిన్సిపాల్స్,మోడల్ స్కూల్ వార్డెన్లకు ఈ ఐదు రోజుల శిక్షణా సమావేశాలు నిర్వహించామని తెలిపారు.శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో సమర్థవంతంగా అమలు చేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలమని పేర్కొన్నారు.ఈ శిక్షణా కార్యక్రమంలో బాలికా విద్య ప్రాముఖ్యత,



ప్రత్యేకాధికారుల బాధ్యతలు,ఆర్థిక నిర్వహణ ,నిధుల వినియోగం,ఐసీటీ వినియోగం, ఆరోగ్యం, పరిశుభ్రత,భద్రత, రక్షణ,సామాజిక–భావోద్వేగ అభివృద్ధి,జెండర్ అవగాహన మరియు సమాజ భాగస్వామ్యం వంటి అంశాలపై విస్తృత అవగాహన కల్పించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిసీడీఓలు సుమతి,రూత్ ఆరోగ్య మేరీ,రేవతి, సీఎంఓ కరుణాకర్,రీసోర్స్ పర్సన్లు ఉషా మాధురి,పద్మజ,జులేఖా,మాధవి లత,నాగజ్యోతి, భార్గవి,కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.ఐదు జిల్లాల నుంచి కేజీబీవీ ప్రిన్సిపాళ్లు మరియు మోడల్ స్కూళ్ల వార్డెన్లు హాజరయ్యారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు, వ్యసనాలకు దూరంగా ఉండాలి

– అభయ ఫౌండేషన్ సర్టిఫైడ్ ట్రైనర్ డాక్టర్ స్వాతి చక్రపాణి.



**కలికిరి మేజర్‌న్యూస్:** కలికిరి ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాల నందు అభయ భవిత పది సూత్రాలతో పాటు, మత్తుపదార్థాల గురించి, చెడు వ్యసనాలపై అవగాహన కల్పించారు. భావితరాలకు ఉత్తమ భారత పౌరులుగా విద్యార్థి దశ నుంచి క్రమశిక్షణతో, మంచి అలవాట్లతో రావాలని, స్వీయ రక్షణ, సామాజిక భద్రతను కలిగి ఉండాలని, ఆపద వాటిల్లినప్పుడు ఎలా జాగ్రత్తలు తీసుకోవాలి, మనల్ని మనం ఎలా పరిరక్షించుకోవాలి అని ప్రాక్టికల్స్ ద్వారా అభయ భవిత ఫౌండేషన్ సర్టిఫైడ్ ట్రైనర్ డాక్టర్ స్వాతి చక్రపాణి 45 నిమిషాల పాటు విద్యార్థులకు తెలియజేశారు. ఈసందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ డాక్టర్ వి జి ఎన్ రాజు మాట్లాడుతూ, అభయ ఫౌండేషన్ ద్వారా ఈ అభయ – భవిత లాంటి అవగాహణ కార్యక్రమాలు నేటి యువతకు, విద్యార్థి దశ నుంచే తెలియజేయడం వలన ఎంతోమంది విద్యార్థినీ విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దవచ్చని, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇంత మంచి కార్యక్రమాలు చేస్తున్న అభయ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు, పాల్గొన్నారు.

# ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోండి



**పులివెందుల మేజర్‌న్యూస్:** ఆధార్ కార్డుతో ప్రజలు అనేక రకాలైన ప్రభుత్వ పథకాలు పొందేందుకు ఆధార్ కార్డులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మునికుమార్ తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉత్తర్వుల ప్రకారం ఆధార్ స్పెషల్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు 16 2 2026 నుండి 22 2 2026 వరకు పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని నిర్దేశించిన విద్యాసంస్థల నందు ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు 16 నుంచి 18 తేది వరకు న్యూ వికాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కదిరి రోడ్డు నందు. 19వ తేదీ నుండి 20వ తేదీ వరకు చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ ముద్దనూరు రోడ్డు నందు ఆధార్ కేంద్రం కేంద్రాలు నిర్వహిస్తున్నామన్నారు ఈ ఆధార్ నమోదు కేంద్రాల నందు ఆధార్ సంబంధిత సేవలను విద్యార్థులు వినియోగించుకోవాల్సిందిగా కోరుచున్నామన్నారు

# మెడికల్ కౌన్సిల్ ఎన్నికపై పలు సందేహాలు

వైసిపి స్టేట్ డాక్టర్స్ వింగ్ సెక్రటరీ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఎన్నికలపై పలువురు డాక్టర్లు సందేహం వ్యక్తం చేస్తున్నారని వైసిపి స్టేట్ డాక్టర్స్ వింగ్ సెక్రటరీ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. సాధారణంగా 20 నుండి 30 శాతం మాత్రమే ఓటింగ్ జరుగుతుంది ఈ సారి 95% ఓటింగ్ జరగడం నమ్మశక్యంగా లేదు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఎన్నికలో గెలిచినా మొదటి అభ్యర్థికి 20 % లోపు ఓట్లు వచ్చాయి. సాయంత్రం 5 గంటలకు ముగించవలసిన పోలింగ్ ని రాత్రి 8 గంటల పొడిగించావాల్సిన అవసరం ఏముందని పలువురి సందేహం. వెబ్సైట్‌లో వన్ ఓటర్ వన్ మొబైల్ వన్ ఐపి అని స్పష్టంగా పేర్కొన్నప్పటికి చివరి మూడు గంటలలో ఒక ఐపి అడ్రస్ నుండి వందల సంఖ్యలో ఓట్లు వెళ్లాయి. మెడికల్ సర్కిల్‌లో సీనియర్స్‌కి కూడా పెద్దగా పరిచయం లేని హౌస్ సర్జన్ పూర్తి చేసి మొదటి ఇయర్ అయిన అభ్యర్థులుకి 10000 కి పైన ఓట్లు రావడం ఆశ్చర్యం. విజయవాడ, గుంటూరు, వైజాగ్ కు సంబంధించిన డాక్టర్లు తమ ఓట్లు వారే వెయ్యలేదని చెప్తుంటే భారీ ఓటింగ్ ఎలా నమోదు అయ్యింది ఇన్ని అవకతవకలు, సాంకేతిక ఇబ్బందులు, అనుమానాల మధ్య జరిగిన ఎన్నికల పట్ల అభ్యర్థులు, ఓటర్లు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తుందని ఆయన అన్నారు.

# సచివాలయాల మార్పు శోచనీయం

– వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిసార్ బాషా

**వేంపల్లె మేజర్‌న్యూస్:** గ్రామ, వార్డు సచివాలయాల పేర్లను మార్పు చేస్తూ టిడిపి కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం శోచనీయం అని వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిసార్ బాషా అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత వైసిపి హయాంలో మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి గ్రామ స్వరాజ్య పాలనను అందించే దిశగా గ్రామ, వార్డు సచివాలయాల ఏర్పాటును శ్రీకారం చుట్టారన్నారు. దీంతో మండల స్థాయి పరిపాలనను గ్రామ స్థాయికి చేరువ చేశారన్నారు. గతంలో సంక్షేమ పథకాలు, ఆయా సమస్యలపై మండల కేంద్రం చూట్టు ప్రజలు తిరిగేవారని, వీటిని మార్పు చేస్తూ మాజీ సిఎం ప్రజల వద్దకు పాలన అందించే లా సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. కానీ అధికారంలో ఉన్న టిడిపి కూటమి ప్రభుత్వం వీటిని నీరుగార్చారని ఆరోపించారు. గ్రామ, వార్డు సచివాలయాల స్థానంలో కొత్తగా స్వర్ణగ్రామం, వార్డుగ్రామం గా పేరు మార్చడం ఎంత వరకు సమంజసం కాదన్నారు. కేవలం గత వైసిపి ప్రభుత్వం తెచ్చిన క్రిడిట్ ని జీర్ణించుకో లేక ఆ పేర్లు మార్పు చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. పేర్లును మార్చినంత సులువుగా ప్రజల గుండెల్లో నుంచి ఆ ముద్ర తొలగించలేరని, ఆ వ్యవస్థని తెచ్చిన ఘనత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. కేవలం రాజకీయ కక్ష్య సాధింపుతప్ప,ప్రజలకుపథకాలను అమలు చేయడంలో టిడిపి కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం



చెందిందనిప్రజల్లోనాటుకుపోయిందన్నారు. ఇప్పటికైనా పేర్ల మార్పు కార్యక్రమాలను పక్కన పెట్టి ప్రజలకుఇచ్చినహామీలనుపూర్తిగా అమలు చేయాలనిటిడిపి కూటమి ప్రభుత్వానికి హితవు పలికారు.

# అద్దాల షాప్‌లో చోరీ 30 వేలు ఆస్తి నష్టం

**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని కడప రోడ్డులో చందమామ డాబా సమీపంలో ఉన్న అద్దాల షాపు లో శుక్రవారం అర్ధరాత్రి ఒంటిగంట ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. జీవనోపాధి కోసం శ్రీకాకుళం జిల్లా కొవ్వాడ గ్రామానికి చెందిన పాపారావు గత 15 సంవత్సరాల క్రితం పులివెందులకు వచ్చి అద్దాలు టోపీలు హెల్మెట్లు అమ్ముకుంటూ జీవనం గడుపుతున్నాడు. అద్దాలు టోపీలు అమ్మిన వచ్చిన డబ్బులతో తమ పిల్లలు చదివించుకుంటూ ఇక్కడే స్థిరపడ్డాడు. నేపథ్యంలో శుక్రవారం అర్ధరాత్రి ఒంటిగంట ప్రాంతంలో ఐదు మంది యువకులు ఆటోలో వచ్చి కడప రోడ్డులో ఉన్న అద్దాల షాపులు పగలగొట్టి అందులోని టోపీ ఇల్లు అద్దాలు హెల్మెట్లు అపహరించి తీసుకెళ్లారు. వాటి విలువ సుమారు 30000 రూపాయలు ఉంటుందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. అద్దాల షాపు పగలగొట్టు ఉండగా పక్కనే ఉన్న కళ్యాణమండపం సిబ్బంది కేకలు వేసి అరవడంతో ఆటోలు వచ్చిన యువకులు షాపులో ఉన్న అద్దాలు టోపీలు హెల్మెట్లు తీసుకొని పారిపోయారు. దీంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఆగని చోరీలు... పులివెందుల పట్టణంలో ఏదోఒకప్రాంతంలోచోరీలుజరుగుతూనే ఉన్నాయి. పట్టణంలోని మారుతి హాల్ ఎస్బిఐ కాలనీ నగరిగుట్ట ప్రాంతాలలో గత మూడు రోజుల నుంచి వరుసగా ద్విచక్ర వాహనాలు చోరీకి గురి అవుతూనే ఉన్నాయి బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేస్తూనే ఉన్నారు. శుక్రవారం కూడా కడప రోడ్డులోని ఒక అద్దాలు షాపులో కొంత మంది యువకులు ఆటోల్లో వచ్చి షాపులోని అద్దాలు హెల్మెట్లు టోపీలు అపహరించి తీసుకెళ్లడం జరిగింది ఇలా పట్టణంలో ఏదో ఒకచోట చోరీలు జరుగుతూనే ఉన్నాయని పట్టణ ప్రజలు భయాందోళన చెందుతున్నారు ఎప్పుడు ఏ నిమిషంలో ఏ ప్రాంతంలో చోరీ జరుగుతుందో అని ఆందోళన చెందుతున్నారు. వరుసగా చోరీలు జరుగుతున్న సంబంధిత పోలీస్ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు తప్ప ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు దొంగలను పట్టుకోవడంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతే కాక శ్రీరామ హాల్ రోడ్డులో రోడ్లపై ఉన్న కారు అద్దాలు కూడా పగలగొడుతూ కొంతమంది యువకులు వికృత చేష్టలు చేస్తున్నారని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . ఇప్పటికైనా సంబంధిత పోలీస్ అధికారులు రాత్రి సమయంలో గస్తీ నిర్వహించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు

## రాష్ట్రంలో ఇప్పుడు జరిగే అసెంబ్లీ సమావేశాలలో దళితులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్:**
ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటుతున్న ఇంతవరకు దళితులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని రాష్ట్ర మాల మహానాడు నేషనల్ ప్రెసిడెంట్ రామోజీ ఇమ్మాని యేల్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఎస్సీ ఎస్టీ సబ్సిడీ రుణాలు గతంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళితునికి ఐదు ఎకరాలు సాగుభూమి థాంక్యూ సీఎం అనే స్కీం ద్వారా ఇన్నోవాలు అగ్రికల్చర్ లో ఎస్సీ ఎస్టీలకు ట్రాక్టర్లు ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్లో 25% ఫ్రీ సీట్లు ఇవన్నీ రాజ్యాంగం ద్వారా ఇంకా అనేకమైనటువంటి స్కీములు మాకు రావలసి ఉన్నది అయితే ప్రభుత్వాలు మమ్ములను మభ్యపెట్టి మా ఓట్లు దండుకొని ఇంతవరకు స్కీములో అమలు చేయకపోవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. ఇప్పుడైనా ఈ అసెంబ్లీ సమావేశాలలో మాకు రావాల్సిన రాజ్యాంగం ద్వారా సంక్రమించినటువంటి ఎస్సీ ఎస్టీ స్కీములన్ని తక్షణమే అసెంబ్లీలో ప్రవేశపెట్టి



అమలు చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఎన్నికల కంటే ముందుఎస్సీ ఎస్టీలకు ఏవైతే వాగ్దానాలు చేసినాడు అవన్నీ ఈ అసెంబ్లీ సమావేశాలలో అమ్మలు చేయవలసిందిగా కోరుచున్నాము ఇవే కాకుండా ప్రతి దళిత నిరుపేద కుటుంబానికి మూడు సెంట్లు స్థలము గృహము మంజూరు చేయవలసిందిగా కోరుచున్నాము ఇదే కాకుండా ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు వెంటనే పూర్తి చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నాం. అంతేకాకుండా దళితుల భూములు అగ్రకులాలు వారు ఆక్రమించుకున్న వాటి పై కొత్త చట్టం తెచ్చి పార్టీలకతీతంగా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళిత బడుగు బలహీన వర్గాలకు అందుతున్న విద్య వైద్యం పై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టి ప్రభుత్వ విద్యను పేదలకు అందే విధంగా చర్యలు తీసుకోవాలి ప్రభుత్వ హాస్పిటల్లో మంచి డాక్టర్లు నియమించి హాస్పిటల్ లో మౌలిక వసతులు మెరుగుపరిచి పేదలకు మెరుగైన వైద్యం అందించాలని కోరుచున్నాము అని ఎస్ఎస్సి అట్రాసిటీ కేసులపై నీరు కారుస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి రాష్ట్రంలో దళితులపై మానసిక దాడులు భౌతిక దాడులు గృహాలు ద్వంసం పై వెంటనే ఒక కమిటీ వేసి బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలి రాష్ట్రంలో ప్రభుత్వ మంజూరు చేసిన గృహాలు కు అనుబంధాలు ఇవ్వకుండా రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు ఇంతవరకు ఎక్కడ అనుబంధం సర్టిఫికెట్ ఇవ్వడం లేదుగృహాలమంజూరైనప్పుడువెంటనే అనుబంధాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సంగటి పుల్లయ్య రాష్ట్ర అధ్యక్షుడు తాళ్లపాక వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య స్వచ్ఛంధ సంస్థలో బెల్లె రూపేష్ పుట్టినరోజు వేడుకలు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ప్రముఖ డెంటల్ వైద్యులు బెల్లె రెడ్డి ప్రసాద్ కుమారుడు బెల్లె రూపేష్ 14వ పుట్టినరోజు సందర్భంగా చైతన్య స్వచ్చంద సేవా సంస్థను బెల్లె రెడ్డి ప్రసాద్ కుటుంబసభ్యులు సందర్శించారు. ఈ కార్యక్రమం మేనేజింగ్ డైరెక్టర్ ఏ.కృష్ణచరణ్ అధ్యక్షతన వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.పి.ఆనందన్ ఆధ్వర్యంలో బెల్లె హారతి రెడ్డి ప్రసాద్ వారి కుటుంబ సభ్యులు, చిన్నారుల మధ్యలో కేక్ కట్ చేసి పంచిపెట్టడం మరియు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లె రెడ్డి ప్రసాద్ చైతన్య చిన్నారుల సమక్షంలో తన కుమారుడి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. చైతన్య సంస్థ నిస్వార్ధమైన సేవలను ఆయన కొనియాడారు. భవిష్యత్తులో ఈ సంస్థకు తనవంతు సహాయ,సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.పి .ఆనందన్ మేనేజింగ్ డైరెక్టర్ ఏ.కృష్ణచరణ్ బెల్లె రెడ్డి ప్రసాద్



దంపతులకు శాలువతో సత్కరించి పూలమొక్కను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైతన్య స్వచ్ఛంధ సేవా సంస్థ చిన్నారులు,ఆనంద వృద్ధాశ్రమం పెద్దలు పాల్గొన్నారు.

# సంయుక్త కార్యదర్శిగా నాగేంద్ర



**పులివెందుల మేజర్‌న్యూస్:** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ కడప జిల్లా సంయుక్త కార్యదర్శిగా పెద్దపోతుల నాగేంద్ర ప్రసాద్ ను నియమించారు., ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో జిల్లా సంయుక్త కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎంపిక చేసినందుకు నేషనల్ చైర్మన్ ముదిరాజ్ స్రవంతి వెంకటేష్ జిల్లా కార్యదర్శి కోతిరెడ్డి రాఘవరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు.

# శ్రీకృష్ణ దేవరాయ సేవారత్న జాతీయ పురస్కారాన్నికి ఎంపిక



**కలసపాడు మేజర్‌న్యూస్ :** రాయల భువన విజయం సాహిత్య వేదిక, శ్రీకృష్ణ దేవరాయ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో వివిధ రంగాలలో విశేష కృషి చేసిన వారికి ప్రతిష్టాత్మకంగా ప్రదానం చేయబడుచున్న " శ్రీకృష్ణ దేవరాయ సేవా రత్న జాతీయ పురస్కారం -2026" కు వివేకానంద ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డిని సేవా రంగంలో ఎంపిక చేసినట్లు సాహిత్య వేదిక అధ్యక్షులు బొల్లు రామ్మోహన్ తెలిపారు. గత 15 సంవత్సరాలుగా సమాజ సేవే పరమావధిగా, నిర్విరామంగా ఎన్నో సామాజిక సేవలు చేస్తుండడం వల్ల రామకృష్ణారెడ్డిని ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు ఆయన పేర్కొన్నారు. బ్రహ్మంగారి మఠం నందుగల తోటపల్లె గ్రామంలోని శ్రీ అచలానంద స్వామి ఆశ్రమంలో " శ్రీకృష్ణదేవరాయల జయంతిని పురస్కరించుకొని ఈ నెల 16 వ తేదీ సోమవారం రోజున ఈ పురస్కారాన్ని రామకృష్ణారెడ్డి ప్రదానం చేస్తామన్నారు. సమాజ సేవకుడిగా గుర్తింపు లభించి జాతీయ పురస్కారాన్ని ఎంపిక కావడం పట్ల వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆత్మీయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మల్లయ్యకొండకు ప్రతేకంగా 37 బస్ సర్వీసులు..



డిఎం రమణారెడ్డి..

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :**
తంబళ్లపల్లెకు సమీపంలోని మల్లయ్య కొండ మహాశివరాత్రి ఉత్సవాలకు కొండ కింద నుండి కొండ పైకి ప్రతేకంగా 37 సప్తగిరి ఎక్స్ప్రెస్ బస్ సర్వీసులు నడుపుతున్నట్లు మదనపల్లి వన్ డిపో మేనేజర్ రమణారెడ్డి విలేకరులకు తెలిపారు. 15వ తేదీన శ్రీ శక్తి యధా విధిగా కొనసాగుతుందని మదనపల్లి నుండి తంబళ్లపల్లె కొండ కిందికి 20 సర్వీసులు, తంబళ్లపల్లె బస్టాండు నుండి కొండ కిందికి ఆరు సర్వీసులు, బీ కొత్తకోట నుండి 3 సర్వీసులు, ములకలచెరువు నుండి రెండు సర్వీసులు,పెద్ద మండలం నుండి తంబళ్లపల్లెకు మూడు సర్వీసులు తిరుగుతాయన్నారు. శ్రీ శక్తి మహిళల ఉచిత ప్రయాణం కొనసాగుతుందని ప్రయాణికులు ఆర్టీసీ సర్వీసులకు సహకరించాలని ఓ ప్రకటనలో కోరారు. ఆయన వెంట ఆర్టీసీ సిబ్బంది బాబ్జి తదితరులు ఉన్నారు.

## బ్రహ్మంగారి మఠాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి

**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారిమఠం పుణ్యక్షేత్రంగానే కాకుండా పర్యాటకకేంద్రంగానూఅభివృద్ధి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ కోరారు. శుక్రవారం బ్రహ్మంగారిమఠంలోని సుందరయ్య భవన్లో పార్టీ మండల కమిటీ సమావేశంలో కార్యవర్గ సభ్యులు శివకుమార్ అన్వేష్ తో కలిసి ఆయన మాట్లాడారు. కులం గోడలు పోల్చిన యోగి కాలం మార్పు మార్పులుచూపిన జ్ఞాని నడయాడిన ఈ క్షేత్రాన్ని అభివృద్ధి చేయడంలో రాజకీయనాయకులుపోటీలుపడిఅభివృద్ధి చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ప్రస్తుత ఎమ్మెల్యే అభివృద్ధి కోసం ప్రయత్నిస్తున్నట్లు పత్రికల్లో చూస్తున్నామని అవి ఆచరణలో కళ్ళ ముందు కనిపించాలని అందుకు సాధ్యమంత త్వరగా అభివృద్ధికి బాటలు వేయాలని అందులో తమ ముద్ర కనిపించాలని ఆయన కోరారు ఈ సమావేశంలో మండల కార్యదర్శి సునీల్ కుమార్ అజయ్ కుమార్ రవణమ్మ వెంకటేష్ తదితరులు ఉన్నారు





## ఒత్తిడిని జయించి అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

**- కూటమి నాయకులు బండి వెంకటేశ్వర్లు,కుక్కల ప్రసాద్**

**- ఆదర్శ పాఠశాల విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ**

బి.కొత్తకోట,మేజర్ న్యూస్: ఆదర్శ పాఠశాల విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్స్,పెన్స్ జనసేన పార్టీ జిల్లా జాయింట్ సెక్రెటరీ బండి వెంకటేశ్వర్లు (చెక్కిలాల బాబు),టిడిపి నాయకులు కో- ఆప్షన్ సభ్యులు కుక్కల ప్రసాద్ వారి ఆర్థిక సహాయంతో స్కూల్ చైర్మన్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు జిల్లా మోడల్ స్కూల్ చైర్మన్ జి.వెంకటరమణ,జాయింట్ సెక్రెటరీ షాకీర్ బాషా,అర్జున్ ప్రసాద్ రాయల్ పాల్గొన్నారు.ఇందులో భాగంగా బండి వెంకటేశ్వర,కుక్కల ప్రసాద్‌స్కూల్ ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు సన్మానించారు. విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో చదవాలని,ఒత్తిడిని అధిగమిస్తే పరీక్షలలో అద్భుత ఫలితాలు సాధించవచ్చునని సూచించారు. తల్లిదండ్రులు సూచనలు పాటించి,ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను అవగాహన చేసుకుని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కోరారు. పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించడం ద్వారా ఆదర్శ పాఠశాలకు , మండలానికి మంచి పేరు తీసుకురావాన్నారు.

## మహాశివరాత్రికి కనుగొండరాయ ఆలయం ముస్తాబు



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలం, కదిరినాయనికోట గ్రామ పంచాయతీలో వెలసిన శ్రీ కనకొండరాయ స్వామి దేవాలయాన్ని మహాశివరాత్రి పండుగ సందర్భంగా దేవాలయా న్ని అన్ని అంగులతో ముస్తాబు చేస్తున్నారు. 15వ తేదీ ఆదివారం మహాశివ రాత్రి సందర్భంగా స్వామివారికి ఉదయం ప్రత్యేక అభిషేకం, గోపూజ ఆంజనేయ స్వామి ఆకు పూజ మెట్ల పూజ అలంకరణ తీర్థ ప్రసాద వినియోగం కార్యక్రమాలతో బాటు రాత్రి 10 గంటలకు శ్రీమతి శివకుమారి భాగవతారని చే హరికథా కాలక్షేపం నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కీర్తిశేషులు డాక్టర్ కళ్యాణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం నుండి సాయంకాలం వరకు దేవాలయానికి వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ట్రస్టు నిర్వాహకులు కోనంగి శ్రీనివాసులు తెలిపారు. స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేస్తున్నట్లు తెలిపారు.

## ఆర్టీసీ డ్రైవర్ గా విధుల్లో ఉంటూ నిద్రలోనే మృతి..



పెద్దతిప్ప సముద్రం, మేజర్ న్యూస్ : ఆర్టీసీ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తూ రాత్రి సమయంలో ఆర్టీసీ బస్సులో నిద్రిస్తూ మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది.వివరాలు ఎలా ఉన్నాయి. మదనపల్లి నుంచి ఆర్టీసీ సర్వీస్ పిటిఎం నైట్ హాల్ట్ ఉంది. ఈ క్రమంలో గురువారం నైట్ హాల్ సర్వీస్ మదనపల్లి నుంచి పిటీయం కు రాత్రి 10 గంటల 30 నిమిషాలకు చేరింది. ఆ బస్సు ఆర్టీసీ డ్రైవరు షామీర్ భాష (53) నిద్రలోని మృతి చెందాడు. ప్రతిరోజు లాగానే ఉదయం 4-30 గంటలకు పిటీయం నుంచి ఈ బస్సు బయలుదేరుతుంది ఆ బస్సు కండక్టర్ ప్రయాణికులు డ్రైవర్ ను లేపడంతో అప్పటికే మృతి చెందినట్లు తెలిసింది. మృతి చెందిన ఆర్టీసీ డ్రైవర్ షామీర్ భాష పుంగనూరు వద్ద ఈడిగిపల్లి చెందినవాడు.ఈ విషయాన్ని మృతుడి బంధువులకు తెలియజేశారు.ఆర్టీసీ బస్సులో రాత్రిలోనే ఒక్కసారిగా నిద్రలో మరణించడం పట్ల గురువారం ఈ బస్సులో ప్రయాణించిన ప్రయాణికులు ఆవేదన వ్యక్తం.చేశారు.

# నులిపురుగుల నివారణతోనే ఆరోగ్యవంతమైన బాల్యం

**- డాక్టర్ మనోజ్ చంద్ర**




పుల్లంపేట, మేజర్ న్యూస్: పుల్లంపేట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మనోజ్ చంద్ర మాట్లాడుతూ, పుల్లంపేట మండలంలో 6,536 మంది పిల్లలు ఉన్నారని, ఈ నెల 17వ తేదీన అన్ని గ్రామాలలో నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. వివిధ కారణాల వల్ల ఆ రోజు మిగిలిపోయిన పిల్లలకు ఈ నెల 24న మళ్లీ కార్యక్రమం నిర్వహించి వంద శాతం పూర్తి చేస్తామని ఆయన వెల్లడించారు.

1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లల్లో ఎక్కువగా కనిపించే నులిపురుగుల సమస్యను నివారించడం, వారి శారీరక-మానసిక అభివృద్ధిని మెరుగుపరచడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని డాక్టర్ తెలిపారు. నులిపురుగుల వల్ల శరీరంలో పోషకాహార లోపం, రక్తహీనత, బలహీనత, చదువుపై ఆసక్తి తగ్గడం వంటి సమస్యలు వస్తాయని, సరైన పరిశుభ్రత లోపించడం, చేతులు కడుక్కోకపోవడం, కలుషిత ఆహారం తినడం వల్ల ఈ సమస్య ఎక్కువగా వస్తుందని ఆయన వివరించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీడీవో జయశ్రీ మాట్లాడుతూ, చిన్నపిల్లలలో ఈ సమస్య ఎక్కువగా ఉందని, అల్బెండజోల్ 400 మి.గ్రా. మందు వేసుకోవడం వల్ల ఆరోగ్యం మెరుగవుతుందని, అనారోగ్యం బారిన పడకుండా కాపాడవచ్చని అన్నారు. ఏఎన్ఎంలు, ఎంఎల్హెచ్పీలు, ఆరోగ్య సిబ్బంది అందరూ కలిసి పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు ఇవ్వాలని, వాటి ప్రాముఖ్యతను వివరించాలని, పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. శుభ్రమైన నీరు తాగడం, భోజనానికి ముందు మరియు తరువాత చేతులు కడుక్కోవడం వంటి మంచి అలవాట్లను ప్రోత్సహించాలని ఆమె తెలియజేశారు.

ఎంఈఓ నాగా తిరుమలరావు మాట్లాడుతూ, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది కలిసి పిల్లల ఆరోగ్యంపై దృష్టి పెట్టడం వలన ఈ కార్యక్రమం విజయవంతమవుతుందని అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ద్వారా పిల్లల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, భవిష్యత్తు తరాల ఆరోగ్యవంతమైన అభివృద్ధికి మార్గం సుగమం అవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఎంఎల్హెచ్పీలు, హెల్త్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సచివాల వ్యవస్థను నీరుగార్చడమే చంద్రబాబు లక్ష్యం

**మాజీ ప్రభుత్వ సలహాదారులు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి**



పోరుమామిళ్ల మేజర్ న్యూస్. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని ప్రజల ముందుకు తెచ్చిన ఏకైక నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని,మరి ఇప్పుడు ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామ సచివాల వ్యవస్థను నీరుగార్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మరో అడుగు ముందుకేసి గ్రామ సచివాలయాన్ని స్వర్ణ గ్రామఅని, వార్డు సచివాలయాన్ని స్వర్ణ వార్డుగా పేర్లను మార్చడం బాధాకరమని మాజీ ప్రభుత్వ పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో సచివాలయ వ్యవస్థ ప్రజలకు అన్ని విధాల పరిపాలన అందుబాటులో ఉండేదని,11 నుంచి 13 రకాల డిపార్ట్మెంట్లను సచివాల వ్యవస్థలోనే ఉద్యోగులను నియమిస్తూ ఒకేసారి ఒకే నోటిఫికేషన్ ద్వారా దాదాపు ఒక లక్ష 40 వేల నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, రెండు లక్షల 50 వేల వాలంటీర్లను ఒకేసారి నియమించడం దేశ చరిత్రలోనే ఒక సువర్ణ అధ్యాయమని ఆ ఘనత కేవలం జగన్మోహన్ రెడ్డికే చెందుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ వెలవెల పోతున్నదని, సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగస్తులను తగ్గించి ఇతర డిపార్టుమెంటులకు పంపడం ఎంతవరకు సమంజసం అన్నారు. ప్రస్తుతం రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ సెంటర్లు,డిజిటల్ లైబ్రరీలు, పాల కేంద్రాలు ప్రస్తుతం కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. సచివాలయంలోనే భూముల రిజిస్ట్రేషన్లు,బస్సు,రైలు, విమాన టికెట్లు అన్నీ కూడా గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారానే జరిగేవని,కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# 108 ఉద్యోగులకు జీతాలు పెంచిన కూటమి ప్రభుత్వం..




లింగాల మేజర్ న్యూస్: ఏపీ 108 అంబులెన్స్ సర్వీసులో ఈఎంటీలు (జుమీలు) మరియు పైలెట్లుగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం ఇప్పటికే ఉన్న జీతానికి అదనంగా ప్రతి ఉద్యోగికి నెలకు రూ.2,000 వేతన పెంపును మంజూరు చేసింది. అలాగే 5 సంవత్సరాలు, 10 సంవత్సరాల సేవ పూర్తిచేసుకున్న ఉద్యోగులకు ఆటోమేటిక్ స్లాబ్ అప్‌గ్రేడేషన్ అమలు చేయాలని నిర్ణయించడం ద్వారా వారికి మరింత ఆర్థిక భరోసా కల్పించింది. ఈ నిర్ణయాన్ని రాష్ట్రవ్యాప్తంగా 108 అంబులెన్స్ సిబ్బంది హర్షంతో స్వాగతించారు. ఈ నెల నుంచే స్లాబ్ అప్‌గ్రేడ్ చేసిన జీతాలు అందుబాటులోకి రావడంతో ఈఎంటీలు, పైలెట్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ 108 సర్వీసులో ఏకైక సంఘమైన ఏపీ 108 సర్వీసెస్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ (హెచ్-138, సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో “థాంక్స్ యు సీఎం సార్” మరియు “థాంక్స్ యు భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్” అనే పాంప్లెట్లను విధులు నిర్వహిస్తున్న అంబులెన్స్ వాహనాల ముందు ప్రదర్శిస్తూ ప్రభుత్వం మరియు సంస్థకు ఉద్యోగులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించి ప్రభుత్వం మరియు భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు మంచి పేరు తీసుకువస్తామని తెలిపారు.



## విశ్వం సీబీఎస్ఈ పాఠశాలలో ఘనంగా సైన్స్ ఎక్స్‌పో

### – ఆకట్టుకున్న విద్యార్థుల విజ్ఞాన ప్రదర్శనలు

**కురబలకోట,మేజర్ న్యూస్ :** విశ్వం సీబీఎస్ఈ పాఠశాల శుక్రవారం సృజనాత్మకత మరియు ఆవిష్కరణల కేంద్రంగా మారింది.2025-26 విద్యా సంవత్సరానికిగాను వార్షిక సైన్స్ ఎక్స్‌పోను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు.ప్రాథమిక స్థాయి నుండి సీనియర్ సెకండరీ వరకు విద్యార్థులు తమ సృజనాత్మక ప్రతిభను మరియు శాస్త్రీయ దృక్పథాన్ని ప్రదర్శించారు.ఈ ఎక్స్‌పోను డాక్టర్ జే.రోజ్లిన్ ప్రియ,వైస్ ప్రిన్సిపల్ జీవన్,అకాడమిక్ అడ్వైజర్ కాశయ్య ప్రారంభించారు.విద్యార్థులకు ప్రాయోగిక విద్యను అందించడంలో పాఠశాల చూపుతున్న కట్టుబాటును ఆమె ప్రశంసించారు.ఈ సంవత్సరపు థీమ్ జెన్ జెడ్ సైన్స్ కాగా,ఆధునిక పర్యావరణ సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలను కనుగొనాలని విద్యార్థులను ప్రోత్సహించింది.ఈ ప్రదర్శనలో 150కు పైగా ప్రాజెక్టులు ప్రదర్శించబడ్డాయి.వర్కింగ్ మోడల్స్ నుండి డిజిటల్ సిమ్యులేషన్స్ వరకు అనేక ఆవిష్కరణలు ఆకట్టుకున్నాయి. చంద్రయాన్,బయోడిగ్రేడబుల్ వ్యర్థ నిర్వహణ,జలవిద్యుత్ కేంద్రం,ఆధునిక సాగు పద్ధతులు,స్మార్ట్ ఫార్మింగ్,వాయిస్ కంట్రోల్ రోబోట్,హైడ్రోఫోబిక్ వ్యవసాయ విధానం, బయోగ్యాస్ మోడల్, భూకంప హెచ్చరిక అలారం, 3డి హోలోగ్రామ్,నీటిశుద్ధి ప్రాజెక్ట్ మరియు మరెన్నో ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమాన్ని కో-ఆర్డినేటర్స్ , సైన్స్ విభాగానికి చెందిన ఉపాధ్యాయులు మరియు ఇతర ఉపాధ్యాయ బృందం కలిసి ఘనంగా నిర్వహించారు.శాస్త్ర విభాగానికి చెందిన పదిమంది న్యాయనిర్ణేతలు ప్రతి ప్రాజెక్టును పరిశీలించి, విద్యార్థుల కృషిని కొనియాడి ప్రతి తరగతి నుండి విజేతలను ప్రకటించారు. చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు , విద్యార్థుల కృషిని ప్రశంసించారు. చిన్న వయస్సులోనే ప్రశ్నించే స్వభావం భవిష్యత్తులో వారికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విజయానికి మైలురాయిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి , ప్రిన్సిపాల్ రోజ్లిన్ ప్రియ ప్రశంసిస్తూ ప్రతి ఏడాది ఇలాంటి కార్యక్రమాన్ని కొనసాగిస్తూ విద్యార్థులలోని ప్రతిభను వెలికితీయాలని కోరారు.

## ఇంటర్మీడియట్ విద్యపై మాట్లాడే నైతిక హక్కు వైసిపి లేదు..

### – టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్

**రాజంపేట,మేజర్ న్యూస్;**ఇంటర్మీడియట్ విద్యపై వైసిపి పార్టీకి మాట్లాడే నైతిక హక్కు లేదని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యను సర్వనాశనం చేసింది వైసిపి నే అని అన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం తొలగించి పేద బడుగు బలహీన వర్గ విద్యార్థులు ఆకలితో అలమటించే విధంగా చేసి సునకా ఆనందం పొందింది వైసీపీ పార్టీ అని అన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు కనీసం పార్టీ పాఠ్యపుస్తకాలు కూడా ఇవ్వని వైసిపి ఇప్పుడు శాసనమండలిలో ఇంటర్మీడియట్ విద్యార్థి తరపున ప్రేమ ఉన్నట్టు మాట్లాడడం హాస్యాస్పదమన్నారు .నారా లోకేష్ విద్యాశాఖ మంత్రి అయిన తర్వాత ఇంటర్మీడియట్ విద్యార్థులు అర్ధాకలితో ఉండకూడదన్న ఉద్దేశంతో వెంటనే ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు , ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందిస్తున్నారని గుర్తు చేశారు. కార్పొరేట్ కళాశాల దీటుగా ఎంసెట్ ,ఐసెట్ కోచింగ్ లు కూడా ఇస్తున్నారని తెలియజేశారు. రాష్ట్రంలో మెరుగైన విద్యా ప్రమాణాలు నెలకొల్పేందుకు నారా లోకేష్ కృషి చేస్తున్నారని అన్నారు వైకాపా ఎన్ని ఆరోపణలు చేసినా రాష్ట్ర ప్రజలు విద్యార్థులు ఎవరు నమ్మే పరిస్థితులు లేరన్నారు శాసనమండలి ని తప్పుదోవ పట్టించే విధంగా వైకాపా ఎమ్మెల్సీలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్ నాయకులు చంద్ర, వంశీ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలి

### – ఎస్టీయు దశలవారి పోరాటాలని జయప్రదం చేయండి

### – కలెక్టర్ కార్యాలయం వద్ద ఎస్టీయు ఆధ్వర్యంలో నిరసన

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయుల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని ఎస్టీయు దశలవారి పోరాటాలని జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులు పిలుపునిచ్చారు.ఇందులో భాగంగా శుక్రవారం మదనపల్లెలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు అంకం శివారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల మధుసూదన్,ఆర్థిక కార్యదర్శి మోహన్ కుమార్ రెడ్డి,రాష్ట్ర నాయకులు జగన్ మోహన్,కడియాల మురళి,బోడే మోహన్,అరవ వేణుగోపాల్ రెడ్డి,రాష్ట్ర కౌన్సిలర్లు నరసింహులు,జనార్ధన్ రెడ్డి,గిరిధర్ నాయక్ మరియు ఎస్టీయు నాయకులు భాస్కర్ రెడ్డి,సుబ్బారెడ్డి,ప్రభాకర్,రమణ రెడ్డి,శ్రీనివాసులు రెడ్డి,రాజారెడ్డి, గోపాల్, రవీంద్రారెడ్డి, శ్రీనివాసులు, అరీఫుల్లా,అయూబ్ ఖాన్,లింగమూర్తి,హరికిషోర్ రెడ్డి,గంగాధర్, కాశీనాథ్,సుబ్రహ్మణ్యం,శ్రీరాములు రెడ్డి,మంజునాథ్,అనీల్ కుమార్,మొగిలేశ్వర్,మధుకర్ రెడ్డి,బుడ్డన్న,భాస్కర్,కిషోర్ మరియు మహిళా నాయకులు రమాదేవి,రజని,వసంత,అంజలి,దీపారాణి,షబీనా బేగం,గంగులమ్మ,రాణి,నాగరత్నమ్మ,కుసుమ,లక్ష్మి శాంతి,వాణి మరియు అధిక సంఖ్యలో ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ 12వ వేతన సవరణ సంఘాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని,30 శాతం మధ్యంతర భృతి మంజూరు చేయాలని,ఉద్యోగ, ఉపాధ్యాయ,పెన్షనర్లకు చెల్లించవలసిన ఆర్థిక బకాయిల వివరాలు పే స్లిప్పులో తెలిపి వెంటనే



చెల్లించుటకు చర్యలు తీసుకోవాలని,సిపిఎస్ రద్దు అంశంపై వెంటనే నిర్ణయం తీసుకొని పాత పెన్షన్ విధానం అమలు చేయాలని,కేంద్ర ప్రభుత్వ మెమో 57 మేరకు 2004 సెప్టెంబర్ మునుపు నోటిఫికేషన్ ద్వారా నియమింపబడిన 2003 డిఎస్సి ఉపాధ్యాయులు,పోలీసులు, ఇతర విభాగాలలో నియమిం చబడిన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని సత్వరం అమలు చేయాలని,పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు పదవీ విరమణ చేసిన మరుసటి రోజునే పెన్షన్ సౌలభ్యాలు చెల్లించాలని,ఉ ద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్లకు చెల్లించవలసిన 4 డి.ఏలను వెంటనే మంజూరు తదితర డిమాండ్లను సత్వరమే పరిష్కరించాలన్నారు.ఈ డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు దశల వారి పోరాటం కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

## ప్రమాద స్థలాన్ని పరిశీలించిన అధికారులు



**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండల పరిధిలోని ఇప్పట్ల గ్రామ సమీపంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాల వద్ద శుక్రవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన విషయం తెలిసిందే.వివరాల్లోకి వెళితే... షేక్ అలీ మౌలా (58), తండ్రి కరీం సాహెబ్, వృత్తి కూలీ, బ్రాహ్మణపల్లి గ్రామం, పులివెందుల మండలం వాసి. కొంతకాలంగా సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరుకు చెందిన రామచంద్రారెడ్డి పొలంలో, ఇప్పట్ల గ్రామ సమీపంలో జీతానికి పనిచేస్తున్నాడు.శుక్రవారం ఉదయం సుమారు 5:40 గంటలకు పొలం నుంచి మెయిన్ రోడ్డుపై నడుచుకుంటూ వెళు తుండగా, లింగాల వైపు నుంచి ఏపీ 21 బి ఎల్ 1767 నంబర్ గల హోండా షైన్ బైక్‌ను నడుపుతున్న గంట వెంకట శివ (25), తండ్రి చింతల రాయుడు, కోమన్నూతల గ్రామం, వాసి, అతివేగంగా వచ్చి అలీ మౌలాను ఢీకొట్టాడు. దీంతో అలీ మౌలా రోడ్డుపై పడిపోవడంతో తలకు తీవ్ర గాయం కావడంతో ఘటనాస్థలంలోనే మృతి చెందాడు. బైక్ నడిపిన వెంకట శివకు కూడా గాయాలు కావడంతో స్థానికులు వెంటనే ప్రైవేట్ వాహనంలో పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రి (జి.జి.హెచ్) కు తరలించారు.విషయం తెలిసిన వెంటనే లింగాల



పోలీస్ స్టేషన్ ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి సిబ్బందితో కలిసి ఘటనాస్థలానికి చేరుకుని ప్రాథమిక విచారణ చేపట్టారు. అనంతరం పులివెందుల డీఎస్పీ మురళి నాయక్, రూరల్ సీఐ ఎన్.వి. రమణ కలిసి ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మురళి నాయక్ మాట్లాడుతూ రహదారులపై అతివేగం ప్రాణాంతకమని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని వాహనదారులకు సూచించారు. రూరల్ సీఐ ఎన్.వి. రమణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కూడా రోడ్డు భద్రతపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కెవైసి-మీ సురక్షితమైన బ్యాంకింగ్ వైపు మీ మొదటి అడుగు

**రాజంపేట రూరల్ మేజర్ న్యూస్ :** రాజంపేట మండలం, తాళ్ళపాక పంచాయతీ నందు ఆర్‌బిఐ ఆధ్వర్యములో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు - 2026 కార్యక్రమం రాజంపేట అర్థిక అక్షరాస్యత కేంద్రం తరపున నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికీ ముఖ్య అతిథులుగా కెనరా బ్యాంక్ మేనేజర్ సుబ్బరాయుడు మట్లాడుతు బ్యాంక్ ఖాతా ఉన్నా ప్రతి ఒక్కరు కేవైసీ అప్డేట్ చేసుకోవాలని, కెవైసి మోసాలకి గురికాకుండా,మనీమ్యూల్ కాకుండ ఉండాలనీ తెలిపారు. ఇన్సూరెన్స్ నమోదు చేసుకోవాలనితెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమము నందు వెలుగు సిసీ పారిజాతం గారు యానిమేటర్లు కళ్యాణి అదేవిధంగా ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్లు (ఎ×ణూ)ఎన్.ఓబులేసు, ఎం.నాగసుబ్బయ్య, డి.మహేశ్వర ,డ్వాక్రా మహిళలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.





## పాటూరు పంచాయతీలో సి.సి. రోడ్ పనులు ప్రారంభం

నందలూరు మేజర్ న్యూస్ : పాటూరు గ్రామ పంచాయతీ పరిధిలో వైకే పల్లి నుంచి నాగిరెడ్డిపల్లె వరకు దాదాపు రూ.40 లక్షల వ్యయంతో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను రాజంపేట జనసేన పార్టీ నాయకులు, మాజీ జడ్పీటిసి సభ్యులు యల్లటూరు శివరామరాజు శుక్రవారం ప్రారంభించారు. ఈ పనులను రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో చేపట్టినట్లు తెలిపారు.నాగిరెడ్డిపల్లి, పాటూరు పంచాయతీల అభివృద్ధి కోసం మొత్తం కోటి రూపాయలకుపైగా నిధులు మంజూరు చేయడం వల్ల ప్రజల చిరకాల కోరిక నెరవేరిందని స్థానికులు పేర్కొన్నారు. ఈ రహదారి నిర్మాణంతో రైతులు, గ్రామస్తులకు రవాణా సౌకర్యం మెరుగుపడనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి సభ్యులు షబ్బీర్ అహ్మద్, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, పంచాయతీ రాజ్ ఇంజనీర్లు, కాంట్రాక్టర్ యల్లటూరు వినోద్ కుమార్ రాజు, యల్లటూరు సుబ్బరాజు, రామకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## భూకబ్జాదారులకు ఎమ్మెల్యే మాధవి ఏనాడు సహకరించలేదు



కడప టౌన్, మేజర్ న్యూస్: నగరంలోని 27 వ డివిజన్ గౌస్ నగర్ లో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీ నాయకులు అమానుల్లా షేక్,లయన్ పటాన్ ఖాదర్ బాషా వారి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు రోజుల నుంచి ఏడు రోడ్ల కూడలి దగ్గర వక్ఫ్ బోర్డు స్థలమును కొందరు టిడిపి నాయకులు కబ్జాకు ప్రయత్నిస్తున్నారని ప్రజా సంఘాలు సామాజిక మాధ్యమాల్లో ఆరోపిస్తున్నారని తెలిపారు.అక్కడ ఉండే బోర్డును తొలగించి, కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే హస్తం ఉందని వారు ప్రచారం చేస్తున్నారని అన్నారు.ఈ విషయాన్ని వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ స్థానిక ఎమ్మెల్యే మాధవి రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళారని తెలిపారు.ఈ సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తొలగించిన బోర్డును మరల నాటించారన్నారు.

ఎంతటి వారైనా సరే భూ కబ్జాలకు పాల్పడినట్లు ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన వెంటనే వారిపై చర్యలు తీసుకోవడంలో ఎమ్మెల్యే ఏమాత్రం వెనకాడదన్నారు. గత ప్రభుత్వంలో దర్గా, మసీదు స్థలాలు కబ్జా చేసిన దాఖలాలు ఉన్నాయన్నారు. ఈ ప్రజాసంఘాల నాయకులకు బాగా తెలుసన్నారు. ఏదైనా స్థలం,ఇల్లు కబ్జా జరిగిందంటే అక్కడ ఎమ్మెల్యే అనుచరులు చేశారని లేనిపోని అభండాలు వేయడం తగదన్నారు.తెలుగుదేశం పార్టీలో కబ్జాకోరులకు స్థానం లేదని కరాఖండిగా ఎమ్మెల్యే చెబుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన రోజు నుంచి ఒక్క అంగుళం కూడా భూమి కబ్జా కావడం లేదన్నారు. అలాంటి మచ్చ లేని ఎమ్మెల్యే పైన అసత్య ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. స్థలాన్ని కబ్జా కాకుండా కాపాడిన ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## వైభవంగా పుల్లయ్య స్వామి ఆరాధన ఉత్సవం

సిద్ధవటం, మేజర్ న్యూస్ ;కడప-చెన్నై జాతీయ రహదారి బాకరాపేట శివారులో భాకరాపేటలోని భవానిశంకర స్వామి, అవధూత పుల్లయ్య స్వామి(వెంకటరాజయ్య)

ఆరాధన ఉత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.సంటెయ్య కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో స్వామి వారిని పుష్పమాలికలతో సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.బాకరాపేటతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు.వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు,అన్న ప్రసాదాలు ఏర్పాటు చేశారు.ఉదయం స్వామివారి గ్రామోత్సవం వైభవంగా జరిగింది భక్తులు కాయకర్పూరం సమర్పించి మొక్కులు చెల్లించారు.ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# సమాజానికి రోల్ మోడల్‌గా విద్యార్థులు నిలవాలి

### - ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఆర్జేడీ రవి



వేంపల్లె మేజర్ న్యూస్:సమాజానికి రోల్ మోడల్ గా ప్రభుత్వ ఉర్దూ కళాశాలకు చెందిన ప్రతి విద్యార్థి నిలవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలల అన్నమయ్య ఆర్జేడీ రవి అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాలలో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును మార్చేదే తరగతిగది అన్నారు. ప్రతి విద్యార్థి జీవన విధానం అనేది నేర్చుకోవాలని కోరారు. యువత దేశానికి అవసరం కాబట్టి బాధ్యత రాహిత్యం అనేదిలేక పోతే సమాజం అభివృద్ధి జరగదన్నారు. జీవితంలో మచ్చలేకుండా జీవించాలని, క్రమశిక్షణ అనేది ప్రతివిద్యార్థికి ముఖ్యమన్నారు. లక్ష్యం అనేది ప్రతివిద్యార్థిలో ఉండాలని, క్రమశిక్షణ లేని జీవితం వెన్నుముక్క లేని జీవితం లాంటిదన్నారు. ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ప్రయత్నం చేస్తునే ఉండాలని, గొప్పగొప్ప వ్యక్తులు కూడా నిరుపేద కుటుంబం నుండి వచ్చిన వారే అన్నారు. కాబట్టి ప్రతి విద్యార్థి అలాంటి ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. విద్యార్థుల్లో అభివృద్ధి కనిపించక పోతే ఎక్కడ వేసిన గొంగళి లాగే అలాగే ఉండి పోతారని, పరీక్షలు సమయం దగ్గర పడుతున్నదని కాబట్టి సెల్ ఫోన్ ను పక్కన పెట్టి చదవాలని విజ్ఞప్తి చేశారు. సమయం అనేది చాలా విలువైనది అని కాబట్టి సమయాన్ని వృథా చేయరాదన్నారు. విద్యార్థులకు చదువు కొనేందుకు ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించారు. అధ్యాపకుల సలహాలతో ముందుకెళ్లి చెడు అలవాట్లకు దూరంగా మెలగాలని సూచనలు చేశారు. మైనార్టీ ఆడపిల్లలు మధ్యలోనే చదువును ఆపి వేయకుండా ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులను నచ్చజెప్పి నేను చదువు కొంటానని విద్యార్థులు భరోసా ఇవ్వాలని కోరారు. ఇంటర్ పూర్తి అయిన తర్వాత పెళ్లి ఆలోచన పెట్టుకోకుండా ఉన్నతమైన విద్యాను చదువుకోవాలని చెప్పారు. క్వాంటం సాంకేతికతల రంగంలో విద్యార్థులు రాణించాలని, భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశం ఉంది అంటే అది భారత దేశం ఒక్కటే అన్నారు. జీవన విధానం మెరుగు ఉండాలనే ఆలోచన ప్రతి విద్యార్థిలో రావాలని కోరారు.

భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని కోరారు. పుట్టుకతోనే ఎవరూ చెడ్డ వాడు కాదని చెప్పారు. మంచి స్నేహం అనేది జీవితం బంగారు బాటలు వేస్తుందని చెడు స్నేహం అనేది జీవితం నాశనం చేస్తుందని చెప్పారు. అనంతరం చదువులో, సంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ రవి, కళాశాల ఛైర్మన్ అబ్దుల్ గఫార్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాలం మార్పును చూపిన జ్ఞాని, కులం గోడలు కూల్చిన యోగి వీరబ్రహ్మేంద్రస్వామి..!

### - బ్రహ్మంగారి మఠాన్ని పుణ్యక్షేత్రంగా పర్యాటక రంగంగా అభివృద్ధి చేయాలి

### - సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ డిమాండ్



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్.. బ్రహ్మంగారిమఠం మండల కేంద్రాన్ని పుణ్యక్షేత్రంగా పర్యాటక రంగంగ అభివృద్ధి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం బ్రహ్మంగారిమఠంలోని సుందరయ్య భవన్ నందు పార్టీ మండల కమిటీ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్, వి.అన్వేష్ లతో కలిసి వారు మాట్లాడుతూ... భూత భవిష్యత్తు వర్తమాన కాలాలను ప్రజలకు వివరించి కులమతాలకు అతీతంగా మూఢాచారాలకు వ్యతిరేకంగా కాలం మార్పును చూపిన జ్ఞాని.కులం గోడలు కూల్చినయోగి వీరబ్రహ్మం గారని ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిన గొప్ప సంఘసంస్కర్త శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మం గారని వారు కొనియాడారు. అటువంటి మహాజ్ఞాని సజీవ సమాధి వహించిన గొప్ప క్షేత్రం బ్రహ్మంగారిమఠం ఇటువంటి క్షేత్రం ఆధ్యాత్మిక కేంద్రంగానే కాక పర్యాటక రంగంగా కూడా అభివృద్ధి కావడానికి అనేక అంశాలు తోడ్పడనున్నాయని అయినప్పటికీ పాలకుల నిర్లక్ష్యం కారణంగా జరగవలసినంత అభివృద్ధి ఈ ప్రాంతంలో జరగలేదని వారు ఆవేదన వెళ్ళబుచ్చారు. బ్రహ్మంగారి మఠం ఈశ్వరిదేవి దేవస్థానం రామాలయం పోలేరమ్మగుడి, బ్రహ్మం గారి నివాసం, రచ్చ బండ, బ్రహ్మ సాగర్ రిజర్వాయర్, ఈశ్వరి దేవి గృహ, సిద్దయ్య గారి మఠం తో పాటు మండల కేంద్రాన్ని అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేయటంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయని అందువల్ల అనేక పుణ్యక్షేత్రాలు అభివృద్ధిలో వెళుతూ ఉంటే బ్రహ్మంగారిమఠం ఆ దిశగా వెళ్లటం లేదని వారు ఆవేదన వెళ్ళబుచ్చారు. ప్రస్తుత ఎమ్మెల్యే అభివృద్ధి కోసం ప్రయత్నం చేస్తున్నట్లు పత్రికల్లో కనిపిస్తుందని అది వార్తలకే పరిమితం కాక ఆచరణలో కళ్ళముందు కనిపించాలని ఎమ్మెల్యే సొంత మండల కేంద్రం అయినందున ప్రత్యేక చొరవచూపి సాధ్యమైనంత త్వరగా అభివృద్ధికి బాటలు వేయాలని వారు విజ్ఞప్తి చేశారు. మఠాధిపతులు శ్రీ వెంకటాద్రి స్వాముల వారు అధికారులు ప్రభుత్వంతో సమన్వయం చేసుకొని మఠాన్ని అభివృద్ధి చేయటంలో తనదైన ముద్ర వేయాలని వారు ఆకాంక్షించారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్, మండల కమిటీ సభ్యులు అజయ్ కుమార్, రవణమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్, స్థానిక నాయకులు రాహుల్, గురు బ్రహ్మాచారి, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకలాలు - కొత్త గళాలకు ఆహ్వానం

ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సందర్భంగా నూతన కవులను, గాయకులను ప్రోత్సహించేందుకు నూతనంగా రచయితలు చేస్తున్న వారికి వేదికను కల్పించనున్నట్లు సాహిత్య కళాభారతి కార్యదర్శి జింకా సుబ్రమణ్యం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 21వ తేదీన మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని యువ కవులను, గాయకులను ప్రోత్సహించడంతో పాటు విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కవులు గాయకులు తమ పేర్లను జింకా సుబ్రమణ్యం ఫోన్ నెంబర్ 9 7 0 4 6 5 1 4 1 4 ఫోన్ చేసి నమోదు చేసుకోవాలని తెలిపారు. స్నేహ సేవ సమితి అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డితో కలిసి ఈ కార్యక్రమం చేస్తున్నట్లు తెలిపారు.



# మై టిడిపి యాప్ పోస్టర్ ఆవిష్కరణ

## టిడిపి మండల అధ్యక్షులు రాజశేఖర్

సిద్ధవటం, మేజర్ న్యూస్; సిద్ధవటం తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్త మై టిడిపి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని టిడిపి మండల అధ్యక్షుడు రాజశేఖర్ తెలిపారు మండల కేంద్రమైన సిద్ధవటం టిడిపి కార్యాలయం వద్ద శుక్రవారం రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆదేశాలతో మై టిడిపి యాప్ పోస్టర్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ మై టిడిపి యాప్ మీ మొబైల్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకొని మీరు చేసే ప్రతి కార్యక్రమం టిడిపి మై యాప్ లో తెలపాలని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కటి ప్రజలకు అందించేందుకు కృషి చేయాలి అన్నారు రాబోయే స్థానిక ఎలక్షన్లో అందరూ కలిసికట్టుగా పార్టీ కోసం కష్టపడాలని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి వీరనాల రామచంద్రయ్య పార్లమెంట్ ఉపాధ్యక్షులు నాగ ముని రెడ్డి మాజీ జెడ్పిటిసి సభ్యులు చలమయ్య యాదవ్ అసెంబ్లీ నియోజకవర్గ రైతు విభాగపు కార్యదర్శి మల్లు వెంకటసుబ్బారెడ్డి మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాసులు అయ్యప్ప నాయుడు నాగభూషణం నాయుడు జ్యోతి వెంకటసుబ్బారెడ్డి పార్ల శ్రీనివాసులు, పాలకొండయ్య,హరి తదితర టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు భక్తులకు మెరుగైన వసతులు

## – ఇంచార్జ్ ఈవో శ్రీధర్



సిద్ధవటం, మేజర్ న్యూస్; మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు భక్తులకు మెరుగైన వసతులు ఏర్పాటు చేశామని ఎండోమెంట్ ఇంచార్జ్ ఈవో శ్రీధర్ తెలిపారు సిద్ధవటం మండలంలోని లంకమల అభయారణ్యం లో వెలసిన శ్రీ నిత్య పూజ్యేశ్వర కోన పంచలింగాల గుడి వద్ద శుక్రవారం ఆయన మాట్లాడుతూ చిరు దుకాణ వ్యాపారస్తులు భక్తులకు ఇబ్బంది లేకుండా దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని సన్నిధానంలో క్యూలైన్ ఏర్పాటుచేసి ప్రతి ఒక్కరికి దర్శనం కలిగే విధంగా తగు ఏర్పాటు చేశామని వన్యప్రాణులు దృష్టిలో పెట్టుకుని వాటి మనుగడ కాపాడేందుకు ప్లాస్టిక్ వంటి పదార్థాలు నిషేధించామని దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు పోలీసులు సూచించిన పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు నిలుపుదల చేయాలని అందరూ సమిష్టి కృషితో బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని తెలిపారు ఆలయ పాలక మండలి చైర్మన్ జంగిటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా నిత్య పూజ కోనకు వచ్చే శివ భక్తులకు పంచలింగాల గుడి వద్ద నుండి దారి పొడుగునా శీతల పానీయాలు, మజ్జిగ అన్నప్రసాదాలు ఏర్పాటు చేశామని పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని పోలీసులు అధికారులు సూచించిన ప్రదేశాలలో భక్తులు సహకరించి తమ వాహనాలు నిలుపుదల చేయాలని తెలిపారు.

# ఓం శాంతి భవన్ లో ద్వాదశ జ్యోతిర్లింగ దివ్యదర్శనం



కడప టౌన్, మేజర్ న్యూస్: మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని ఆంధ్ర– కర్ణాటక సబ్ జోన్ అదనపు ఇంచార్జి రాజయోగిని బీకే గీత దీది ఆధ్వర్యంలో కడప ఓం శాంతినగర్ లో గల సేవా కేంద్రం నందు శుక్రవారం భక్తుల సందర్శనార్థం ద్వాదశ జ్యోతిర్లింగ దివ్యదర్శనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంనకు స్వయం కృషితో సాధారణ గృహిణి నుండి పారిశ్రామికవేత్తగా ఎదిగిన లక్ష్మీ భవాని, తెలుగుదేశం నాయకుడు బాలిశెట్టి హరిప్రసాద్ రు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజయోగిని గీత దీది అందరికి మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. మహాశివరాత్రి విశిష్టతను వివరించారు. ఈ పండుగ స్వీయ నియంత్రణ, ఆత్మ పరిశీలన, ఆధ్యాత్మిక మేల్కొల్పు వంటి అనేక విషయాలు తెలియజేస్తున్నది. ఈ పండుగ తమ బలహీనతలను విడిచిపెట్టడానికి ప్రోత్సహిస్తుందని తెలియజేశారు. ద్వాదశ జ్యోతిర్లింగముల నమూనాలను ఒకే చోట దర్శించుకొనుటకు అవకాశం ఉన్నందున, భక్తులందరూ ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం బి. కె. గీత దీది, తెలుగుదేశం నాయకుడు హరిప్రసాద్ ,లక్ష్మీ భవాని, బి. కె . ఈశ్వరి బి. కె. ప్రదీప తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ద్వాదశ జ్యోతిర్లింగ దివ్యదర్శన ప్రదర్శనను భక్తుల సందర్శనార్థం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

# పూర్తి ఫీజు రియింబర్స్మెంట్ ఇవ్వకుండా విద్యార్థులను దగా చేసిన కూటమి ప్రభుత్వం...

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ : విద్యార్థులకు చెల్లించాల్సింది 7 వేల కోట్ల రూ. అయితే 12 వందల కోట్లు ఇవ్వడం అన్యాయం...ఫీజులు చెల్లించకతో సర్టిఫికెట్స్ ఇవ్వని కళాశాలలు... ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్ విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజుల విషయం లో కూటమి ప్రభుత్వం దగా చేస్తున్నదని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్ అన్నారు. శుక్రవారం కడపలో వారి కార్యాలయం లో జరిగిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలకు పైగా విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ 7 వేల కోట్లు పెండింగ్ ఉందన్నారు. వాటిలో 12 వందల కోట్ల రూ. 2024 -2025 సం. నకు విడుదల చేశారు. కానీ గత ఆరు సంవత్సరాల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఇంజనీరింగ్, డిగ్రీ, ఫార్మసీ, లాంటి కోర్సు లు అయిపోయిన విద్యార్థులకు ఫీజులు చెల్లించక పోవడం వలన సర్టిఫికెట్స్ కూడా ఇవ్వని పరిస్థితి అన్నారు. సర్టిఫికెట్స్ లేక విద్యార్థులు ఆందోళన చెందుతున్న కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఒక సంవత్సరం ఫీజు ఇచ్చి గొప్పగా చెప్పుకోవడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఇంకో వైపు పీజీ పూర్తి చేసిన ఆరు సంవత్సరాలగా విద్యార్థులకు ఫీజులు చెల్లించలేదన్నారు. వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉందన్నారు. మరొక వైపు కళాశాలలు కూడా అధ్యాపకులకు జీతాలు ఇవ్వని




పరిస్థితి అన్నారు. ఇలాంటి పరిస్థితులల్లో విద్యార్థులకు గత ఆరు సంవత్సరాలుగా రావాల్సిన ఫీజులు వెంటనే చెల్లించాలన్నారు ఇప్పటికే రాష్ట్రములో 70 డిగ్రీ కళాశాలలు రియంబర్స్మెంట్ విడుదల కాక కళాశాలల యాజమాన్యం నడపలేక, జీతాలు చెల్లించలేక అప్పుల కూబిలో కురకపోయి మూత వేశారన్నారు తక్షణమే పూర్తిగా స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వంశీ, రెడ్డి సాయి,ఉపాధ్యక్షులు శివ కేశవ,బాలు వెంకట సుబ్బయ్య,మధు తదితరులు పాల్గొన్నారు

# రెవెన్యూ శాఖలు ఆదాయ లక్ష్యాలను అధిగమించాలి

## – మున్సిపల్,పంచాయతీ రాజ్ శాఖలలో జీఎస్టి వసూళ్లు పక్కాగా జరగాలి

## – అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశం

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : రాష్ట్ర ఖజానాకు రెవెన్యూ అందించే శాఖలు ఆదాయ లక్ష్యాలను అధిగమించాలని,మున్సిపల్ మరియు పంచాయతీరాజ్ శాఖలలో జరిగే పనులపై జిఎస్టి వసూలు పక్కాగా జరగాలని మోటార్ వెహికల్ వాహనాల షో రూములలో ధరల పట్టిక ప్రదర్శించేలా చర్యలు చేపట్టాలని,జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఉదయం మదనపల్లి కలెక్టరేట్లోని సమావేశ హాల్లో జిల్లాలో రాష్ట్ర ఖజానాకు ఆదాయాన్ని అందించే ఎక్సైజ్,వాణిజ్య పన్నులు,రవాణా శాఖ,మైనింగ్, రిజిస్ట్రేషన్,అటవీ శాఖ,పంచాయతీరాజ్,మునిసిపల్ శాఖలకు ఆదాయ వనరుల పెంపుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని శాఖల వారీగా ఆదాయ సాధన పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ శాఖపై సమీక్షిస్తూ నాటుసారా మరియు నకిలీ మద్యం అమ్మకాలు జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లో ఉండరాదని ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు.సమీప కర్ణాటక,తమిళనాడు రాష్ట్రాల నుండి మద్యం అక్రమ రవాణా కాకుండా గట్టి నిఘా పెంచాలని వీటి అమ్మకాలు జరగడం వల్ల రాష్ట్ర ఖజానాకు గండి పడడమే కాకుండా ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని ఈ అంశంపై ఎలాంటి ఉపేక్ష ఉండరాదని కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జీఎస్టీ శాఖపై సమీక్షిస్తూ జీఎస్టీ వసూళ్లపై పెండింగులో బకాయిలు,కేసుల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ శాఖలు,కాంట్రాక్టర్ల నుండి రావలసిన వసూళ్లకు సంబంధించిన వివరాలను వివిధ శాఖల అధికారులు జీఎస్టీ శాఖ అధికారులకు అందజేయాలని సమన్వయంతో కలిసి పనిచేసి జీఎస్టీ వసూళ్లను పెంచాలని ఆదేశించారు.పెండింగ్ జీఎస్టీ బకాయాలను సమీక్షించుకొని వెంటనే వసూలు చేయాలని ఆదేశించారు.పన్ను ఎగవేతను అరికట్టేందుకు ప్రత్యేక ఇన్ఫోసిమెంట్ డ్రైవ్ నిర్వహించి,ఫేక్ బిల్లులు బోగస్ సంస్థలపై కఠిన చర్యలను తీసుకోవాలని ఆదేశించారు.రవాణా శాఖపై సమీక్షిస్తూ జిల్లాల్లో ఉన్న మోటార్ వెహికల్ షోరూమ్లలో వాహనాల ధరల పట్టికలో ఇన్వాయిస్ ధరను వినియోగదారులకు స్పష్టంగా ప్రదర్శించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఇన్వాయిస్లో చూపిన ధర కంటే ఎక్కువ మొత్తాన్ని ఎవరైనా డీలర్ డిమాండ్ చేసినట్లయితే,వినియోగదారులు వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ఇలాంటి అక్రమాలకు సహకరించకుండా చట్ట పరిరక్షణకు తోడ్పడాలని ప్రజలను కోరారు.ప్రజలు వాహనాలు కొనుగోలు చేసేటప్పుడు కొనుగోలుదారుల నుండి అధికారిక బిల్లుల కన్నా ఎక్కువ వసూలు చేయకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.రవాణా శాఖ అధికారులు తరచుగా షోరూమ్లను పర్యవేక్షించి ప్రజలతో మమేకమై వారికి అవగాహన కల్పించాలని తెలిపారు.ప్రతి త్రైమాసికానికి పన్నులు కట్టాల్సిన వాణిజ్య వాహనాలపై తనిఖీలు నిర్వహించి,వాటిని గుర్తించి పన్నుల



ఎగవేతదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖపై సమీక్షిస్తూ ఇంజనీరింగ్ శాఖకు సంబంధించిన ప్రతి బిల్లులో జిఎస్టి ఉండేలా చూడాలని ఆదేశించారు.వాణిజ్య పన్నుల శాఖతో సమన్వయం చేసుకొని జీఎస్టీని రాష్ట్ర ఖజానాకు అందేలా చూడాలన్నారు.మునిసిపల్ శాఖ మరియు పంచాయతీలపై సమీక్షిస్తూ మునిసిపల్ శాఖలో చేసిన పనులకు జిఎస్టి శాఖతో సమన్వయం చేసుకొని జిఎస్టి వసూలు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు.మునిసిపాలిటీలు మరియు పంచాయతీలు సకాలంలో పన్నులు వసూలు చేయాలని,జిల్లాలోని లేఅవుట్లపై తనిఖీలు నిర్వహించి అనధికారిక లేఔట్లపై జరిమానాలు విధించాలని,ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని అధికారులకు ఆదేశించారు.మైనింగ్ శాఖపై సమీక్షిస్తూ జిల్లాలో నిరుపయోగంగా ఉన్న మైనింగ్ లీజులను ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం వెంటనే పునరుద్ధరించి మైనింగ్ ప్రారంభించాలని ఆదేశించారు.రిజిస్ట్రేషన్ శాఖపై సమీక్షిస్తూ ప్రజలకు రిజిస్ట్రేషన్ స్లాట్ బుకింగుపై అవగాహన పెంచి ఆన్లైనులో రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి చుక్కల భూములు,22ఏలపై ఇచ్చిన ఆదేశాలను ఆలస్యం చేయకుండా అమలు చేయాలని ఆదేశించారు.( .ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడం కోసం అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ప్రతినెల దీనిపై సమీక్ష సమావేశం సంబంధిత శాఖలతో జరుగుతుందని తెలిపారు.గత ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటూ రెవెన్యూ ఆదాయ శాఖల్లో వృద్ధి సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఆదాయం తెచ్చిపెట్టే వనరులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ,లక్ష్య సాధనలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా కట్టుదిట్టంగా పనిచేయాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఎక్సైజ్ శాఖ,రవాణా శాఖ,జీఎస్టీ,డిపిఓ,పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, మైనింగ్, అటవీ శాఖ,మదనపల్లి,పుంగనూరు,బి.కొత్తకోట మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఉత్సవమూర్తుల చల ప్రతిష్ట

- మూడు రోజులు ప్రత్యేక పూజలు అభిషేకాలు యాగాలు
- శివ పార్వతి, సీతారామ లక్ష్మణ హనుమ, రాజేశ్వరి దేవి,గంగమ్మ విగ్రహ ప్రతిష్ట

**సంబేపల్లి మేజర్ న్యూస్ :** సంబేపల్లి మండలం మోటకట్ల లోని శ్రీ వెంకట శివ సాయి ఆలయంలో శుక్రవారం ఉత్సవమూర్తుల చల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు.. వేద పండితులు ప్రణవ కుమార శర్మ ఆధ్వర్యంలో బృంద సభ్యులు శివపార్వతులు, సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి, రాజరాజేశ్వరి దేవి, వెంకటేశ్వర స్వామి, శ్రీదేవి, భూదేవి, గంగమ్మ ఉత్సవమూర్తుల విగ్రహాలకు చలప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సకల దేవతల సమూహంగా విరాజిల్లుతున్న మోటకట్ల శివ సాయి ఆలయంలో గతంలోనే మూలవిరాట్యులను ప్రతిష్ట చేశారు . ప్రతి రోజూ భక్తులు ఆలయానికి తరలివచ్చి భక్తి శ్రద్ధలతో నిత్య పూజలు, అర్చనలు, అభిషేకాలు జరుపుకుంటూ ఉంటారు. ఈ మూల విరాట్యులకు ప్రతిరూపంగా సుందరమైన ఉత్సవమూర్తులకు ఆగమ శాస్త్ర ప్రకారం పూజలు జరిపించారు. వేద పండితులు బ్యాండ్ మేళాలతో మూడు రోజులపాటు హోమాలు, అభిషేకాలు, అర్చనలు ఘనంగా నిర్వహించారు. చివరి రోజు అయిన శుక్రవారం మహాకుంభాభిషేకం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిపించారు. ఈ మహోన్నతమైన కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి వందలాది మంది భక్తులు తరలివచ్చి కుంబాభిషేకం కార్యక్రమంలో పాల్గొని పూజలు చేసి తరించారు. భక్తులకు .తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఆలయ నిర్మాణ కర్త స్వర్గీయ పివి సుబ్బారెడ్డి వాసుదేవమ్మల కుమారులు వెంకటనాథరెడ్డి, రామచంద్రారెడ్డి, అమర్నాథరెడ్డి, జగన్నాథ రెడ్డి లు మహా కుంబాభిషేకానికి తరలివచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## దువ్వూరు, ఇడమడక గ్రామంలోని లే అవుట్‌లకు కూడా నుంచి నోటీసులు




దువ్వూరు, మేజర్ న్యూస్ : దువ్వూరు మండలంలోని రెండు గ్రామపంచాయతీలకు దువ్వూరు, ఇడమడక గ్రామాల్లోని లే అవుట్లకు కూడా( కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ )వారి ఆధ్వర్యంలో రెండు పంచాయతీలకు నోటీసులు జారీమండల కేంద్రమైన దువ్వూరు గ్రామపంచాయతీ తోపాటు ఇడమడక గ్రామ పంచాయతీ కార్యాలయం నందు లేఅవుట్ సంబంధించి నోటీసులు జారీ చేశారు. శుక్రవారం దువ్వూరు పంచాయతీ లోని సర్వే నెంబర్ 301/1గా,301/ 11 సర్వే నెంబర్లకు, అలాగే ఇడమడక గ్రామపంచాయతీ లోని సర్వే నెంబర్ 4,33/2గా లలో లేఅవుట్లు కలిగి ఉన్నాయి. ఈ లేఔట్లకు సంబంధించి ఇన్ ప్రిన్సిపల్ లేఅవుట్ అప్రూవల్ నమూనాను గ్రామపంచాయతీ బోర్డు లయందు నోటీసులను అతికించామని ఆయా పంచాయతీల సంబంధిత పంచాయతీ కార్యదర్శులు తెలియచేశారు. వీటిని ఆ రెండు గ్రామపంచాయతీలోని ప్రజలు గమనించగలరని తెలిపారు

## మహిళా జాతికి మణిపూస.. సరోజిని నాయుడు

### - డా.బాలకొండ గంగాధర్

వేంపల్లె మేజర్ న్యూస్: మహిళా జాతికి మణిపూస కవి కోకిల సరోజిని నాయుడు అని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర అధ్యాపకుడు డా.బాలకొండ గంగాధర్ అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సరోజిని నాయుడు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్ర, అధ్యాపకులు నాగలక్ష్మిదేవి, కిరణ్మయి, మాధవరావు, షఫివుద్దీన్, పిడి తేజేంద్ర, అరవింద్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వై.ఎస్. భారతి తినకుండా తిరుమల లడ్డూను పారవేసిందని
# బీఆర్ నాయుడు విషం కక్కుతాడా?

- వై.ఎస్. జగన్ తిరుమల లడ్డూను కళ్ళకు అద్దుకుని తినలేదని గ్లోబెల్స్ ప్రచారం..
- డా॥వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి తిరుమలకు రెండే కొండలన్నట్లు నీచ రాజకీయం..
- వై.ఎస్. కుటుంబాన్ని హిందూ వ్యతిరేకులుగా చిత్రీకరించేందుకు పదరానిపాట్లు..
- ప్రత్యక్ష సాక్షాలను సెల్ ద్వారా చూపించి, జి.ఓలతో వివరించిన రెడ్యం

**మైదుకూరు మేజర్ న్యూస్:** వైయస్సార్ సిపి చీఫ్, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పర్యటనలకు ఎక్కడికి వెళ్లినా వేలాదిగా, లక్షలాదిగా తరలివస్తుండంతో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైఎస్ జగన్ సర్కార్ రావడం సూర్యుడు తూర్పున ఉదయించడం ఎంత వాస్తవమో అంతే వాస్తమని కూటమి ప్రభుత్వం, కూటమి నేతలు భావించి వై.ఎస్ కుటుంబాన్ని దెబ్బతీసేందుకు వ్యూహం పన్ని ప్రణాళికబద్ధంగా వారిని దెబ్బతీసేందుకు వారిని హిందూ వ్యతిరేకులుగా చిత్రీకరించేందుకు విషం చిమ్ముతూ, గ్లోబెల్స్ ను మించి ప్రచారం చేస్తూ పడరాని పాట్లు పడుతున్నారని వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యశీ వెంకట సుబ్బారెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మైదుకూరు మండలం, గల్లావారి పల్లెలోని వైయస్సార్ సిపి మండల అధ్యక్షుడు గల్లా నరసింహారెడ్డి స్వగృహంలో శుక్రవారం సాయంత్రం విలేకరులతో మాట్లాడుతూ వై.ఎస్. జగన్ సతీమణి వైఎస్ భారతమ్మ తన మామ డా॥వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి, తన భర్త వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిలు ముఖ్యమంత్రిగా పనిచేసినా ఏనాడు రాజకీయాల్లో జోక్యం చేసుకొని మహా ఇల్లాలు భారతమ్మ అని ఆయన కొనియాడారు. పులివెందలలో బుద్ధి మాందవ్య పిల్లల కోసం విజేత విబిన్న ప్రతిభావంతుల పాఠశాలను ఏర్పాటు చేసి, పేద పిల్లల కోసం వెంకటప్ప మెమోరియల్ పాఠశాలను ఏర్పాటు చేసి వందలాదిగా విద్యార్థుల్ని, విబిన్న ప్రతిభావంతులను ఆదుకుంటూ వారికి అయ్యే ఖర్చులన్నీ ఆమె భరిస్తూ ఉన్న మహోన్నత వ్యక్తి భారతమ్మ అని ఆయన పేర్కొన్నారు. అలాంటి గొప్ప వ్యక్తిత్వం గల భారతమ్మను కించ పరుస్తూ తిరుమల వెంకన్న దర్శనానికి రాకుండా ఇంట్లో తిరుమల వెంకన్న దేవాలయం సెట్ వేశారని, ఆ సమయంలో తిరుమల వెంకన్న లడ్డూ ప్రసాదం పెడితే భారతమ్మ దానిని తినకుండా పారవేశారని దీనిని కోట్లాదిమంది చూశారని



టీటీడీ చైర్మన్, టీవీ-5 అధినేత బి ఆర్ నాయుడు నిసిగ్గుగా, సంస్కార హీనంగా మాట్లాడడం ఆయన అహంకార పూరిత రాజకీయానికి నిలువెత్తు నిదర్శనమని ఆయన మండిపడ్డారు. భారతమ్మ ఆ సమయంలో తన భర్త వైఎస్ జగన్ తో కలసి తిరుమల వెంకన్న లడ్డూను సంతోషంగా తిన్న విజివల్స్ ను సెల్ ద్వారా రెడ్యశీ విలేకరులకు చూపించారు. అనంతరం మాట్లాడుతూ టీ.టీ.డీ చైర్మన్ గా ఉన్న బిఆర్ నాయుడు తిరుమల వెంకన్న అంటే భయం, భక్తి లేకుండా నిసిగ్గుగా భారతమ్మ పై కాలకూట విషం చిమ్మడం,గ్లోబెల్స్ కు మించి ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. ఇలాంటి నీచున్ని టీటీడీ చైర్మన్ పదవి నుండి తప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే వై.ఎస్. జగన్ తిరుమల లడ్డూను ఏనాడైనా కళ్ళకు అడ్డుకొని తిన్నారా? అంటూ కూటమి ప్రభుత్వానికి అనుకూలు రాలైన ఓ మహిళ మాట్లాడి విషం చిమ్మందన్నారు. వై.ఎస్. జగన్ తిరుమల లడ్డును కళ్ళకు అద్దుకుని తిన్న విజువల్స్ ను కూడా రెడ్యశీ విలేకరులకు చూపించారు. దివంగత ముఖ్యమంత్రి డా॥వైఎస్ రాజశేఖర్ రెడ్డి తిరుమలకు ఏడుకొండలను ఏడుకొండల పరది లోనికి తెస్తూ జూన్ 2వ తేదీ 2007లో జి.ఓ. ఎం.ఎస్ నెం:746 తెచ్చారని తిరుమల వెంకన్న దివ్య క్షేత్రంతో పాటు హిందూ దేవాలయ పరిసరాల్లో అన్య మత ప్రచారాలు చేయొద్దని అదే రోజు జి.ఓ ఎం.ఎస్ నెం:747 తెచ్చారని ఆయన జి.ఓ లతో సహా వివరించారు. కానీ ఏడుకొండల వెంకన్న కు రెండు కొండలు ఉన్నాయని నాడు వైయస్సార్ అన్నట్లు ఇప్పటికీ ప్రచారం చేస్తూనే ఉన్నారని, కూటమినేతలు విషం చిమ్ముతూనే ఉన్నారని ఆయన ఆవేదన, ఆందోళన చెందారు. వై.ఎస్. జగన్ దంపతులతో పాటు దివంగత ముఖ్యమంత్రి డా॥వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిని సైతం హిందూ వ్యతిరేకులుగా చూపించి రాజకీయ లబ్ధి పొందేందుకు నీచ రాజకీయాలకు ఓడిగడుతున్నారన్నారు. మొత్తంగా వై.ఎస్ కుటుంబంలో అందరినీ హిందూ వ్యతిరేకులుగా చిత్రీకరించాలని పగడ్బందీ వ్యూహం కూటమి ప్రభుత్వం రచించిందని వారి ఎత్తులు చిత్తు అవక తప్పదని శ్రీ వెంకటేశ్వర స్వామితో పెట్టుకున్న ఏ ఒక్కరూ తప్పించుకోలేరని వీరు తిరుమల వెంకన్న, శ్రీశైలం మల్లన్న కోపాగ్నికి సమిదలు కాక తప్పదని రెడ్యశీ హెచ్చరించారు.

విలేకరుల సమావేశంలో వైయస్సార్ సిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముడమాల నరసింహారెడ్డి, వైయస్సార్ సిపి జిల్లా బి.సి విభాగం కార్యదర్శి బత్తల సుబ్బరాయుడు యాదవ్, వైయస్సార్ సిపి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గల్లా నరసింహారెడ్డి, నేట్లపల్లె రామాంజనేయులు యాదవ్, డాంఖాని పల్లె సర్పంచ్ బండి మల్లేశ్వర రెడ్డి, వైయస్సార్ సిపి నేత గాజుల పల్లె వెంకటేశ్వర్ రెడ్డిలు పాల్గొన్నారు.